


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :172 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ బుధవారం- 24 - డిసెంబర్ - 2025

## మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

**ఏవోబీ సరిహద్దులో లొంగిపోయిన 22 మంది మావోలు**

**లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్ కమిటీ సభ్యులు**

**లొంగిపోయిన మావోయిస్టులపై రూ.2.18 కోట్ల రివార్డు**



ఢిల్లి : ఆంధ్ర ఒడిశా సరిహద్దు (ఏఓబీ) ప్రాంతంలో మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఒడిశా మల్కాన్‌గిరి జిల్లాలో 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్ కమిటీ సభ్యులు, ఆరుగురు ఏరియా కమిటీ సభ్యులు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. లొంగిపోయిన మవోయిస్టులు పోలీసులకు ఆయుధాలను అప్పగించారు. వీటిలో ఒక ఏకే-47, రెండు ఇన్సాస్ రైఫిళ్లు, ఒక ఎస్ఎల్ఆర్ రైఫిల్, మిగతా..2లో

## వైకుంఠ ద్వార దర్శనాలపై వదంతులు నమ్మొద్దు

**డిసెంబర్ 30, 31, జనవరి 1న ఈ-డిప్ టోకెన్లు ఉన్నవారికే దర్శనం**

**జనవరి 2 నుంచి 8 వరకు టోకెన్లు లేనివారికి సర్వదర్శనం**

**టోకెన్లు లేకున్నా తిరుమలకు రావొచ్చని స్పష్టం చేసిన టీటీడీ**



తిరుపతి : తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను భక్తులు నమ్మవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు విజ్ఞప్తి చేశారు. దర్శనాల షెడ్యూల్‌పై ఆయన స్పష్టతనిస్తూ, భక్తులు ఎలాంటి అపోహలకు గురికావొద్దని కోరారు. డిసెంబర్ 30, 31, జనవరి 1 తేదీల్లో ఈ-డిప్ టోకెన్లు ఉన్న భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఆ మూడు రోజుల్లో టోకెన్లు లేని వారికి దర్శనం ఉండదని, అయితే జనవరి 2 నుంచి 8 వరకు సర్వదర్శనం మిగతా..2లో

## ప్రజలకు ఉపయోగపడే పనులు రేవంత్ చేయడం లేదన్న కేటీఆర్



2

- ★ ప్రత్యర్థులపై కేసులు వేసే పనిలో రేవంత్ బిజీగా ఉన్నారు
- ★ మీడియాకు లీకులిస్తూ ప్రజలు దృష్టిని మళ్లిస్తున్నారని విమర్శ
- ★ సాగునీటిపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మండిపాటు

## అసెంబ్లీకి రాని కేసీఆర్ మీడియా సమావేశంలో

# ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు

- ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని ఆగ్రహం
- ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామన్న ఉపముఖ్యమంత్రి
- కేసీఆర్ అసెంబ్లీకి రావడానికి భయపడుతున్నాడని వ్యాఖ్య



హైదరాబాద్: రెండేళ్లుగా అసెంబ్లీకి హాజరు కాని కేసీఆర్ మీడియా సమావేశంలో మాత్రం ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం చిమ్ముతున్నారని ఆయన విమర్శించారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయలేదని అన్నారు. మిగతా..2లో

## 3 నెలలకోసారి

# వారి పనితీరుపై సమీక్షిస్తా



హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం అన్ని విభాగాల ఉన్నతాధికారులతో కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో అన్ని శాఖల కార్యదర్శులకు కీలక సూచనలు చేశారు. గతంలో ఎనర్జీ, విద్య, ఇరిగేషన్, హెల్త్ వంటి ముఖ్య రంగాలకు స్పష్టమైన పాలసీలు లేకపోవడంతో అనేక సమస్యలు తలెత్తాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తమ ప్రభుత్వం రెండేళ్లలోనే ప్రధాన విభాగాలకు అవసరమైన విధి విధానాలను రూపొందించినట్లు తెలిపారు. అధికారులు పూర్తి జవాబుదారీతనంతో పనిచేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ప్రతి నెలా కార్యదర్శుల పనితీరును చీఫ్ సెక్రటరీ సమీక్షిస్తారని తెలిపారు. అలాగే ప్రతి మూడు నెలలకోసారి తానే స్వయంగా అన్ని శాఖల కార్యదర్శుల పనితీరుపై సమీక్ష నిర్వహిస్తానని స్పష్టం చేశారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## పీయూష్ గోయల్‌తో

# పళనిస్వామి భేటీ



2

- మిత్రపక్షమైన అన్నాడీఎంకేతో సీట్లపై గోయల్ చర్చ
- భేటీలో పాల్గొన్న నైనార్ నాగేంద్రన్, డిప్యూటీ ఇన్‌ఛార్జిలు కేంద్ర మంత్రులు అర్జున్‌రామ్ మేఘ్వాల్, మురళీధర్ మోహోల్

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు

# భజరంగ్‌దళ్ కార్యకర్తల భారీ నిరసన

- బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ ఢిల్లీలో భారీ నిరసన
- బంగ్లాదేశ్ హైకమిషనర్ కార్యాలయం వద్దకు పెద్దఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు.



ఢిల్లి : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా విశ్వహిందూ పరిషత్ , భజరంగ్‌దళ్ కార్యకర్తలు దిల్లీలో భారీ ఆందోళన చేపట్టారు. బంగ్లాదేశ్ హైకమిషన్ కార్యాలయం ఎదుట మంగళవారం వందలాది మంది కార్యకర్తలు చేరుకుని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో హిందూ మైనార్టీల భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ, అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను కట్టడి చేసేలా, కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

**కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట**

ఈ నిరసన సందర్భంగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మిగతా..2లో

## రాహుల్‌ది 'భారత్ బద్‌నామ్ యాత్ర'

# ఇంకా చిన్నపిల్లాడిలా ప్రవర్తన

- జర్మనీలో కేంద్రంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు
- విదేశాల్లో భారత్‌ను అవమానిస్తున్నారని బీజేపీ మండిపాటు
- దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతున్నారని ఆరోపణలు



ఢిల్లి : కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ రాజధాని బెర్లిన్‌లో కేంద్ర ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో తీవ్ర దుమారాన్ని రేపాయి. హర్టీ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన రాహుల్ గాంధీ, భారత ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, స్వతంత్ర సంస్థలపై బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తోందని ఆరోపించారు. ఈడీ, సీబీఐ, ఎన్నికల కమిషన్ వంటి సంస్థలను రాజకీయ ఆయుధాలుగా వాడుకుంటోందని విమర్శించారు.

'సంస్థల స్వాధీనం- రాజ్యాంగానికి ముప్పు' మిగతా..2లో

## సత్తా ఉన్నవాళ్లు తక్కువగా

# మాట్లాడతారు



- ★ పీకుడు భాష ప్రజలకు ఉపయోగపడదన్న బొత్స
- ★ ప్రభుత్వం ఫెయిల్ అయిందని వ్యాఖ్య
- ★ ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు

అమరావతి : మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ఉద్యోగుల సమస్యలపై స్పెషల్ ఫోకస్..

# సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు.**

హైదరాబాద్, డిసెంబరు 23 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో ఇవాళ(మంగళవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆయా శాఖల్లో పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. శాఖల మధ్య సమన్వయంపై కీలక సూచనలు చేశారు.

**పూర్తి వివరాలు ఇవ్వాలి..**

ప్రతీ సెక్రటరీ వారి వారి శాఖల్లో ఉన్న రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి పూర్తి వివరాలు జనవరి 26వ తేదీలోగా సీఎస్‌కు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల హెచ్‌వోడీలు వెరిఫై చేయాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ ప్రక్రియను జనవరి 26వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. జనవరి 26వ తేదీలోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మారాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

**ఆ పాలసీ లేకపోవడంతో సమస్యలు..**

'ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది. ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం. కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయి. అందుకే ముఖ్యమైన విభాగాలకు ఒక పాలసీని తీసుకున్నాం. రాష్ట్రానికి ఒక పాలసీ ఉండాలని తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశాం. రాష్ట్రాన్ని క్యూర్ ( జఖ=జు), ప్యూర్ (గ్రాఖ=జు), రేర్ గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. స్పష్టమైన విధి విధానాలతో మేము ముందుకు వెళుతున్నాం' అని వ్యాఖ్యానించారు సీఎం రేవంత్‌రెడ్డి.

**అధికారుల సహకారం ఉండాలి..**



'ఎంత గొప్ప కార్యాచరణ తీసుకున్నా అధికారుల సహకారం ఉండాలి. అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలి. ప్రతీ నెల కార్యదర్శుల పనితీరుపై సీఎస్ సమీక్షిస్తారు. కార్యదర్శులు సీఎస్‌కు ప్రతీ నెల రిపోర్ట్ సమర్పించాలి. ప్రతీ మూడు నెలలకు ఒకసారి మీ పనితీరుపై నేనే స్వయంగా సమీక్షిస్తా. ఆయా శాఖల మధ్య, అధికారుల మధ్య సమన్వయం లేకపోతే ఎలాంటి ఫలితాలు రావు. అధికారులు సమన్వయం చేసుకుని పనిచేయడం అత్యంత కీలకం. తెలంగాణ అభివృద్ధి విషయంలో శాఖల మధ్య సమన్వయం చేసుకునేందుకు ఒక మెకానిజం ఏర్పాటు చేసుకోవాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## పీపీపీపై కోటి సంతకాలు నిజమైతే నిర్ణయాన్ని

# పునఃసమీక్షిస్తాం

- పీపీపీ విధానంపై వైఎస్ జగన్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి
- పీపీపీ విధానంపై కోటి సంతకాలు చేశామనేది అవాస్తమన్న సత్యకుమార్, ఒకవేళ ఆత్మలు, ప్రేతాత్మలేమైనా సంతకాలు పెట్టాయానని ఎద్దేవా



అమరావతి : వైద్య కళాశాలల్లో పీపీపీ విధానంపై వైఎస్సార్సీపీ నాయకులు అవగాహన లేమితో మాట్లాడుతున్నారని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. వైఎస్సార్సీపీ నేతలు పీపీపీ విధానంపై కోటి సంతకాలు చేశామంటున్నారనీ, అయితే రాష్ట్రంలో ఏ వర్గం ప్రజలు కూడా సంతకాలు చేయలేదన్నది వాస్తవమని మిగతా..2లో

అక్షర విజేత
బుధవారం- 24 -డిసెంబర్ - 2025

మొదటి పేజి తరువాయి

# మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

మూడు 303 రైఫిళ్లు, రెండు సింగిల్ షాట్ రైఫిళ్లు, అలాగే 14 ల్యాండ్‌మైన్‌లు ఉన్నాయి. పోలీసుల వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ 22 మంది మావోయిస్టులపై మొత్తం రూ.2.18 కోట్ల రివార్డు ఉంది. తాజా లొంగుబాటు ఏఓబీ ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలకు భారీ ఎదురుదెబ్బ అని పోలీసు అధికారులు తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని ప్రకటించిన నేపథ్యంలో భద్రతా బలగాలు ఆపరేషన్ కగార్, ఆపరేషన్ కర్రెగుట్ట వంటి ప్రత్యేక దాడులను ముమ్మరం చేశాయి. ఈ ఆపరేషన్లలో పలువురు మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో హతం కాగా, పెద్ద సంఖ్యలో మావోలు పోలీసుల ముందు లొంగిపోతున్నారు.

# వైకుంఠ ద్వార దర్శనాలపై వదంతులు నమ్మొద్దు

క్యూలైన్ల ద్వారా దర్శించుకోవచ్చని తెలిపారు. టోకెన్లు లేని భక్తులు తిరుమలకు రావొద్దని చెప్పే అధికారం ఎవరికీ లేదని ఆయన తేల్చిచెప్పారు. దర్శనం లేనప్పటికీ, తిరుమల క్షేత్రానికి వచ్చే భక్తులను ఎవరూ అడ్డుకోరని భరోసా ఇచ్చారు. నకిలీ దర్శనం టికెట్ల అమ్మకాల వంటి ఘటనల నేపథ్యంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, భక్తుల రద్దీని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు బీఆర్ నాయుడు వివరించారు. మంత్రుల సబ్ కమిటీ పర్యవేక్షణలో ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భక్తులందరూ టీటీడీ సూచనలు పాటిస్తూ సంయమనంతో వ్యవహరించి, ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకోవాలని ఆయన కోరారు.

# సత్తా ఉన్నవాళ్లు తక్కువగా మాట్లాడతారు

రాజకీయాల్లో పీకుడు డైలాగులు వినిపించవచ్చని, కానీ, ఇలాంటి డైలాగులు ప్రజలకు ఉపయోగపడవని ఆయన అన్నారు. మెడికల్ కాలేజీల పీపీపీలపై మాట్లాడితే చర్యలు ఉంటాయంటూ బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ఏపీలో మరోసారి వైసీపీ అధికారంలోకి రాదని జోస్యం చెబుతున్నారని విమర్శించారు. పీకుడు భాష డైలాగులకు పనికొస్తాయే కానీ, ప్రజలకు ఎంత మాత్రం ఉపయోగపడదని అన్నారు. చేవ, సత్తా ఉన్నవాళ్లు తక్కువగా మాట్లాడతారని, చేతలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గోతులు ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని... అయితే, అది ఏ సంవత్సరమో ఆయన చెప్పలేదని బొత్స ఎద్దేవా చేశారు. ఎదుటి వ్యక్తిని తూలనాడటం రాజకీయాల్లో మంచిది కాదని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఫెయిల్ అయిందని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ మారు వేషాల్లో వెళ్లి పరిశీలిస్తే ప్రజల సమస్యలు వారికి అర్థమవుతాయని చెప్పారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

# ప్రత్యర్థులపై కేసులు వేసే పనిలో రేవంత్ బిజీగా ఉన్నారు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. నల్గొండ జిల్లాలో కొత్తగా గెలిచిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లను సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి పాలనపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి రెండేళ్లలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకుండా, ప్రత్యర్థులపై కేసులు వేసే పనిలో మాత్రమే జోరుగా ఉన్నారని కేటీఆర్ మండిపడ్డారు. మీడియాకు లీకులు ఇవ్వడం, నోటీసుల డ్రామాతో ప్రజల దృష్టిని వేరే దిశగా మళ్లించడం చేస్తున్నారని విమర్శించారు. నదీ జలాలపై రేవంత్ కు ఏమాత్రం అవగాహన లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. సాగునీటిపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని దుయ్యబట్టారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటిందని... రేవంత్ కు దమ్ముంటే సహకారసంఘాల ఎన్నికలు నిర్వహించాలని సవాల్ విసిరారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను అమలు చేయకపోవడం వల్లే రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నారని అన్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు భజరంగ్‌దళ్ కార్యకర్తల భారీ నిరసన

ప్లకార్డులు చేతబట్టి వచ్చిన కార్యకర్తలు బారికేడ్లను తోసుకుంటూ హైకమిషన్ కార్యాలయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే ముందుగానే అప్రమత్తమైన పోలీసులు, బహుళస్థాయి భద్రతా ఏర్పాట్లతో వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. పరిస్థితి అదుపు తప్పకుండా ఉండేందుకు పోలీసులు పెద్దఎత్తున పారామిలిటరీ బలగాలను మోహరించారు.

అక్కడ మైనార్టీల పరిస్థితికి నిదర్శనం!

భజరంగ్‌దళ్ నేతలు మాట్లాడుతూ, బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం పతనమైన తర్వాత అక్కడ హిందువులపై దాడులు పెరిగాయని ఆరోపించారు. ముఖ్యంగా ఈ నెల 18న హిందూ యువకుడు దీపూ చంద్రదాస్‌ను దుండగులు దారుణంగా హత్య చేసిన ఘటన దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించిందని చెప్పారు. మైమెన్సింగ్‌లో జరిగిన ఈ ఘటనలో, మతదూషణ ఆరోపణలతో యువకుడిని కొట్టి చంపడమే కాకుండా, అతడి మృతదేహాన్ని తగలబెట్టారని పేర్కొన్నారు. ఇది అక్కడ మైనార్టీల పరిస్థితికి నిదర్శనమని వారు వ్యాఖ్యానించారు.

నినాదాలతో మార్మోగిన ప్రాంతం

బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం మైనార్టీలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమైందని %ఎనా% కార్యకర్తలు మండిపడ్డారు. హిందువులపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీల భద్రత కోసం భారత ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని వారు కోరారు. నిరసన సందర్భంగా "భారత్ మాతా కీ జై", "యూనుస్ సర్కార్ హోష్‌లో రా", "హిందూ హత్య బంద్ కరో" వంటి నినాదాలతో ప్రాంతం మార్మోగింది.

భద్రత మరింత కట్టుదిట్టం

కొందరు నిరసనకారులు భావోద్వేగంతో మాట్లాడుతూ, "హిందువులు ప్రమాదంలో ఉన్నారు. ఇది రాముడు, కృష్ణుడు నడిచిన దేశం. ఇక్కడ మేమెవ్వరినీ హతమార్చం. కానీ మా సోదరీమణుల గౌరవం ప్రమాదంలో పడుతోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి తీవ్రంగా మారుతుందన్న అంచనాతో పోలీసులు హైకమిషన్ కార్యాలయం వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. కార్యాలయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించిన పలువురు నాయకులను అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు. అనంతరం హైకమిషన్ పరిసరాల్లో అదనపు బలగాలను మోహరించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.

దీపూ చంద్ర దాస్‌పై మూక దాడి

మరో మతానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో బంగ్లాదేశ్‌లోని మయమన్‌సింగ్ జిల్లాలో 25 ఏళ్ల దీపూ చంద్ర దాస్‌పై గతవారం మూక దాడి జరిగింది. కొందరు దుండగులు అతన్ని తీవ్రంగా కొట్టారు. చెట్టుకు వేలాడదీసి ఉరితీశారు. అనంతరం రహదారి పక్కన పడేశారు. మరికొందరు ఆ మృతదేహానికి నిప్పు అంటించడంతో ఆ రహదారిలో ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ ఘటనను ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాయి. మైనార్టీలను రక్షించేందుకు, చట్టబద్ధమైన పాలనను పునరుద్ధరించేందుకు బంగ్లా అధికారులు చర్యలు తీసుకోవాలని అమెరికా చట్టసభ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ మూక దాడి తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని రాజా కృష్ణమూర్తి ఆందోళన వ్యక్తంచేశారు. ఈ హింస తీవ్రంగా కలిచివేసిందని న్యూయార్క్ స్టేట్ అసెంబ్లీ సభ్యురాలు జెన్నిఫర్ రాజ్‌కుమార్ పేర్కొన్నారు.

# ఇండిగో... ఎవరి చేతగానితనమీ పతనం

భారతీయ విమాన ప్రయాణికులలో చాలామందికి ఒక విషయం మీద ఏకాభిప్రాయం ఉంది. ఇండిగో తన సామ్రాజ్యాన్ని ఆర్భాటాల మీద గానీ, ఆకర్షణీయమైన గిమ్మిక్స్ మీద గానీ నిర్మించలేదు. అది అత్యంత సులభమైన ఒకే ఒక్క పనిని అసాధారణ సమర్థతతో చేసింది. సమయానికి టేక్ ఆఫ్ కావడం, సమయానికి ల్యాండ్ కావడం. అదే భారతీయుల విశ్వాసాన్ని సంపాదించింది. రోజుకు సుమారు 2,300 విమానాలు, గడియారంలా నడిచే విధానం, దేశీయంగా 90కి పైగా, అంతర్జాతీయంగా 45 గమ్యస్థానాలకు రోజుకు సగం మిలియన్ ప్రయాణికులను ఎలాంటి హడావుడి లేకుండా, సమంజసమైన చార్జీలతో తరలించడం. ఇదే ఇండిగో బలం.

పుస్తకం.. ఓ విజ్ఞాన సర్వస్వం

భారత ఆకాశంలో ఇండిగో దాదాపు ఏకాధిపత్య స్థాయికి చేరింది. మార్కెట్ వాటా 60 శాతం కంటే ఎక్కువ. కానీ ఈ వారపు మీడియా కవర్ స్టోరీస్ మొత్తం ఇండిగో సంస్థపై నడిచింది. కేంద్ర ప్రభుత్వం తన విరోధ భావాన్ని ఈ ఇండిగో సంస్థ పై రుద్దింది. ఇండిగొ సంస్థ ఓ పదునైన అంచుపై విన్యాసం చేసి, తానే దానికి బలైంది.

గణితం.. సంఖ్యల జీవన సూత్రం

5 వేల విమానాల రద్దు

డిసెంబరు మొదట్లో ఒక్కసారిగా ఇండిగో వల్ల చెలరేగిన గందరగోళం అందరినీ షాక్‌కు గురి చేసింది. కొన్ని రోజుల్లోనే లక్షకు పైగా కాదు, దాదాపు పదిలక్షల మంది ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. సుమారు 5,000కి పైగా విమానాలు రద్దయ్యాయి లేదా తీవ్ర ఆలస్యం అయ్యాయి. డిసెంబరు 4 నుంచి 6 మధ్య 2,948 దేశీయ విమానాలు ఆకాశం నుంచి మాయమయ్యాయి. డిసెంబరు 5 ఒక్కరోజే 1,588 రద్దయ్యాయి. ఇది ఇండిగో విమానాల్లో 78 శాతం . విమానాశ్రయాలు రైల్వే స్టేషన్ల కంటే దారుణంగా మారాయి. లగేజ్ ఎక్కడపడితే అక్కడ పేరుకుపోయింది.

వందకు వంద ఫలితాలు... సమాజ పతనానికి సంకేతం

ఇంత ఘోరంగా ఇండిగో నియంత్రణ కోల్పోవడానికి కారణం ఏమిటి డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) జనవరి 2024లో సవరించిన కొత్త నిబంధనల ప్రభావానికి అత్యధికంగా గురైన సంస్థ ఇండిగోనే. ఇంత పూర్తిగా 'లీన్ ఎఫిషియెన్సీ' మీద ఆధారపడి నిర్మితమైన మరో విమాన సంస్థ లేదు. అలసట నిబంధనలు పైలట్ల లభ్యతను కత్తిరించాయి. ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ, పైలట్ల నియామకంలో అది నెమ్మదించింది. పైలట్ల సంఖ్యను పెంచటానికి బదులు, మార్చిలో ఉన్న 5,463 నుంచి డిసెంబరు నాటికి 5,085కి తగ్గించింది. చట్టబద్ధంగా విశ్రాంతి తీసుకున్న పైలట్లు తక్కువగా ఉండగా, విమానాలు ఎక్కువగా ఉండే అసాధ్య సమస్యను అది పరిష్కరించడానికి ప్రయత్నించింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది కేవలం గణిత సమస్య కాదు. తన నిర్మాణ పరిమితులను మించి విస్తరించిన వ్యాపార నమూనా తుదకు తనకు తానే కూలిపోయిన పరిణామం.

# క్వాంటమ్ వ్యాలీగా అమరావతి – లక్ష మంది నిపుణుల తయారీ లక్ష్యం

వేలాది టెక్ విద్యార్థులతో సీఎం 'క్వాంటమ్ టాక్' – ప్రముఖ సంస్థల ప్రతినిధుల హాజరు

తిరుపతిలో స్పేస్ సిటీ : 1970లో చైనా ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిందని, 1991లో భారత్‌లో ఆ సంస్కరణలు వచ్చాయన్నారు. ఆ తర్వాత ఎక్కడా వెనక్కి తిరిగి చూడలేదని తెలిపారు. వ్యవసాయ రంగంలో సంస్కరణలతో ఆర్థికాభివృద్ధికి ముందడుగు పడిందని సీఎం అన్నారు. హరిత విప్లవంతో దేశ స్థితిగతులు సమూలంగా మారాయని, ఆహార ధాన్యాల విషయంలో భారత్ స్వయం సమృద్ధి సాధించిందని చంద్రబాబు వివరించారు. సామాన్యుల సాధికారతే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం సంస్కరణలు తీసుకొస్తోందని, విశాఖకు చాలా ఐటీ కంపెనీలు వస్తున్నాయన్నారు. భవిష్యత్తులో నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి ఆ నగరం చిరునామాగా మారబోతోందని, తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించినట్లు చంద్రబాబు వివరించారు.



### టెక్ విద్యార్థులతో ఆన్‌లైన్‌లో సీఎం 'క్వాంటమ్ టాక్'

'క్వాంటమ్ టాక్ బై సీఎం సీబీఎన్' : ఈ కార్యక్రమంలో ఏపీని క్వాంటమ్‌తో పాటు గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మారుస్తున్నామని సీఎం అన్నారు. వచ్చే 20 ఏళ్లలో రాష్ట్రాభివృద్ధిపై ఇప్పుడే కార్యరూపం ఇస్తున్నామన్నారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ద్వారా ఒక ఎకో సిస్టమ్ తయారీ లక్ష్యమని, హరిత, పారిశ్రామిక విప్లవాల కంటే టెక్నాలజీతో సేవల రంగంలో విప్లవం సాధించామని పేర్కొన్నారు. అమరావతి నాలెడ్జ్ ఎకానమీ, క్వాంటమ్ వ్యాలీగా ఉంటుందన్నారు. అనంతపురం, కడప ఎలక్ట్రానిక్స్ ఏరో స్పేస్ కేంద్రాలుగా ఉంటాయన్నారు. అతిపెద్ద పారిశ్రామిక కారిడార్లుగా విశాఖ–చెన్నై, చెన్నై–బెంగళూరు మారబోతుందన్నారు. మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా సంస్కరణలతో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నామన్నారు. డిజిటల్ ఇండియా, జీఎస్టీ లాంటి సంస్కరణలతో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నట్లు సీఎం వివరించారు. రూ.వంద కోట్లు నజరానా: క్వాంటం టెక్నాలజీ ద్వారా ఎవరైనా నోబుల్ ప్రైజ్ అందిపుచ్చుకుంటే వారికి వంద కోట్లు నజరానా ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. వ్యక్తిగత ఔషధాలు, ప్రివెంటివ్, క్యురేటివ్ హెల్త్‌ను క్వాంటం అప్లికేషన్ల ద్వారా అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. సామర్థ్యాలు, వేగం, కచ్చితత్వం లాంటివి క్వాంటం టెక్నాలజీ ద్వారా సాధించే అవకాశం ఉంటుందన్నారు. ఓ ట్రాన్స్‌ఫర్మేషనల్ ఛేంజ్ క్వాంటం ద్వారా సాధించేందుకు ఆస్కారం ఉందని తెలిపారు. ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ ను భారతీయులు అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఏ సాంకేతికత అయినా విప్లవమైనా ఏపీ సారథ్యం వహిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'ప్రస్తుతం అందరూ క్వాంటమ్ గురించే ఆలోచిస్తున్నారు. డీప్‌టెక్ హబ్‌గా తీర్చిదిద్దేలా ప్రణాళిక రూపొందిస్తున్నాం. అమెరికాకు సిలికాన్ వ్యాలీ మాదిరిగానే భారత్‌కు క్వాంటమ్ వ్యాలీ. క్వాంటమ్ వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు భారతీయులే, అందులో ఏపీ నుంచి వెళ్లిన వారే అధికంగా ఉన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంతో మనదేశం అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది, 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తయారవుతుంది.' – చంద్రబాబు, ముఖ్యమంత్రి కుటుంబానికి ఒక ఐటీ నిపుణుడు: సైబరాబాద్ నిర్మాణం ద్వారా హైదరాబాద్ ఐటీ గ్లోబల్ హబ్‌గా ఎదిగిందని, విశాఖలోనూ ఇప్పుడు గూగుల్ అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతోందన్నారు. గతంలో ఐటీఈఎస్ లాంటి సేవలను వివిధ దేశాలకు ఇక్కడినుంచే అందించామన్నారు. ఇప్పుడు కూడా అలాగే ఇక్కడ నుంచే సీ కేబుల్ లాంటి వ్యవస్థ కూడా ఏర్పాటవుతుందన్నారు. 30 ఏళ్ల క్రితం ప్రతి కుటుంబం నుంచి ఒక ఐటీ నిపుణుడు ఉండాలని పిలుపునిచ్చానని, ఆ విజన్‌కు ముందుకొచ్చారు, ఇవాళ వారంతా సంతోషంగా ఉన్నారన్నారు. విద్యార్థులతో వైసర్ , క్యూబిక్ సంస్థల ప్రతినిధులు: క్వాంటమ్ టాక్ కార్యక్రమంలో వైసర్ క్యూబిక్ సంస్థల ప్రతినిధులు, వేలాది మంది టెక్ విద్యార్థులు వర్చువల్ గా హాజరయ్యారు. ఐఐటీ చెన్నై, తిరుపతి డైరెక్టర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి క్వాంటమ్ టెక్నాలజీలో చేపట్టబోయే ప్రాజెక్టులను వైసర్, క్యూబిక్ సంస్థల ప్రతినిధులు విద్యార్థులతో పంచుకున్నారు. క్వాంటమ్ టెక్నాలజీతో భవిష్యత్తులో రాబోయే మార్పులను ఐఐటీ చెన్నై డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి వివరించారు. క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ఏర్పాటుకు వేగంగా చేపడుతున్న చర్యలను ప్రశంసించారు. నేషనల్ క్వాంటమ్ మిషన్ తరఫున ఏపీలోని ఇంజినీరింగ్ కళాశాలలకు టీచింగ్ ల్యాబ్?ల ఏర్పాటులో తోడ్పాటు అందిస్తామని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ కార్యదర్శి అభయ్ కరాందికార్ తెలిపారు.

# పీపీపీపై కోటి సంతకాలు నిజమైతే నిర్ణయాన్ని పునఃసమీక్షిస్తాం

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. సంకుచిత మనస్తత్వం వీడాలన్న మంత్రి: ఒకవేళ ఆత్మలు, ప్రేతాత్మలు రాష్ట్రంలో సంతకాలు పెట్టాయా అనే అనుమానం కలుగుతోందని మంత్రి సత్యకుమార్ ఎద్దేవా చేశారు. మెడికల్ కళాశాలల్లో సెల్ఫ్ ఫైనాన్స్ విధానం తెచ్చింది వైఎస్సార్సీపీ ప్రభుత్వం కాదా? అంటూ మంత్రి ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తెచ్చిన ఆరోగ్యశ్రీ పథకాన్ని చంద్రబాబు రద్దు చేయలేదని గుర్తు చేశారు. మంచిని మంచిగా చూడాలనీ, వైఎస్సార్సీపీ నాయకులు సంకుచిత మనస్తత్వం వీడాలని పిలుపునిచ్చారు.

### పీపీపీ విధానంపై కోటి సంతకాలు నిజమైతే నిర్ణయాన్ని పునఃసమీక్షిస్తాం: మంత్రి సత్యకుమార్

వసతిగృహ భవనం ప్రారంభం: విజయవాడ సిద్ధార్థ మెడికల్ కళాశాలలో బాలికల నూతన వసతిగృహ భవనాన్ని మంత్రి సత్యకుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ రావు, యార్లగడ్డ వెంకటరావు, కలెక్టర్ లక్ష్మీషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ సభ్యసమాజం తల దించుకునేలా వైఎస్సార్సీపీ నాయకులు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. "వైద్య కళాశాలల్లో పీపీపీ విధానంపై వైఎస్సార్సీపీ నాయకులు అవగాహన లేమితో మాట్లాడుతున్నారు. పీపీపీ విధానంపై కోటి సంతకాలు చేశామంటున్నారు. కానీ రాష్ట్రంలో ఏ వర్గం ప్రజలు కూడా సంతకాలు చేయలేదన్నది వాస్తవం. మంచిని మంచిగా చూడాలి. వైఎస్సార్సీపీ నాయకులు సంకుచిత మనస్తత్వాన్ని వీడాలి"–సత్యకుమార్,మంత్రి పాలాభిషేకాలు, రప్పా రప్పా అంటూ వైఎస్సార్సీపీ నాయకులు జంతు బలులు ఇచ్చి రక్తాభిషేకం చేస్తున్నారని చెప్పారు. పీపీపీ విధానంపై కోటి సంతకాలు నిజమైతే తాము నిర్ణయాన్ని పునఃసమీక్షిస్తామని సవాల్ విసిరారు. సుపరిపాలన యాత్రలో 5 లక్షల మందిని అడిగామనీ, ఎవ్వరూ సంతకం పెట్టలేదని చెప్పారని మంత్రి సత్యకుమార్ యాదవ్ మరోమారు గుర్తు చేశారు. పీపీపీ విధానంలో ఎవరైనా టెండర్లు వేస్తే వారిని జైలుకు పంపిస్తామనీ, అదే విధంగా గుత్తేదారులను వైఎస్సార్సీపీ నేతలు బెదిరించడం ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా ఉందా? అని రాష్ట్ర సమాచార, గృహనిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారధి ప్రశ్నించారు. ఇలాంటి వాదనకు ఎక్కడైనా స్థానం ఉంటుందా? అని నిలదీశారు. వైఎస్సార్సీపీ నేతల తీరు ఎంత దుర్మార్గంగా ఉంటోందో ప్రజలంతా ఆలోచించాలని విజయవాడలో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కోరారు. వైఎస్సార్సీపీ పై అసహనం వ్యక్తం చేసిన కొలుసు: కేవలం దురుద్దేశ్యం, వ్యక్తిగత భావనతో తన హయాంలో సోలార్ టెండర్లు రద్దు చేసిన మాజీ సీఎం జగన్మోహన్?రెడ్డి రాష్ట్రంపై తొమ్మిది వేల కోట్ల రూపాయల నష్టం భారంగా వేశారని విమర్శించారు. జగన్‌కు ఆ పార్టీకి వ్యక్తిగత స్వార్థ రాజకీయం తప్పిస్తే రాష్ట్రం ముఖ్యం కాదని ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ నేతల ఆలోచన లక్ష్యం రాష్ట్రానికి పెట్టుబడులు అడ్డుకోవడంగా కనిపిస్తోందని అన్నారు. యావత్తు దేశం ఏపీ వైపు చూస్తోందనే భావనతో దురుద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్నారనీ, కానీ కూటమి ప్రభుత్వం వారి ఎత్తుగడలను కొనసాగనీయదని స్పష్టం చేశారు. ఎన్నికల నాటికి ఇప్పుడున్న విద్యుత్తు ఛార్జీలను యూనిట్‌కు రూపాయి 20 పైసల వరకు తగ్గించాలని సీఎం లక్ష్యంగా నిర్దేశించారని చెప్పారు. వైద్యకళాశాలల నిర్మాణాలు, నిర్వహణను పీపీపీ విధానంలో చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వైఎస్సార్సీపీ నేతల విమర్శలు శోచనీయమన్నారు. తన ప్రభుత్వ హయాంలో 8,500 కోట్ల రూపాయల ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయారని జగన్?పై విరుచుకుపడ్డారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలైన జలజీవన్ మిషన్, అమృత్ వంటి పథకాలకూ తగినన్ని నిధులు తీసుకురాలేకపోయారని విమర్శించారు. 15 శాతం అదనంగా వైద్య సీట్లు: పీపీపీ అంటే తెలియని తనం, అవగాహన రాహిత్యంతో ప్రభుత్వం ప్రైవేటు పరం చేస్తోందంటూ ప్రజలను తప్పుదోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పీపీపీ అనేది ప్రపంచ వ్యాప్తంగా ఉన్నదేనని చెప్పారు. దీనివల్ల రాష్ట్ర విద్యార్థులకు 15 శాతం అదనంగా వైద్య సీట్లు వస్తాయనే కడుపు మంటతోనే విమర్శలు చేస్తున్నారని వైఎస్సార్సీపీకి ఘాటుగా బదులిచ్చారు.



# రాహుల్‌ది 'భారత్ బద్‌నామ్ యాత్ర'- ఇంకా చిన్నపిల్లాడిలా ప్రవర్తన

మొదటి పేజి తరువాయి

భారత్‌లో సంస్థలన్నీ బీజేపీ ఆధీనంలోకి వెళ్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజ్యాంగంలోని సమానత్వ సూత్రాలను నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యంగా ఈడీ, సీబీఐలు ప్రతిపక్ష నేతలపై మాత్రమే కేసులు పెడుతున్నాయని, అధికార పార్టీ నేతలపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వ్యాపారులు కాంగ్రెస్‌కు మద్దతిస్తే బెదిరింపులు ఎదుర్కోవాల్సి వస్తోందని తెలిపారు.

### 'వోట్ థెఫ్ట్ జరిగింది' అంటూ సంచలన వ్యాఖ్యలు

వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో ఓటు చోరీ జరిగిందని రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. హరియాణా ఎన్నికల్లో తాము గెలిచామని, మహారాష్ట్ర ఎన్నికలు న్యాయంగా జరగలేదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో ఒకే వ్యక్తి పేరు పలుమార్లు నమోదైనట్లు ఆధారాలు చూపించినా ఎన్నికల కమిషన్ స్పందించలేదన్నారు. హరియాణాలో ఒక బ్రెజిలియన్ మహిళ పేరు 22 సార్లు ఓటర్ల జాబితాలో ఉందని ఉదాహరణగా పేర్కొన్నారు.

విదేశాల్లో భారత్ ప్రతిష్ఠను దిగజారుస్తున్నారని బీజేపీ విమర్శ

రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా మాట్లాడుతూ, విదేశీ



పర్యటనలు అంటే భారత్‌ను విమర్శించడం రాహుల్ గాంధీకి అలవాటుగా మారిందన్నారు. భారత్‌ను అవమానించడం, చైనాకు పరోక్షంగా మద్దతివ్వడం కాంగ్రెస్ నేతల స్వభావమని ఆరోపించారు. భారత వ్యతిరేక శక్తులతో చేతులు కలిపి దేశానికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు.

### మోడ్రన్ డే గెబ్బెల్స్ అంటూ సీఆర్ కేశవన్ ఘాటు వ్యాఖ్యలు

బీజేపీ జాతీయ ప్రతినిధి సీఆర్ కేశవన్ మరింత తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీని 'మోడ్రన్ డే గెబ్బెల్స్'గా అభివర్ణించిన ఆయన, భారత్‌ను అంతర్జాతీయంగా దూషించడం రాహుల్? లక్ష్యమన్నారు. జార్జ్ సోరోస్ మాటలను అనుకరిస్తూ దేశాన్ని అస్థిరపరిచే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాహుల్‌ను లీడర్ ఆఫ్ ప్రొపగాండాగా పేర్కొన్న ఆయన, విదేశీ పర్యటనలను 'భారత్ బద్‌నామ్ యాత్ర'గా ఎద్దేవా చేశారు.

### ప్రతిపక్ష నేత కాదు- దేశ వ్యతిరేక నేత: శోభా కరంద్లాజే

కేంద్ర మంత్రి, బీజేపీ నేత శోభా కరంద్లాజే కూడా రాహుల్ గాంధీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన ప్రతిపక్ష నేత కాదని, దేశ వ్యతిరేక నేత అని విమర్శించారు. విదేశాలకు వెళ్లి భారత్‌పై విమర్శలు చేయడం ద్వారా ఏమి సాధించాలని చూస్తున్నారని ప్రశ్నించారు. ఓ పార్టీకి అగ్రనేతగా ఉన్నప్పటికీ ఇంకా చిన్నపిల్లాడిలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.

### మోదీ పాలనలో భారత్ ఎదుగుదల- బీజేపీ

గత 11 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ స్థాయిలో బలమైన దేశంగా ఎదిగిందని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. స్వయం సమృద్ధి సాధించిన భారత్‌ను చూసి రాహుల్ గాంధీ తట్టుకోలేకపోతున్నారని ఆరోపించారు. ప్రజల మద్దతుతో బీజేపీ వరుసగా విజయం సాధిస్తుండటమే రాహుల్ విమర్శలకు కారణమన్నారు.

# పీయూష్ గోయల్‌తో పళనిస్వామి భేటీ

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : అవినీతి డీఎంకే పాలనలో తమిళనాడు ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని బీజేపీ సీనియర్ నేత పీయూష్ గోయల్ ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర ఇంఛార్జ్?గా నియమితులయ్యాక తొలిసారి వచ్చిన ఆయన, మిత్రపక్షమైన అన్నాడీఎంకేతో సీట్లపై చర్చించారు. మంగళవారం చెన్నైకి చేరుకున్న ఆయన ఆ పార్టీ చీఫ్? ఎడప్పాడి పళనిస్వామితో సీట్ల సర్దుబాటుపై చర్చించారు. ఆయనతో పాటు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్?, డిప్యూటీ ఇన్‌ఛార్జిలు కేంద్ర మంత్రులు అర్జున్‌రామ్ మేఘ్వాల్, మురళీధర్ మోహోల్ సైతం ఈ భేటీలో పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం తమిళనాడు గవర్నర్? ఆర్? ఎన్? రవితో సమావేశం కానున్నారు. "తమిళనాడు ఎన్డీఏ నేత, అన్నాడీఎంకే చీఫ్? పళనిస్వామిని కలవడం ఆనందంగా ఉంది. ప్రధాని మోదీ నేతృత్వంలో 2026లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఇరు పార్టీల నేతలు కలిసి చర్చించాం. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా విజయం సాధిస్తాం. వచ్చే మూడు నెలల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించాం. తమిళనాడు మహిళలు, రైతులు, యువత, మత్స్యకారులు, పరిశ్రమలను అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం చాలా ముఖ్యం. అన్నాడీఎంకే, బీజేపీతో పాటు ఎన్డీఏలోని పార్టీలన్నీ కలిసి తమిళనాడు అభివృద్ధి కోసం పాటుపడతాం."

### పీయూష్ గోయల్?, బీజేపీ తమిళనాడు ఇంఛార్జ్?

"చాలా రోజులు తర్వాత కేంద్ర మంత్రి పీయూష్? గోయల్?ను కలిశాను. బీజేపీ, అన్నాడీఎంకే సహా ఇతర ఎన్డీఏ పక్షాలు వచ్చే ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై చర్చించాం. ఈరోజు తొలిదశ చర్చలు జరిపాం. డీఎంకే పరిపాలను ప్రజలు అలసిపోయారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ కలిసి పోరాడి డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం."



### ఎడప్పాడి పళనిస్వామి అన్నాడీఎంకే చీఫ్?

కాగా, వచ్చే ఎన్నికల్లో బీజేపీ దాదాపు 30 స్థానాలు ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన దానికంటే 10 స్థానాలు ఎక్కువగా ఆశిస్తోంది. ఈసారి ఎక్కువ సీట్లు అడుగుతున్నారా అని ఆ పార్టీ నేత వానంతి శ్రీనివాసన్?ను ప్రశ్నించగా, దీనిపై అంతిమ నిర్ణయం హై కమాండ్ తీసుకుంటుందని ఆమె చెప్పారు. తాము కేవలం ప్రతిపాదనలు మాత్రమే పంపుతామని, అధిష్ఠానమే నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా మూడు నెలలే సమయం ఉన్నందున ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలు సిద్ధం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలకు ఇన్‌ఛార్జి, డిప్యూటీ ఇన్‌ఛార్జిలను నియమిస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇటీవలె ప్రకటన విడుదల చేశారు. దీని ప్రకారం ఇన్‌ఛార్జిగా కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్, డిప్యూటీ ఇన్‌ఛార్జిలు కేంద్ర మంత్రులు అర్జున్‌రామ్ మేఘ్వాల్, మురళీధర్ మోహోల్‌ను నియమించారు. తమిళనాడు బీజేపీ ఎన్నికల ఇంఛార్జ్?గా నియమించాక పీయూశ్ గోయల్?కు ఇదే తొలి పర్యటన. కాగా, తమిళనాడు ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది మే 10తో ముగియనుంది. ఇప్పటికే తమిళనాడులో అన్నాడీఎంకే, బీజేపీ మధ్య పొత్తు కుదిరింది. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని ఇరు పార్టీలు నిర్ణయం తీసుకున్నాయి. వచ్చే ఏడాది తమిళనాడులో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే అధ్యక్షుడు పళనిస్వామి నేతృత్వంలో పనిచేస్తామని బీజేపీ సీనియర్ నేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. కొన్ని అంశాల్లో అన్నాడీఎంకే వైఖరి భిన్నంగా ఉన్నా చర్చల ద్వారా కనీస ఉమ్మడి ప్రణాళిక రూపొందించుకుని ముందుకెళ్తామని తెలిపారు. అధికారం, సీట్ల పంపకాలపై తర్వాత నిర్ణయం తీసుకుంటామని ఆ సమయంలో షా వివరించారు. 2021 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, అన్నాడీఎంకే కలిసి పోటీచేసినా 2023లో తెగదెంపులు చేసుకున్నాయి. మళ్లీ ఇప్పుడు కలిసి సాగేందుకు సిద్ధమయ్యాయి. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఈసీ నుంచి అధికారికంగా ఎటువంటి ప్రకటన రాకముందే కొద్దిరోజుల ముందు ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నాగేంద్రన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏప్రిల్ 10న రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్నాయని ఓ కార్యక్రమంలో వ్యాఖ్యానించారు.

# ఉప్పల్ లో డ్రైనేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరించేలా చర్యలు - రజితపరమేశ్వర్ రెడ్డి





**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ డివిజన్ లోని చర్చి కాలనీ డ్రైనేజీ, తాగునీటి సమస్యలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి ఆదేశించారు. రజితపరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి మంగళవారం వాటర్ వర్క్స్ అధికారులు రజినీకాంత్ రెడ్డి,డిఈ వెన్నల గౌడ్ ,ఏఈ రాజ్ కుమార్ , ఏ ఎం హెచ్ ఓ సాయి తరుణ్ ఇతర డిపార్ట్మెంట్స్ అధికారులతో కలిసి చర్చి కాలనీలో పర్యటించారు. కాలనీలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తాగునీటి సమస్యల పరిష్కారం కోసం కొత్త పైపులైన్లను నిర్మించాలని సూచించారు. మంచినీటి సమస్య లో ప్రెషర్ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో చర్చి కాలనీ అధ్యక్షులు జానీ, సుధాకర్, సతీష్, డేవిడ్,, ప్రవీణ్ కుమార్, భాస్కర్, వినయ్, కిరణ్, రాజు, రాయన్న , ఆరోగ్య మేరీ,ఇన్నశమ్మ,సుమలత,మేరీ లుద్ది రెడ్డి ,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్,ఉపేందర్ రెడ్డి,సందీప్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ లో అరుణ్ కుమార్ యాదవ్ భారీ విజృంభణ

యాంగ్రీ మాంక్స్ క్రికెట్ క్లబ్ విజయానికి దోహదపడిన అరుణ్ కుమార్

మంచి ఆటతో పీరంపల్లి గ్రామానికి గుర్తింపు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** హైదరాబాద్ మిక్స్ కార్పొరేట్ తెలంగాణ లెవెల్ క్రికెట్ టోర్లమెంటులో వికారాబాద్ మండల పరిధిలోని పీరంపల్లి గ్రామానికి చెందిన అరుణ్ కుమార్ యాదవ్ భారీ విజృంభణ తో యాంగ్రీ మాంక్స్ ఘన విజయం సాధించింది. అరుణ్ కుమార్ యాదవ్ కేవలం 47 బంతులలో 110 పరుగులు, 13 సిక్స్ లు,4 ఫోర్లతో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి వికారాబాద్ ప్లేయర్ గా మంచి గుర్తింపు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తులో ఇంకా మంచి ప్రతిభ కనబరిచి వికారాబాద్ జిల్లాకు, పీరంపల్లి గ్రామానికి మంచి గుర్తింపును తీసుకువస్తానని అన్నారు.

# దివంగత నేత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి



**అక్షర విజేత:** హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలో మంగళ వారం రోజు దివంగత నేత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ... పివి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యల శ్రీనివాస్ సమన్వయ కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు పాల్గొని నివాళులర్పించడం జరిగినది.

# ఆర్టీసీ బస్ డిపోలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** హనుమకొండ జిల్లా పరకాల పట్టణం ఆర్టీసీ బస్ డిపోలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమం డిఎం, ఎమ్ ల అదవర్యంలో జరగింది. ముఖ్య అతిథిగా హాజరైన మడికొండ సంపత్ మాట్లాడుతూ.. ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించడానికి ఏసుప్రభు జన్మించాడని అన్నారు. డిపో మేనేజర్ మాట్లాడుతు.. క్రీస్తు జన్మదిన ప్రపంచానికి పండుగ దినమని క్రీస్తును అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం జి. రాంప్రసాద్, ఎమ్ ఎఫ్ రాజశ్రీ, సూపరిండెంట్ సుధాకర్, ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ , కాంగ్రెస్ నాయకులు మడికొండ. సంపత్ కుమార్, ప్రెసిడెంట్ గోవర్ధన్, సెక్రటరీ ఈ ఆర్ ప్రసాద్, దైవ సేవకులు ఎస్ ఎల్ దేవదాస్, మొగిలి మోజెస్, సత్యం, జయరాజ్, ఎంప్లాయిస్ ఒంటేరు. సురేష్, డి. శ్రీమాన్, సునీత, పద్మ, డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసిసి ఇన్చార్జ్ కు సన్మానం చేసిన జిల్లా కాంగ్రెస్ నేతలు





**అక్షర విజేత ఖమ్మం:** ఏఐసిసి ఇన్చార్జ్ విశ్వనాథన్ ఖమ్మం విచ్చేసిన సందర్భంగా వారిని కలిసి గౌరవంగా సత్కరించిన రాష్ట్ర యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ బాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ వడ్డేబోయిన నరసింహారావు, ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, సీనియర్ నాయకులు శెట్టి రంగారావు, కెకెసి జిల్లా అధ్యక్షులు సి హెచ్ విప్లవ్ కుమార్, టూటౌన్ కాంగ్రెస్ నాయకులు నల్లమల వేణు, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, పాలడుగు నాగేశ్వరరావు మరియు నాంపల్లి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

పరకాల ఎమ్మెల్యే రేవూరి సమక్షంలో

కాంగ్రెస్ పార్టీలోకి చేరిన నంద నాయక్

తండ గ్రామ సర్పంచ్ భూక్య వీరేందర్





**అక్షర విజేత: హన్మకొండ/గీసుగొండ :** హన్మకొండ జిల్లా గీసుగొండ మండలం నంద నాయక్ తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు వార్డు మెంబర్లు,గ్రామ సర్పంచ్ (ఇండిపెండెంట్) భూక్య వీరేందర్ ఉప సర్పంచ్ భూక్య రాము మంగళవారం రోజున పరకాల ఎమ్మెల్యే రేవూరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పాత కొత్త అనే తేడా లేకుండా సమన్వయంతో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఎమ్మెల్యే గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వార్డు మెంబర్లు వాంకుడోతూ మంజుల, వాంకుడోత్ రాజు, భూక్యరాజు, భూక్య సుజాత, బదావత్ బద్రు, బదావత్ సునీత, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బాదావత్ బాలోజీ, సుధాకర్ నాయక్, రమేష్, శ్రీను, బాబు తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

# క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసిన' టాటా జీనియస్ సోలార్ పవర్ సొల్యూషన్స్ ' ఎం. డి





**అక్షర విజేత ఖమ్మం:** "సమస్త మూ ఆయన మూలంగా కలిగింది. కలిగినదానంతటి లో ఆయన లేకుండా కలిగింది ఏదీ లేదు " క్రిస్మస్ క్రైస్తవుల యొక్క ప్రధాన పండుగ.ఇది ప్రతి సంవత్సరం డిసెంబర్25నజరుపుకుంటున్నాం.ఈరోజు ప్రభువైన ఏసుక్రీస్తు జన్మదిన%శీ% సందర్భంగా సోదర సోదరీ కుటుంబ సభ్యులకు టాటా పరివారం తరపున క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసిన ఖమ్మం నగరానికి చెందిన పి మోహన్ బాబు ఎంటెక్. టాటా పవర్ సోలార్ సొల్యూషన్స్ ఖమ్మం. శాంతి,దయ,ప్రేమ కలిగి మానవ సేవ చేయాలని మంచి గుణాలు అలవర్చుకోవాలని వివరించారు.

# ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్





**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు ఏఐసీసీ కార్యదర్శి పి.విశ్వనాథన్ ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి,శాలువా తో సత్కరించారు..ఈ సందర్భంగా వారితో పాటు ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ పి. వి. నర్సింహారావు వర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్న భూక్యా సురేష్ నాయక్





**అక్షర విజేత ఖమ్మం:-** బహుభాషావేత్త, తెలుగువారి కోహినూరు, భారత ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతదేశ మాజీ ప్రధాని అయినటువంటి స్వర్గీయ పి.వి.నరసింహారావు 21వ వర్ధంతి కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో పి.వి.నరసింహారావు చిత్ర పటానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మరియు ఎక్స్. ఎంపీ, ఏఐసీసీ సెక్రటరీ,తెలంగాణ ఇంచార్జ్ పి.విశ్వనాథన్ ,పార్టీ శ్రేణులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళు లార్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పువ్వాళ దుర్గ ప్రసాద్, ఖమ్మం పట్టణ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల. నాగేశ్వర రావు, మాజి ఎం యల్ ఎ కొండబాల. కోటేశ్వర రావు,మాజి ఎం యల్ సి పొట్ల. నాగేశ్వర రావు, రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల యుగంధర్,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, అనుబంధ సంఘాల నాయకులు,కార్పొరేటర్ లు,ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి,సుంకర భద్రా చారీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎంఎస్ నూతన వైస్ ప్రెసిడెంట్ పరిచయ కార్యక్రమం

ముఖ్యాధితులుగా విచ్చేసిన రియాజ్ అహ్మద్

రియాజ్ అహ్మద్ ని కలిసిన కేకే ఓసీపీ బాధితులు

సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్న రియాజ్





**అక్షర విజేత బెల్లంపల్లి :** మందమర్రి ఏరియా హెచ్ఎంఎస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన బెడ్డల విజయ్ కుమార్ యొక్క పరిచయ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణకి మరియు ఎస్ఓ టూ జీఎం కి ,పర్సనల్ మేనేజర్ అశోక్, ఐఈడీ ఇంజనీర్ కిరణ్ కి యూనియన్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ పరిచయం చేశారు. కేకే ఓసీపీ లో పనిచేస్తున్న 80 మంది కార్మికులకు హౌస్ రెంట్ అలవెన్స్ రావడం లేదు అని రియాజ్ అహ్మద్ కి బాధని మొర పెట్టుకున్నారు.గతంలో ఎన్నో యూనియన్స్, మేనేజ్మెంట్ కి ఎన్ని సార్లు మొర పెట్టుకున్న పట్టించుకున్న వారు లేరు అని, తమకు రావలసిన న్యాయమైన హక్కుని ఎలాగైనా ఇప్పించాలని కోరారు. దీనికి వెంటనే స్పందించిన రియాజ్ అహ్మద్ మేనేజ్మెంట్ తో మాట్లాడి కార్మికులకు న్యాయమైన సమస్యను పరిష్కరించే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రిజినల్ ఇంచార్జ్ వెల్ది సుదర్శన్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, భువన చంద్ర, సెంట్రల్ సెక్రెటరీ హరీష్ యాదవ్ నాయకులు నేరేటి కార్తీక్ పుల్లూరి మహేష్ ఇతర సభ్యులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకం పేరు మార్పును వ్యతిరేకిస్తూ సిపిఐ రాస్తారోకో




**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలో ఉపాధి హామీ పథకం పేరు మార్పును వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బెల్లంపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి మహాత్మా గాంధీ కూడలి వద్ద ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలకు ఉపాధి కల్పించి ఆకలి చావులను అరికట్టేందుకు 2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. ఈ పథకం వల్ల కోట్లాది పేదలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసి కొత్త పేరుతో ప్రవేశపెట్టడం పేదలకు అన్యాయమని విమర్శించారు. కొత్త పథకాన్ని రద్దు చేసి, ఉపాధి హామీ పథకాన్ని పాత పేరుతోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ లను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట్ మండల సీనియర్ నాయకుడు అశోక్ ముదిరాజ్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల పరిధిలోని నవాబ్ పేట్ సర్పంచ్ నరసింహారెడ్డిని, ఏత్రాజ్ పల్లి సర్పంచ్ జగన్ రెడ్డినీ ,ఉప సర్పంచ్ మాణిక్ రెడ్డిని నవాబ్ పెట్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అశోక్ ముదిరాజ్ మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు.

# శాంతి, సత్ప్రవర్తన, నిస్వార్థ సేవ, క్షమాగుణాన్ని, క్రీస్తు సందేశాన్ని నిజజీవితంలో ఆచరించాలి



ఏలూరి శ్రీనివాసరావు





**అక్షర విజేత ఖమ్మం:** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ ఉత్సవాలను కొంగర వెంకటేశ్వరరావు అధ్యక్షులు, మోదుగు వేలాద్రి సెక్రెటరీ ఆధ్వర్యంలో టీజీవో భవన్ నందు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరి శ్రీనివాసరావు, టీజీవో కేంద్ర సంఘం అధ్యక్షులు, టీజీఈజేఏసీ సెక్రటరీ జనరల్ హాజరైనారు. క్రీస్తు సమస్త జనుల పాపాలను తీసివేయుటకు మానవ రూపంలో డిసెంబర్ 25న జన్మించారని, మానవుడు ఏ విధంగా నడుచుకోవాలో తను ఆచరించి చూపించారని అందరి పట్ల కరుణ జాలితో వ్యవహరించారని, నీతి నిజాయితీతో ఎదిగారని, ఎందరినో ఆరోగ్యవంతులుగా మార్చారని తన మీద ఆరోపణలను చేసిన వారిని కూడా క్షమించారని వారి పాపాలను తన రక్తము ద్వారా శుద్ధి చేశారని వివరించారు, నేటి కాలంలో అందరూ ఆయన సందేశాన్ని ఆచరిస్తూ శాంతి సౌభాతృత్వాన్ని నెలకొల్పాలని సోదరభావంతో మెలగాలని సూచించారు. కష్టాలలో ఉన్న వారికి సాయపడాలని అప్పుడే వ్యక్తిగతంగా అయినా సంఘపరంగా అయినా నిజమైన మనుషులుగా ఉండగలమని అభిప్రాయపడ్డారు. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఏలూరి శ్రీనివాసరావు హిందూ ముస్లిం క్రైస్తవ అన్ని మతాలను వారి ఆచారాలను గౌరవిస్తూ ఉద్యోగులందరూ కలిసిమెలిసి ఉండటానికి ఖమ్మంలోని ఉద్యోగుల కాలనీలలో అన్ని దేవాలయాలను నిర్మించారని ఉద్యోగులకు జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో పెద్ద దిక్కుగా ఉన్నారని వారు ఖమ్మం జిల్లా నుండి ఉండడం మన అదృష్టం అని చెప్పారు. కార్యక్రమం అనంతరం కేక్ కటింగ్ ఏలూరు శ్రీనివాసరావు గారు కట్ చేసి క్యాండిల్స్ తో ఏసుకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీజీవో కేంద్ర కమిటీ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్, జిల్లా కోశాధికారి సూరంపల్లి రాంబాబు, అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, గంగవరపు నరేందర్, హౌస్ బిల్డింగ్ సొసైటీ సెక్రటరీ డా. పి విజయ్ కుమార్, టీజీవో మాజీ అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, టీజీవో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, కార్యదర్శి మహేష్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొనిదెన శ్రీనివాసరావు, రాష్ట్ర బాధ్యులు జైపాల్, గంగవరపు బాలకృష్ణ, ట్రెజరర్ వెంకన్న, మహిళా అధ్యక్షురాలు లలిత కుమారి, టీజీవో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉషశ్రీ, సుధారాణి, విజయ కుమారి ,విజయలక్ష్మి ప్రమీల రాణి, తిరుపతిరావు, వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి శ్రీనివాస్, శారద, మంజుల, జాన్ పాటిల్, గోపాలకృష్ణ, శంకర్, అరుణ కుమారి, బాలాజీ, భాస్కరరావు, తాజుద్దీన్,టీఎన్జీవో జిల్లా బాధ్యులు కొమరగిరి దుర్గాప్రసాద్, తాళ్లూరు శ్రీకాంత్, కోణార్, పెదినేని రాధాకృష్ణ, రమేష్ , తెలంగాణ రెవెన్యూ సంఘం అధ్యక్షులు సునీల్ రెడ్డి, పంచాయతీరాజ్ మినిస్ట్రియల్ జిల్లా అధ్యక్షులు రాజేష్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, అధ్యక్షులు షేక్ రంజాన్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్, మాజీ అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు, రాష్ట్ర బాధ్యులు విజయ్, నాగిరెడ్డి, ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు, జిల్లా బాధ్యులు మల్సూర్, హెచ్ఎంస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరస్వామి, జాయింట్ రిజిస్టర్ రామకృష్ణారెడ్డి, తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా బాధ్యులు సుబ్బయ్య, కార్యదర్శి వేణు, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు, అధ్యక్షులు గోపీచంద్, ఎస్ జి పి ఏ జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య, కార్యదర్శి రవికుమార్, మున్సిపల్ ఎంప్లాయిస్ ఫోరం అధ్యక్షులు సుధాకర్, ఎక్సైజ్ ఫోరం అధ్యక్షులు కృష్ణ, రాంప్రసాద్, లెక్చరర్స్ అసోసియేషన్ కొప్పిశెట్టి సురేష్, అల్లూ విజయ్, భరత్, లైబ్రేరియన్స్ అసోసియేషన్ నక్క ప్రసాద్ బాబు, ఫణి కుమార్, ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరమణ, కార్యదర్శి వరప్రసాద్, ఎంపీడీవోస్ అసోసియేషన్ షేక్ సిలార్, ఎంపీఓస్ అసోసియేషన్ సూర్యనారాయణ, జి వెంకటేశ్వర్లు, ట్రెజరీ అధికారుల సంఘం మోదుగు వెంకటేశ్వరరావు ఎన్ వి కృష్ణారావు, సైదులు, నాగేంద్ర కుమారి, వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు, డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ గోపి జిల్లా బాధ్యులు కిరణ్, శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ అసోసియేషన్ సింహాచలం, నవీన జ్యోతి, సిపిఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద్రకంట శశిధర్, తెలంగాణ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు బిక్కు నాయక్, కార్యదర్శి వెంకటరమణ, డ్రైవర్ సంఘం జిల్లా బాధ్యులు వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, సలీం, కోటేశ్వరరావు, తదితరులు హాజరైనారు.

# నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు



డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు.





13 వేల 500 కోట్లతో 96 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ.

10 కోట్ల 53 లక్షల రూపాయల అంచనాతో చేపట్టిన మూడు 33/11 కె.వి. సబ్ స్టేషన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం.

**అక్షర విజేత ఖమ్మం:** రైతులకు,ప్రజలకుపారిశ్రామికవేత్తలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు మంగళవారం తల్లాడ మండలం పినపాక, అన్నారుగూడెం, కల్లూరు మండలం లింగాల గ్రామాల్లో 10 కోట్ల 53 లక్షల రూపాయల అంచనాతో చేపట్టిన మూడు 33/11 కె.వి. సబ్ స్టేషన్ ల నిర్మాణ పనులకు ఎన్.పి.డి.సి.ఎల్. సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ లతో కలిసి పినపాక గ్రామంలో శంకుస్థాపన చేశారు.

**ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ**

గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా సబ్ స్టేషన్ లను నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే అందించిన ప్రతిపాదన మేరకు తల్లాడ మండలం పినపాక, అన్నారుగూడెం, కల్లూరు మండలం లింగాల మూడు గ్రామాల్లో సబ్ స్టేషన్ లు మంజూరు చేసుకుని వాటి నిర్మాణ పనులకు భూమి పూజ చేసుకున్నామని తెలిపారు తల్లాడ, కల్లూరు మండలంలో ఉన్న రైతులకు, రైతు కూలీలకు, సామాన్యులకు ఎవరికైనా విద్యుత్ చాలా కీలకమని అన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా ఉంటే మంచి పంటలు పండుతాయని, సబ్ స్టేషన్ నిర్మాణం ద్వారా మెరుగైన విద్యుత్ సరఫరా అందుతుందని అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందని , సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 55 వేల 588 కుటుంబాలకు గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ప్రభుత్వం ఇప్పటివరకు పేదలు, రైతుల తరపున 123 కోట్ల రూపాయలను విద్యుత్ సంస్థకు చెల్లించడం జరిగిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరుతున్నాయని, దీని ఫలితంగా ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికలలో అత్యధిక స్థానాల్లో తాము గెలుపొందామని డిప్యూటీ సీఎం తెలిపారు. గతంలో ప్రతిపక్షం తరపున తాను ప్రజా సమస్యలపై అసెంబ్లీ వేదికగా అప్పటి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగిందని, ఒక రోజు కూడా సభకు గైర్హాజరు కాలేదని, ప్రస్తుత ప్రధాన ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాకుండా తన కర్తవ్యాన్ని నెరవేర్చడంలో నిర్లక్ష్యంగా ఉన్నారని డిప్యూటీ సీఎం విమర్శించారు. గత ప్రభుత్వం పాటించిన విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిస్థాయిలో ధ్వంసమైనప్పటికీ ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాలకు 26 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశామని అన్నారు. 96 లక్షల కుటుంబాలకు 13 వేల 500 కోట్లు ఖర్చు చేస్తూ నాణ్యమైన సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్నామని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను గత పాలకులు మోసం చేస్తే, మన ప్రజా ప్రభుత్వం 22 వేల 500 కోట్లు ఖర్చు చేస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 ఇండ్ల చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. పేద ప్రజలు ఆత్మ గౌరవంతో ఉండేలా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం రైతుల పక్షాన 12 వేల 500 కోట్ల రూపాయలు రైతుల తరపున విద్యుత్ శాఖకు చెల్లిస్తూ 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నా మని, నిరుపేదలకు రేషన్ కార్డులు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, దీనిని గమనించిన ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ విషం కక్కుతున్నారని, దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.

**సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ**

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజలకు గృహ అవసరాల కోసం 200 యూనిట్లు, రైతులకు వ్యవసాయ పనుల నిమిత్తం 24 గంటలు, ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నామని అన్నారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ దృష్ట్యా సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు రావద్దని 33/11 కేవీ సబ్ స్టేషన్ లను నిర్మిస్తున్నామని అన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకొబ్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దాట్ల హైస్కూల్ లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



మానవ సేవే మాధవ సేవ-హెచ్ ఎం కొమ్మవరపు కృష్ణయ్య





**అక్షర విజేత ఖమ్మం:-** దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్లలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య మరియు తెలుగు ఉపాధ్యాయురాలు ఎం సునిత ఆధ్వర్యంలో అంగరంగవైభోగంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలు క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ నాటక, నృత్య ప్రదర్శనలతో పాటు పాటలు పాడడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ మన భారత దేశంలో భిన్న మతాలు, విభిన్న సంస్కృతులు ఉన్నప్పటికి లౌకిక వాద దేశం కనుక భిన్నత్వంలో ఏకత్వంగా మన దేశం లోని పండుగలను మనందరం కలిసి జరుపుకుంటామని,ఆ సంప్రదాయం కొనసాగిస్తూ మిగితా పండుగల్లాగా ఈ పండుగను మన పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ పండుగను జరుపుకుంటున్నామని, శాంతి దయ,ప్రేమ కలిగి మానవ సేవ చేయాలనీ, మానవ సేవే మాధవ సేవని, మంచి గుణాలు పిల్లలు అలవార్చుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయికుమార్,రోషిణి, యాక స్వామి,మాధవి, రిచిత తదితరులు పాల్గొన్నారు.

# 28న మహిళా చైతన్య దీప్తి 'ఓల్గా'కు పౌర సన్మానం




మీడియా సమావేశంలో నిర్వాహకురాలు సుమతి

**అక్షర విజేత ఖమ్మం :** ఈ నెల 28న ఖమ్మంలోని వేదిక ఫంక్షన్ హాల్‌లో ప్రముఖ సాహితీవేత్త, కవయిత్రి, కేంద్ర సాహిత్య అకాడమి మహిళా అవార్డు గ్రహీత, ఓల్గాకు పౌరసన్మానం, అభినం దన కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్వేఛ్ఛావరణం నిర్వహకురాలు సుమతి తెలిపారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కార్యక్రమ వివరాలను వివరించారు. ఈ అభినందన కార్యక్రమానికి ప్రముఖ సాహితీ వేత్తలు మృణాళిని, కాత్యాయని విద్మహే, ప్రతిమ, పాటిబండ్ల రజని హాజరు కానున్నట్లు తెలిపారు. తొలుత 'ఓల్గా తీరం' పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఓల్గా రచనలపై ఎగ్జిబిషన్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. అతిథుల సందేశాల అనంతరం ఓల్గా రచనలతో కూడిన నృత్యరూపకాన్ని ప్రదర్శించనునట్లు తెలిపారు. ఇప్పటికే ఓల్గా రచనలపై పలు కాలేజీల విద్యార్థులకు పోటీలు నిర్వహించామని, విజేతలకు వుధ్యాహ్నం తర్వాత బహుమతులు అందచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఖమ్మంలోని అన్ని సాహితీ సంస్థలు సహకరిస్తున్నాయని తెలిపారు. అన్ని రంగాల్లోని మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొనున్నారని తెలిపారు. సమాజం కోసం నిరంతరం సేవ చేస్తున్న ఓల్గా 75వ వసంతంలోకి అడుగిడిన సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద పాల్గొన్నారు.

# జోష్ క్రీడల్లో సత్తా చాటిన రఘునాథపాలెం మైనార్టీ పాఠశాల బాలికలు





**అక్షర విజేత ఖమ్మం:** ఇంటర్ స్కూల్ జోష్ ఛాంపియన్,ఈ నెల 19నుండి 20 వరకు కారేపల్లి లో జరిగిన మైనారిటీ పాఠశాలల బాలికల ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్లో తమ విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి జోష్-3 ఛాంపియన్షిప్ గెలుచుకోవడం చాలా ఆనందంగా ఉందని మైనారిటీ ఖమ్మం గర్ల్స్- 1 ప్రిన్సిపల్ శైలజ అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి అనేక పాఠశాలలు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నాయన్నారు. పోటీలు చాలా ఉత్తేజకరంగా జరిగాయని ఖమ్మం గర్ల్స్-1 జట్టు 8 విభాగాల్లోఅసాధారణమైన ప్రదర్శన కనబరిచి ఛాంపియన్ ట్రోఫీ గెలుచుకుందన్నారు. ప్రతి మ్యాచ్ లోను బాలికలు అద్భుతమైన ప్రదర్శన కనబరిచి ప్రేక్షకులను ఆకట్టుకున్నారన్నారు. జోష్ -3 ఛాంపియన్షిప్ వరుసగా మూడుసార్లు తమ పాఠశాలనే గెలుచుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది క్రీడాకారులను మరియు పాఠశాల పిఈటి ప్రేమరాణి ని అభినందించారు.

# మిల్క్ చిల్లింగ్ యూనిట్ సెంటర్ కోసం ప్రభుత్వ భూముల పరిశీలన..!





**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** పరకాల పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మిల్క్ చిల్లింగ్ యూనిట్ సెంటర్ కోసం ప్రభుత్వ భూములను అధికారులతో కలిసి పరకాల రేవూరి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో వివరాలు తెలుసుకుని, పనులు త్వరితగతిన ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ కుటుంబానికి రసమయి పరామర్శ



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండలంలోని గాలిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కేషవేని రాజేశం ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులను మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు.రాజేశం చిత్రపటం వద్ద నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేవిఎన్ రెడ్డి, కేషవేని శ్రీనివాస్, ర్యాగటి రమేష్, ఎడ్ల ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుమారుని జ్ఞాపకార్ధానికి అనాధ ఆశ్రమానికి టీవీ బహు కరణ




**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా తూప్రాన్ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన తిమ్మాపురం యాదగిరి యొక్క కుమారుడు తిమ్మాపురం అభిలాష్ చనిపోయి సంవత్సరం అయినందున తన కుమారుని జ్ఞాపకార్థంగా శివంపేట మండలం దొంతి గ్రామంలో ఉన్న అనాధ ఆశ్రయంలో 60 నుంచి 70 వికలాంగులు మతిస్థిమితం లేని వారు వీరికి ఏమి కావాలని తెలుసుకొని సోషల్ వర్కర్ వీరబాబును అడిగి తెలుసుకునగా వారి కోరిక ప్రకారం ఒక టీవీ పీయడం జరిగింది. మరియు ఒక పూట భోజనం పెట్టడం జరిగింది. వీరబాబు మాట్లాడుతూ మీ కుమారుడైన కీర్తిశేషులు తిమ్మాపురం అభిలాష్ ఆత్మకు శాంతి కలగాలని, ఇంత బాధలో ఉండి కూడా ఇంత మంచి ఆలోచన వచ్చినందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ రోజుల్లో ఎవరి స్వార్థం వారిది ఆలోచించేవారు ఉన్నారు కానీ మీరు నలుగురి సంతోషం చూడాలని అనుకోవడం చాలా సంతోషకరమైన విషయం మీకు మీ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం ఇయ్యాలని వీరబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో తనతో పాటు వచ్చిన స్నేహితులు, అభిలాష్ యొక్క స్నేహితులు, తదితరులు పాల్గొన్నారు మన మిత్రుడైన తిమ్మాపురం యాదగిరి గారి కుమారుడైన కీర్తిశేషులు తిమ్మాపురం అభిలాష్ జ్ఞాపకార్థం దొంతి దగ్గర ఉన్న అనాధశ్రయంలో 60 నుంచి 70 వికలాంగులు మతిస్థిమితం లేని వాళ్ళు అనాధలు ఉన్నారు వీరికి ఏమి కావాలని తెలుసుకుని సోషల్ వర్కర్ వీరబాబు గారిని అడిగి తెలుసుకుని వారి కోరిక ప్రకారం ఒక టీవీ ఇప్పియ్యడం జరిగింది మరియు ఒక పూట భోజనం పెట్టడం జరిగింది... ????????????.. మీ కుమారుడైన కీర్తిశేషులు అభిలాష్ గారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని మొక్కుచున్నాము ఇంత బాధలో ఉండి కూడా ఇంత మంచి ఆలోచన వచ్చినందుకు చాలా సంతోషకరము ఈ రోజులలో ఎవరి స్వార్థం వారిది ఆలోచించేవారు ఉన్నారు మీరు నలుగురి సంతోషం చూడాలని అనుకోవడం చాలా సంతోష కరమైన విషయం మీకు మీ కుటుంబ సభ్యులందరికీ గుండె ధైర్యం ఇవ్వాలని ఆ భగవంతున్ని మొక్కుతున్నాం

# కాంగ్రెస్ పార్టీలో చేరిన సిద్దులూరు గ్రామ సర్పంచ్ మాల శ్రీనివాస్







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో సిద్దులూరు గ్రామ సర్పంచ్ మాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ వెంకటేశం గౌడ్, 10 మంది వార్డు సభ్యులు మంగళవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ మండల అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం అన్ని విధాలుగా సహకారం అందిస్తానని అన్నారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామానికి చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ సాక్షి మాజీ రిపోర్టర్ రవి మృతి

## రవి మృతి పట్ల షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ సంతాపం.




**అక్షర విజేత షాద్నగర్ :** రవి మృతి పట్ల టిడబ్ల్యూజేఎఫ్ సంతాపం. షాద్ నగర్ పట్టణ సాక్షి తెలుగు దినపత్రిక మాజీ రిపోర్టర్ అందరికీ సుపరిచితుడైన గౌరవ రాజుల రవికుమార్ కాసేపటి క్రితం మృతి చెందారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రవికుమార్ హైదరాబాద్ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు సన్నిహితులు తెలిపారు. పట్టణంలోని రతన్ కాలనీకి చెందిన రవికుమార్ ఒక భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. మండలంలోని సోలిపూర్ గ్రామానికి చెందిన రవికుమార్ చాలా కాలం క్రితం పట్టణంలో స్థిరపడ్డారు. సాక్షి దినపత్రిక రిపోర్టర్ గా చాలా కాలం కిందట ఆయన పనిచేశారు. ఆయన విలేఖరి వృత్తిని మానుకున్నారు. అందరికీ సుపరిచితమైన రవి ఇక లేరన్న వార్త అందరిని కలవరపెడుతోంది. మాజీ పాత్రికేయుడు రవి మృతి పట్ల స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంతాపం వ్యక్తం చేశారు. రవి మృతి వార్త మీడియా ద్వారా తెలుసుకొని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రవి మృతి పట్ల పట్ల వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. రవి ఆత్మ శాంతించాలని ఆయన భగవంతుని ప్రార్థించారు.

**రవి మృతి పట్ల టిడబ్ల్యూజేఎఫ్ సంతాపం**

మాజీ పాత్రికేయులు రవి మృతి పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా కేపీ, టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేష్ తదితరులు సంతాపం ప్రకటించారు. రవి మృతి వార్త తెలుసుకొని ఆవేదన వ్యక్తం చేశారు. రవి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి మీడియా ప్రకటనలో తెలియజేశారు. రవి ఆత్మ శాంతించాలని వారు కోరారు..

# దేవరకద్ర ఎస్సై బి నాగన్నకు శుభాకాంక్షలు

## రాజోలి నూతన సర్పంచ్ మన్యంకొండ





**అక్షర విజేత దేవరకద్ర : –** దేవరకద్ర ఎస్సై బి నాగన్న కు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్, దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల మండల పరిధిలోని రాజోలి గ్రామ పంచాయితీ నూతనంగా ఎన్నికైన పాలక మండలి సర్పంచ్, అరుణ మన్యంకొండ, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, ఎన్నికైన సందర్భంగా మంగళవారం దేవరకద్ర పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఎస్సై నాగన్నని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ పి మన్నెంకొండ, ఉప సర్పంచ్ జి ఆంజనేయులు, వార్డ్ మెంబర్లు పుట్ట మహేందర్, పోతర్ల ఆంజనేయులు, పోతర్ల వెంకటేష్, గ్రామ పెద్దలు, పి రాములు, గొల్ల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో దత్తాయిపల్లిలో నట్టల నియంత్రణ మిషన్ ప్రారంభం



**అక్షర విజేత:తుర్కపల్లి :** ఈ రోజు దత్తాయిపల్లి గ్రామం లో పశు మరియు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత సామూహిక నట్టల నివారణ మందు గొర్రెలు మరియు మేకలలో త్రాగించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ నూతన సర్పంచ్ జెరిపోతులా కరుణాకర్ ముఖ్య అతిధిక పాల్గొని ప్రారంభం చేసారు. ఈ రోజు 1822 గో్రెలకు మరియు 302 మేకలకు నట్టల మందు పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్బంగా సర్పంచ్ మరియు డాక్టర్ రామారావు మాట్లాడుతు, ప్రభుత్వ%శీ% గొర్రెల పెంపకం దారులకు మేలుచేసే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని పునఃప్రారంభించి%శీ%దని తెలిపారు అదేవిధంగా ప్రతి ఒక్కరు జీవాలకు టీకాలు, గోమర్ల మరియు నట్టల నివారణ మందులు తగిన సమయంలో వేయుంచుకుని జీవాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శేఖర్, రైతులు, భగవంత్ శ్రీశైలం, స్వామి, మల్లేష్, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు







**అక్షర విజేత ,గణపురం:** గణపురం మండల కేంద్రంలో నలంద హై స్కూల్ పాఠశాల ఆవరణ లో ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకలు ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి లుముఖ్యఅతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తుందని కులమతాలకతీతంగా వారి మనోభావాలను గౌరవిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో మైనార్టీలకు పెద్దపీట వేస్తుందన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి తో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలు అనంతరం పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మైనారిటీ సంక్షేమ అధికారి ఏ కుమారస్వామి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వర్లు, తాహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి,ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, పాస్టర్ లు బల్గూరి సంపత్ రావు, బల్గూరి సరస్వతి, బత్తుల రవీందర్, ఇంజపెల్లి ప్రభాకర్ పిలిప్, దావీదు, సంసోన్, అబ్రహం, రాజేష్, డేవిడ్ రాజ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లోకల్ కాదు గ్లోబల్ గా ఎదగాలి, ప్రపంచవ్యాప్తంగా సింగరేణి జెండా ఎగరాలి









## రాష్ట్రంలోని బొగ్గు బ్లాక్లు అన్ని సింగరేణి దక్కించుకునేందుకు పకడ్బందీ ప్రణాళిక

## సత్తుపల్లిలో సింగరేణి జిఎం కార్యాలయం ప్రారంభం అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.

**అక్షర విజేత ,గణపురం :** మీడియా టుడే ఖమ్మం: 136 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి లోకల్ గా కాదు గ్లోబల్ గా ఎదగాలని సింగరేణి జెండా ప్రపంచవ్యాప్తంగా ఎగిరేలా చేసేందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన సత్తుపల్లిలో సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానికంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం బొగ్గు ఉత్పత్తికి పరిమితం అయితే సింగరేణి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది అందుకే బొగ్గు బావులకే పరిమితం కాకుండా రేర్ ఎర్త్ మినరల్స్, క్రిటికల్ మినరల్స్ కు సంబంధించిన బ్లాకుల వేలంలో పాల్గొని ఆ బ్లాకులను సాధించాలని ఆలోచనలో సింగరేణి యాజమాన్యం ఉందని తెలిపారు. సింగరేణి ఉజ్వల భవిష్యత్తు కోసమే తాను గనుల సందర్శన, కార్యాలయాల సందర్శన, సమీక్ష వంటివి ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి కోసం రాష్ట్రంలోనే కాదు ఇతర రాష్ట్రాలకు సింగరేణి బొగ్గు ఉత్పత్తి చేసి సరఫరా చేస్తుందని తెలిపారు. మొన్నటి వరకు ప్రభుత్వ రంగ సంస్థల పరిధిలోని బొగ్గు తవ్వకాలు జరిగేవి కాలక్రమమైన వచ్చిన మార్పుల్లో భాగంగా కేంద్రం బొగ్గు గనులను వేలం వేస్తోంది అని వివరించారు. ఈ వేలంలో ప్రపంచవ్యాప్తంగా ప్రైవేటు సంస్థలు కూడా పాల్గొంటున్నాయని, విదేశాల నుంచి బొగ్గు కూడా దిగుమతి చేసుకునే మార్పులు జరిగాయని ఫలితంగా విపరీతంగా పోటీ తత్వం ఏర్పడిందని తెలిపారు. ఈ నేపథ్యంలో గొప్ప చరిత్ర కలిగిన సింగరేణి పోటీకి నిలబడి పథకాల్సిన అవసరం ఏర్పడింది నాణ్యతతో కూడిన బొగ్గును వెలికి తీయాలి, సరఫరా చేయాలి మార్కెట్ ధరలకు అనుగుణంగా బొగ్గును విక్రయించే స్థాయికి సింగరేణి ఎదగాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం వివరించారు. మొత్తంగా 85,000 మంది ఉద్యోగుల భవిష్యత్తు సింగరేణి సంస్థపై ఆధారపడి ఉంది అన్నారు. అందుకే అన్ని మార్పులపైన రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా అధ్యయనం చేస్తూ పోటీలో నిలబడి ప్రథమ స్థానాన్ని సాధించేందుకు అవసరమైన ప్రణాళికలు రచిస్తుంది అని డిప్యూటీ సీఎం వివరించారు.

కేవలం విద్యుత్తు ఉత్పత్తి కే పరిమితం కాకుండా గ్రీన్ ఎనర్జీ లో భాగంగా సోలార్, హైడల్, బ్యాటరీ, పంపుడు స్టోరేజ్, హైడ్రోజన్ వంటి విభాగాల్లో విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు.

మారిన పోటీ ప్రపంచంలో సింగరేణి బొగ్గు ఉత్పత్తి చేస్తే మార్కెట్లో ధరలు కొనుగోలు సమస్య ఏర్పడి కంపెనీ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి అందుకే సింగరేణి బొగ్గు బావులకే పరిమితం కాకుండా రేర్ ఎర్త్ మినరల్స్, క్రిటికల్ మినరల్స్ తవ్వకాలు ఉత్పత్తి వైపు మళ్ళిస్తున్నామన్నారు.

బొగ్గు బావులతోనే సంతృప్తి చెందకుండా లిథియం, గ్రాఫైట్, కాపర్ వాటన్నిటికీ పోటీపడి ఆ బ్లాకులను సైతం సాధించాలని ఆలోచనలో సింగరేణి సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఏ ఏ దేశాల్లో, రాష్ట్రాల్లో సింగరేణి ప్రవేశించడానికి అవకాశం ఉంది, తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు ఉజ్వలంగా ఉండేందుకు అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని గ్లోబల్ టెండర్లు పిలిచి నిపుణుల సలహాలు స్వీకరించామని తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో గోల్డ్, కాపర్ గనుల తవ్వకాల్లో టెండర్లు దక్కించుకొని సింగరేణి భాగస్వామిగా మారిందని వివరించారు.

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని బొగ్గు బ్లాక్లు సింగరేణి దక్కించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రచించిందని, ఇతర రాష్ట్రాల్లోనూ బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొని టెండర్లు దక్కించుకుంటామని డిప్యూటీ సిఎం తెలిపారు.

సింగరేణి ఆధ్వర్యంలో జైపూర్ లో పెద్ద ఎత్తున థర్మల్ పవర్ ను తీస్తున్నామని , 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్తులో రాజస్థాన్ ప్రభుత్వం భాగస్వామి అయ్యే దశకు సింగరిని ఎదిగిందని తెలిపారు. గ్రీన్ ఎనర్జీ లో సైతం సింగరేణి ముందుకు వెళుతుందని ఇప్పటికే ఫ్లోటింగ్ సోలార్ ఎనర్జీని సింగరేణి ఉత్పత్తి చేస్తుంది అన్నారు.

1500 మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి కోసం రాజస్థాన్ ప్రభుత్వంతో సింగరేణి జాయింట్ వెంచర్ లో పాల్గొంటుందని డిప్యూటీ సీఎం వివరించారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా థర్మల్ ,సోలార్, ఫ్లోటింగ్, పంపుడు స్టోరేజ్, రీర్ ఎర్త్ మినరల్స్, క్రిటికల్ మినరల్స్ ఇలా బహుముఖంగా విస్తరించేందుకు సింగరేణి ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం అన్నారు.

సింగరేణి మన అందరిదీ ఈ సంస్థను బతికించుకోవాలి లాభాలు పెంచుకోవాలి భవిష్యత్తు తరాలు సింగరేణి పై ఆధారపడి జీవించాలంటే ఎప్పటికప్పుడు అప్డేట్ కావలసిన అవసరం ఉందని కార్మికులు గుర్తించాలని డిప్యూటీ సీఎం తెలిపారు.

తెలంగాణ రాష్ట్రానికి కాదు ఈరోజు దేశానికి సంబంధించి అతి ముఖ్యమైన రోజు 136 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుని 137 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న చారిత్రాత్మక సింగరేణి సంస్థ విజయోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు.

# బురాన్ పల్లి గ్రామ నూతన సర్పంచుకు ఘన సన్మానం







## నూతన సర్పంచుకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ రాములు నాయక్, మాణిక్యం

## రాథోడ్ రాందాస్ నాయక్ కు అభినందనల వెల్లువ

## శుభాకాంక్షలు తెలిపిన ఎంపిడిఓ, ఎంపిఓ

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** 2025 డిసెంబర్ 14 ఆదివారం జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి, ప్రమాణ స్వీకారం చేసిన బురాన్ పల్లి గ్రామ నూతన సర్పంచ్ రాథోడ్ రాందాస్ నాయక్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోగల బురాన్ పల్లి గ్రామంలో నూతన సర్పంచుకు అధికారులు, అనధికారులు, పలువురు ప్రముఖులు, మాజీ సర్పంచులు, నాయకులు, గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. నూతన సర్పంచ్ రాథోడ్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధిని మనమందరం కలిసి కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయాలలో వర్గ విభేదాలు ఎప్పటికీ ఉండరాదని ఆయన హితవు పలికారు. ఎన్నికల పోటీల్లో మాత్రమే పోటీ ఉండాలి గెలిచిన అనంతరం అందరూ ఐకమత్యంతో సమన్వయంతో అభివృద్ధిలో భాగస్వామ్యం కావలసి ఉంటుందని ఆయన గుర్తు చేశారు. వికారాబాద్ ఎంపిడిఓ డాక్టర్ కేశబోయిన వినయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పాలన కొనసాగించాల్సిన ఆవశ్యకత ఉంటుందని సూచించారు. గ్రామ అభివృద్ధిలో మొదటగా పరిష్కరించాల్సిన అంశాలను గుర్తించి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని ఆయన హితవు పలికారు. గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజల సహాయ సహకారం ఎల్లప్పుడూ పొందాలని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఎంపీడీఓ డాక్టర్ కేశబోయిన వినయ్ కుమార్ ఎంపిఓ దుర్గని దయానంద్ కొటాలగూడ మాజీ సర్పంచ్ రాములు నాయక్ బురాన్ పల్లి పూర్వ కార్యదర్శి రామ్ రెడ్డి మాణిక్యం గ్రామ సిబ్బంది కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ వాసులకు శుభవార్త..



## నగరం మధ్య నుంచి 200 ఫీట్ల రోడ్డు

**అక్షర విజేత రాజేంద్రనగర్ :** వెస్ట్ భాగంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రభుత్వం ఒక భారీ ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. షేక్‌పేట్ నాలా నుండి మణికొండ పైప్‌లైన్ రోడ్డు మీదుగా సీబీఐటీ వరకు ప్రస్తుతమున్న రహదారిని విస్తరించడంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.ఈ ప్రాజెక్టు గనుక పట్టాలెక్కితే.. గచ్చిబౌలి , మణికొండ ప్రాంతాల మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.ప్రస్తుతం మణికొండ పైప్‌లైన్ రోడ్డు కేవలం 60 ఫీట్ల వెడల్పుతో ఉంది. ఇది అత్యంత రద్దీగా ఉండే ప్రాంతం. ప్రస్తుతమున్న 60 ఫీట్ల రోడ్డును ఏకంగా 200 ఫీట్ల వరకు విస్తరించాలని అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఓల్డ్ బాంబే హైవే నుండి ఔటర్ రింగ్ రోడ్డు (%హా==%) వరకు నేరుగా వెళ్లేలా ఒక భారీ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. దీనివల్ల మధ్యలో ఉండే కూడళ్ల వద్ద వాహనాలు ఆగాల్సిన అవసరం ఉండదు.మణికొండ, పుప్పాలగూడ, నార్సింగి ప్రాంతాలు గత ఐదేళ్లలో శరవేగంగా అభివృద్ధి చెందాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో వేల సంఖ్యలో ఐటీ ఉద్యోగులు ఈ మార్గం గుండా ప్రయాణిస్తుంటారు. పైప్‌లైన్ రోడ్డుకు ఇరువైపులా భారీ షాపింగ్ కాంప్లెక్స్‌లు, విద్యాసంస్థలు, నివాస సముదాయాలు ఉన్నాయి. దీనివల్ల రోడ్డుపై వాహనాలు నిలిచిపోయి కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అవుతోంది. ప్రస్తుతం మణికొండ నుండి గచ్చిబౌలి లేదా కోకాపేట వెళ్లాలంటే ఇరుకైన రోడ్ల వల్ల చాలా సమయం వృధా అవుతోంది. 200 ఫీట్ల రోడ్డు అందుబాటులోకి వస్తే ఈ సమస్యకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభిస్తుంది.

**విస్తరణ ఎలా జరుగుతుంది..?**

ఇంది బిజీ రోడ్డును 60 ఫీట్ల నుండి 200 ఫీట్లకు మార్చడం అంత సులభమైన విషయం కాదు. దీని వెనుక పెద్ద ప్రక్రియ ఉంటుంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వాణిజ్య సంస్థలు , ఇళ్లను తొలగించాల్సి ఉంటుంది. నెటిజన్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లుగా.. ఈ విస్తరణలో అనేక నిర్మాణాలు దెబ్బతినే అవకాశం ఉంది. బాధితులకు ప్రభుత్వం భారీగా నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది. ఈ రోడ్డు కింద ప్రధానమైన నీటి పైప్‌లైన్లు ఉన్నాయి. రోడ్డు వెడల్పు చేసేటప్పుడు వాటిని దెబ్బతినకుండా పక్కకు జరపడం ఇంజనీర్లకు ఒక పెద్ద సవాలు.అయితే ఈ ప్రాజెక్టు పూర్తయితే ఎలివేటెడ్ కారిడార్ వల్ల మణికొండ వాసులు ట్రాఫిక్ సిగ్నల్స్ లేకుండా నేరుగా సీబీఐటీ లేదా ఓఆర్ఆర్ చేరుకోవచ్చు. వాహనాలు ఎక్కువ సేపు ట్రాఫిక్‌లో నిలబడకపోవడం వల్ల పెట్రోల్ లేదా డీజిల్ ఆదా అవ్వడమే కాకుండా వాయు కాలుష్యం కూడా తగ్గుతుంది. మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో చుట్టుపక్కల ప్రాంతాల ఆస్తుల విలువ మరింత పెరిగే అవకాశం ఉంది.

# క్రీడో పాఠ్య ప్రణాళికతో విద్యార్థులకు సులువైన విజ్ఞానం



పాఠశాల ప్రిన్సిపల్ వినోద్ కుమార్






**అక్షర విజేత దేవరకద్ర : –** క్రీడో పాఠ్య ప్రణాళికలతో విద్యార్థులకు సులువైన విజ్ఞానం అందుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ తెలిపారు. మంగళవారం దేవరకద్ర మున్సిపాలిటీలోని శ్రీవాణి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో క్రీడో పాఠ్యప్రణాళిక విధానంలో విద్యార్థుల పేరెంట్ ఎంగేజ్ ప్రోగ్రాం నిర్వహించారు. క్రీడో విధానంలో ఇంద్రియాల తర్ఫీదు ద్వారా, మాంటిసోరి విధానానికి అనుగుణంగా చిన్నారులకు గణితంలోని ప్రాథమిక భావనలైనా సర్కిల్, ట్రయాంగిల్, స్క్వేర్, ఆడిషన్స్ ఫైన్ ది నంబర్స్, పరిసరాల విజ్ఞానంలోని శరీర భాగాలు, రంగులను గుర్తించడం, జంతువుల పేర్లు, మొక్కల పేర్లు నేషనల్ లీడర్స్, సూర్యుడు వాటి చుట్టూ తిరిగే గ్రహాలు, సూర్యగ్రహణం, చంద్రగ్రహణం, ఏర్పడే విధానాల గురించి విద్యార్థుల తల్లిదండ్రుల ముందు ప్రదర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ క్రీడో పాఠ్య ప్రణాళిక కార్యక్రమం చాలా అద్భుతమైనదని, విద్యార్థులకు బోధించడానికి అనువైనదనిగా ఉందని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వసంత సుధాకర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శ్రీనివాస్, వరుణ్ తేజ్, ప్రశాంతి యశస్విని, భవాని, వెంకటేశ్వరమ్మ, అనంతమ్మ, అన్నపూర్ణ, అశ్విని, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ వ్యాఖ్యలతో తెలుగు ప్రజల మధ్య విబేధాలు



టీటీడీపి నేత శ్రీనివాస్

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ, ఏపీ మధ్య ప్రాంతీమ విభేదాలు సృషించేలా బిఆర్ఎస్ ఆదినేత తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కేసిఆర్ వ్యాఖ్యలు చేయడం బాధారం అని తెలుగు దేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ విమర్శించారు. చంద్రబాబు నాయుడి పై అబద్ధపు ప్రచారాలు చేసి ఆనాడు అదికారంలోకి వచ్చారని స్పష్టం చేశారు. తాజాగా అవే అబద్దపు ప్రచారాలతో తెలంగాణ సెంటిమ్ంట్ ను రాజేసి తెలుగు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి, గొడవలు సృష్టించాలని కేసిఆర్ చూస్తున్నాడని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు జైలుకు వెళ్లిన వేసినప్పుడు కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ప్రజలు కెసిఆర్, బీఆర్ఎస్ కు అధికారం దూరం చేసిన విషయాన్ని మర్చిపోయారాని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో తాజాగా వెలువడిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించడంతో జీర్ణించుకోలేకపోతున్నారని ద్వజమెత్తారు. మహబూబ్ నగర్ జిల్లాకు వెళ్లి కుర్చీ వేసుకోని ప్రాజేక్టులను పూర్తి చెస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీఆర్ఎస్ 10 ఏళ్ళ పాలనలో ఆ ప్రాజెక్టుని ఎందుకు పూర్తి చెయ్యలేదో తెలంగాణ ప్రజలకు సమాధానము చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ 10 సంత్సరాల పాలనలో కోట్ల రూపాయలు చేతులు మారాయిని ఆయన సొంత కూతురు కవిత దుమ్మెత్తి పోస్తుంటే.. సమాదానం చెప్పకుండా 20 సంత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడుని విమర్శించడం ఏమిటని ప్రశ్నించారు. అదికారం కోల్పోయి రెండేళ్లు ఫాంహౌస్లో పడుకున్న.. మీరు నేడు ప్రజల భావోద్వేగాలను రెచ్చగోట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తూన్నారని ఆరోపించారు. రాష్ట్రం విడిపోయి 12 సంవత్సరాలు గడిచినా చంద్రబాబును విమర్శించడం విడ్డురంగా ఉందన్నారు. కే సి ఆర్ మాయ మాటలను ప్రజలు నమ్మరన్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. ప్రతిపక్ష హోదా ఉన్నా కెసీఆర్ రెండు ఏళ్ళు ఫామ్ హౌజ్ లో పండుకోని ఈ రోజు బయిటకి వచ్చి , నిరంతరం ప్రజలకోసం కష్టపడుతున్న చంద్రబాబు, విజన్ తో ముందుకు సాగుతున్నారని అయనను విమర్శించే నైతిక హక్కు కెసిఆర్ కు లేదన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలతోనీరు పేదలకు మంచి ఆరోగ్యం



ఉచిత చికిత్స అనంతరం మందులను పంపిణీ చేస్తున్న వైద్య అధికారులు



గ్రామ ప్రజలకు, పాఠశాల విద్యార్థులకు వైద్యాధికారులు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం



పాఠశాల విద్యార్థులకు చికిత్స నిర్వహిస్తున్న వైద్యాధికారులు

వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ

**మన తెలంగాణ దేవరకద్ర : –** ఉచిత వైద్య శిబిరాలతో మంచి ఆరోగ్యం పొందవచ్చు అని వైద్యులు డాక్టర్ మురళి కృష్ణ అన్నారు. మంగళవారం దేవరకద్ర మండల పరిధిలోని గద్దెగూడెం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎస్ వి ఎస్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మెగా వైద్య బృందం బసవరాజ్ రామ్ రెడ్డి వైద్యుల డాక్టర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతల పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్య బృందం లక్ష్యం అని డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. ఉచిత వైద్య శిబిరంలో పాఠశాల విద్యార్థులకు, గ్రామ ప్రజలకు ఇతర గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈసీజీ, రక్త పరీక్షలు, కంటి పరీక్షలు, గుండె వ్యాధి చికిత్స, జనరల్ మెడిసిన్, ఊపిరితిత్తుల వ్యాధులు శాస్త్ర చికిత్సలు,ఆర్థోపెడిక్, చర్మవ్యాధులు, తదితరులు సమస్యలకు సంబంధించిన అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. గదేగూడెం మాజీ సర్పంచ్ గురు ప్రసాద్ మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవడంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుల్లగల మంగమ్మ, వెంకటరాములు, మాధవులు, ఎం.వెంకట్ రాములు, శేఖర్, వార్డ్ నెంబర్ ఎం నాగన్న, ఆంజనేయులు, వెంకటేష్, నాగమ్మ, సుజాత, బాలప్ప, రిటైర్డ్ టీచర్ శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని చర్యలు చేపట్టాలి




జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**అక్షర విజేత, కరీంనగర్ ప్రతినిధి:** కలెక్టరేట్ లో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఆర్ అండ్ బి, పోలీస్, రవాణా, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్టీసీ, ఇతర శాఖల అధికారులతో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో తరచుగా ఎక్కడెక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి, గత సమావేశంలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టారు, జిల్లాలో ఎన్ని బ్లాక్ స్పాట్స్ ఉన్నాయి, గత కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలు ఏమిటని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్ లను గుర్తించి రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద ప్రదేశాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాద అవకాశం ఉన్న స్థలాల్లో వాహనాల వేగ నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాటికి గల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే అథారిటీ, పంచాయతీరాజ్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ లో చర్చించిన అంశాలకు సంబంధించి చర్యలు తీసుకొని నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఆర్టీసీ, ప్రైవేట్ బస్సుల్లో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలని అన్నారు. పాఠశాల బస్సులపై ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ అతికించాలని సూచించారు. జనవరి 1 నుండి 31వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించే జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు. ఉత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని సూచించారు. తిమ్మాపూర్ లోని సారథి ట్రాఫిక్ అవగాహన పార్కును విద్యార్థులు సందర్శించేలా చూడాలని తెలిపారు. విభిన్న కార్యక్రమాల ద్వారా రోడ్డు అవగాహన మాస ఉత్సవాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ. జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గురించి వివరించారు. గత సంవత్సరం కాలంలో ప్రమాదాలు, మరణించిన వారి సంఖ్య తదితర వివరాలు వెల్లడించారు. కరీంనగర్- జగిత్యాల రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలు ఎక్కువగా ఉన్నందున రాత్రి వేళల్లో దారి కనిపించక చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. సంభవిత అధికారులు ఈ మార్గంలో వాహనదారులకు ఉన్న ఇబ్బందులను తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# కోయిల్ సాగర్ సర్పంచ్ చంద్రప్పకు ఘన సత్కారం

మాజీ ఎంపిటిసి బాల గౌడ్



**అక్షర విజేత దేవరకద్ర : –** నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చంద్రప్ప కు ఘన సత్కారం దేవరకద్ర మండల పరిధిలోని కోయిల్ సాగర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ను పెద్ద రాజమూర్ గ్రామ మాజీ ఎంపిటిసి బాల గౌడ్ సర్పంచ్ చంద్రపన్ శాలువ కప్పి ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించి, మరిన్ని ఉన్నత పదవులు ఆశించాలని ఆకాంక్షించారు.

# అగ్రులకు నిచ్చెన మెట్లు: "పీడితులకు జారుడు "మెట్లు

జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు



**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్‌లో ప్రకటించిన విజన్ 2047ను రాష్ట్ర భవిష్యత్తుకు మార్గదర్శక పత్రంగా అభివర్ణిస్తోంది. ప్రపంచ పెట్టుబడులు, విదేశీ నిధులు, కార్పొరేట్ పరిశ్రమలు, అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్ ఎదుగుదల ఇవన్నీ ఈ విజన్‌లో ప్రధానంగా కనిపించే లక్ష్యాలు. కానీ ప్రజాస్వామ్యంలో ఏ అభివృద్ధి పథకమైనా ఒక మౌలిక ప్రశ్నకు సమాధానం ఇవ్వాలి..ఈ అభివృద్ధి ఎవరికోసం? ఎవరి మీద ఆధారపడి, ఎవరి నష్టంతో, విజన్ 2047ను లోతుగా పరిశీలిస్తే, ఇది అభివృద్ధిని సమానంగా పంచే పత్రంగా కాకుండా, ఇప్పటికే బలంగా ఉన్న వర్గాలకు మరింత బలం చేకూర్చే మోడల్‌గా కనిపిస్తుంది. భారతీయ సామాజిక నిర్మాణంలో అభివృద్ధి కేవలం ఆర్థిక ప్రక్రియ కాదు, అది కులం-వర్గం, వ్యవస్థలతో ముడిపడి ఉంటుంది. ఈ వాస్తవాన్ని విస్మరించి రూపొందించిన ప్రతి విజన్ చివరికి అగ్రకుల ఆధిపత్యాన్ని బలపరచడానికే ఉపయోగపడింది. విజన్ 2047 కూడా ఈ సంప్రదాయానికి భిన్నంగా కనిపించడం లేదు. ప్రభుత్వం ప్రకటిస్తున్న పెట్టుబడులు, ప్రైవేటు రంగ విస్తరణ, విదేశీ నిధుల రాబడి-ఇవన్నీ ఒక స్పష్టమైన నమూనాను చూపిస్తున్నాయి. ఈ అభివృద్ధి మోడల్‌లో అగ్రకుల కార్పొరేట్ వర్గాలకు నిచ్చెన మెట్లు ఏర్పాటు అవుతున్నాయి. భూమి సులభంగా దక్కుతుంది, పన్ను రాయితీలు లభిస్తాయి, సింగిల్ విండో అనుమతులు వేగంగా వస్తాయి, ప్రభుత్వ రక్షణ ఉంటుంది. ఎఅదే సమయంలో పీడిత కులాల ప్రజలకు జారుడు మెట్లు మాత్రమే మిగులుతున్నాయి. ఉద్యోగ భద్రత లేని కాంట్రాక్ట్ పనులు, తక్కువ వేతనాలు, శ్రమ ఎక్కువ-హక్కులు తక్కువైన పని పరిస్థితులు. ప్రైవేట్ రంగంలో ఏర్పడుతున్న ఉద్యోగాల స్వభావాన్ని గమనిస్తే ఈ అసమానత మరింత స్పష్టమవుతుంది. అధిక వేతనాలు, నిర్ణయాధికారం, టెక్నాలజీ ఆధారిత ఉద్యోగాలు 'మెరిట్' పేరుతో పరిమిత వర్గాల చేతుల్లోకి వెళ్తున్నాయి. కానీ తయారీ, సేవా రంగాల్లో ఎక్కువ శ్రమ అవసరమైన, తక్కువ వేతనం ఇచ్చే ఉద్యోగాలు మాత్రం దళిత-బహుజన-ఆదివాసీ-గిరిజన వర్గాలకు పరిమితం అవుతున్నాయి. ఇది ఆధునిక కార్పొరేట్ ఆర్థిక వ్యవస్థలో కొనసాగుతున్న కులాధారిత శ్రమ విభజనకు మరో రూపం. కీలక వాటే మోడల్ అసలు స్వరూపం ప్రపంచ పెట్టుబడిదారులు తెలంగాణకు రావడంలో అసలు కారణం ఏమిటన్న ప్రశ్నకు నిజాయితీగా సమాధానం చెప్పాలి. ఇది రాష్ట్ర అభివృద్ధిపట్ల ఉన్న మమకారం కాదు. ఇక్కడ కోట్లాది నిరుద్యోగులు ఉండటం, తక్కువ వేతనంతో పనిచేయాల్సిన బలవంతపు పరిస్థితులు ఉండటం, ప్రశ్నించే శక్తి లేని శ్రమజీవులు ఎక్కువగా ఉండటమే ప్రధాన కారణం. భారత కార్మికుడికి గంటకు లభించే వేతనం పాశ్చాత్య దేశాలతో పోలిస్తే అనేక రెట్లు తక్కువ. ఈ వేతన తేడానే పెట్టుబడిదారులకు భారీ లాభాలుగా మారుతోంది. ఈ లాభాల చక్రంలో దేశీయ బ్రాహ్మణీయ అగ్రకుల కార్పొరేట్ వర్గాలకు కీలక వాటా లభిస్తోంది. అదే ఈ అభివృద్ధి మోడల్ అసలు స్వరూపం. ఈ పరిస్థితి కొత్తది కాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ప్రకటించిన విజన్ 2020 ఇదే మోడల్‌ను అనుసరించింది. భారీ పరిశ్రమలు ఎదిగాయి, ఐటీ రంగం విస్తరించింది.కానీ వ్యవసాయం సంక్షోభంలో పడింది. రైతాంగం నష్టపోయింది. చేతివృత్తులు కూలిపోయాయి. ఉపాధి కోసం వలసలు పెరిగాయి. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించిన ఉద్యమాలపై అణచివేత జరిగింది. ఈ అనుభవాలున్నప్పటికీ, అదే అభివృద్ధి మార్గాన్ని కొత్త పేరుతో పునరావృతం చేయడం ప్రజల్లో అనుమానాలను కలిగించడం సహజమే..

**అభివృద్ధికి నిర్వచనం**

అభివృద్ధి అంటే కేవలం పెట్టుబడులు కాదు. అభివృద్ధి అంటే కేవలం గ్లోబల్ ర్యాంకింగ్స్ కాదు. అభివృద్ధి అంటే ప్రజల జీవన ప్రమాణంలో నిజమైన మార్పు. కానీ విజన్ 2047లో భూమిలేని పేదలకు భూమి, గ్రామీణ ఉపాధి, వ్యవసాయం, చేతివృత్తులు, దళిత-బహుజన ఆర్థిక స్వావలంబన వంటి అంశాలకు స్పష్టమైన స్థానం కనిపించడం లేదు. ఈ విజన్ రాష్ట్రాన్ని ఒక కార్పొరేట్ మార్కెట్‌గా మార్చే దిశలో సాగుతుందే తప్ప, ఒక సామాజిక న్యాయ సమాజంగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని చూపడం లేదు. అంటే, తెలంగాణకు అవసరమైనది అగ్రకుల మూలధనానికి నిచ్చెనలు వేసే అభివృద్ధి కాదు. పీడిత కులాల ప్రజలకు జారుడు మెట్లు వేసే విధానాలు అంతకంటే కారాదు. తెలంగాణకు అవసరమైనది సామాజిక న్యాయ ప్రత్యామ్నాయ విజన్ అవసరం. అది భూమి, ఉపాధి, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, చేతివృత్తులపై దళిత-బహుజన-ఆదివాసీ-గిరిజన వర్గాలకు నిజమైన హక్కులు కల్పించాలి. ప్రైవేటు రంగంలో ఉద్యోగాల నాణ్యతను మెరుగుపరచాలి. ప్రభుత్వ విధానాలన్ని రంగాలను క్రమంగా ప్రైవేటు రంగం వైపు నెట్టుతున్నప్పుడు, ఒక మౌలిక ప్రశ్నను తప్పించుకోవడం సాధ్యం కాదు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు లేకుండా సామాజిక న్యాయం సాధ్యమా? అంటే సాధ్యం కాదనేదే సమాధానంగా వస్తుంది. విజన్ 2047లో ప్రభుత్వ రంగ ఉపాధి క్రమంగా తగ్గిపోతున్నది. విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, సేవారంగరాలన్నీ ప్రైవేటు చేతుల్లోకి వెళ్తున్నాయి. కానీ ఈ ప్రైవేటు రంగం ఎవరి కోసం తెరుచుకుంటున్నదన్నది చూస్తే అసమానత స్పష్టంగా కనిపిస్తుంది.

**సామాజిక బహిష్కరణకు ఆధునిక రూపం**

తెలుగు మీడియం నేపథ్యం కలిగిన దళిత-బహుజన-ఆదివాసీ-గిరిజన యువతను ప్రైవేటు రంగం వ్యవస్థాత్మకంగా పక్కకు నెట్టేస్తోంది. ఇంగ్లిష్ రాకపోవడాన్ని అనర్హతగా చిత్రీకరించడం, సాఫ్ట్ స్కిల్స్ లేవు,కల్చర్ ఫిట్ కాదు, లెర్నింగ్ కెపాసిటీ లేదు వంటి పదజాలంతో వారిని అవమానించడం సాధారణమైపోయింది. ఇది విద్యా లోపం కాదు, సామాజిక బహిష్కరణకు ఆధునిక రూపం. ప్రైవేటు రంగ నియామకాల్లో రిజర్వేషన్లు లేకపోవడం వల్ల, నియామక ప్రక్రియలు పూర్తిగా బ్రాహ్మణీయ అగ్రకుల పెట్టుబడిదారుల చేతుల్లోనే నిలిచిపోయాయి. భాష, విద్యా నేపథ్యం, 'మెరిట్' అనే పేరుతో వారు తమ వర్గానికే అవకాశాలు కేటాయించు కుంటున్నారు. ఫలితంగా, ప్రభుత్వ రంగం కుదించబడుతున్న కొద్దీ, పీడిత వర్గాలకు ఉన్న ఏకైక అవకాశ ద్వారం కూడా మూసుకుపోతున్నది. ఇది యాదృచ్ఛిక పరిణామం కాదు. ఇది ఒక స్పష్టమైన విధానం. ప్రజలను తెలుగు మీడియం ప్రభుత్వ పాఠశాలల్లో చదివించి, తర్వాత అదే భాషను అవమానంగా మార్చి, ప్రైవేటు ఉపాధి నుంచి తూర్పారబట్టడం-ఇది బ్రాహ్మణీయ అగ్రకుల ఆధిపత్యాన్ని కొనసాగించే ఆర్థిక వ్యూహం. ఈ నేపథ్యంలో ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు లేకుండా విజన్ 2047 మాట్లాడటం అంటే, బ్రాహ్మణీయ అగ్రకులాలకు నిచ్చెన మెట్లుగా బలపరచడం అయితే, పీడిత కులాలకు జారుడు మెట్లు మరింత సున్నితంగా చేయడమే. కనుకా విజన్ 2047లో కనీస వేతనాలు, కార్మిక హక్కులు, యూనియన్ స్వేచ్ఛకు హామీ ఇవ్వాలి. విదేశీ పెట్టుబడుల లాభాలు కొద్దిమందికి కాకుండా- రాష్ట్రంలోని అన్ని ప్రాంతలకు, కులాలకు- వర్గాలకు పంచే విధానాలు రూపొందించాలి. విజన్ 2047 నిజంగా ప్రజల విజన్ కావాలంటే, అది బ్రాహ్మణీయ అగ్రకుల ఆర్థిక ఆధిపత్యాన్ని ప్రశ్నించాలి. శ్రమకు గౌరవం, సమానత్వానికి ప్రాధాన్యం, సామాజిక న్యాయానికి కేంద్రస్థానం ఇవ్వాలి. లేకపోతే ఇది కూడా చరిత్రలో మరోసారి అగ్రకులాలకు నిచ్చెన మెట్లు, పీడిత కులాలకు జారుడు మెట్లు వేసిన అభివృద్ధి ప్రయోగంగా మాత్రమే మిగిలిపోతుంది.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# సర్పంచ్ బందెల సుజాత బాలకిషన్ అభినందించిన



**అక్షర విజేత, కోహెడ ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కోహెడ గ్రామపంచాయతీ కార్యాలయంలో, నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన బందెల సుజాత, బాలకిషన్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు శాలువాతో సన్మానం చేశారు. ఆయన మాట్లాడుతూ. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బందెల సుజాత, బాలకిషన్, కోహెడ గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, డ్రైనేజ్ సమస్య మరియు వాటర్ పైప్ లైన్ లీక్ సమస్యలు వెంటనే బాగు చేయాలని కోరారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజల ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా సమిష్టిగా పనిచేయాలని సర్పంచ్ బందెల సుజాత, బాలకిషన్.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి కోరారు.

# సైడ్ డ్రైనేజీలను శుభ్రం చేయించిన కార్పొరేటర్ చామకూరి



**అక్షర విజేత ఖమ్మం:-** 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డివిజన్ లోని సైడ్ డ్రైనేజీలను శుభ్రం చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, మాడుగుల నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చీక్షహ విజ;త గరిఢపల్లి :** గరిడేపల్లి మండలం కల్మలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993%--%94 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు వెంకటేశ్వర్లు, సురేష్ కుమార్, స ృజనతో పాటు ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు వీరబాబు గార్లను ఘనంగా సన్మానించారు. ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు పగడాల శ్రీనివాస్, బస్సా వెంకటేశ్వర్లు, నాగయ్య, ప్రవీణ్ సోమయ్య, సుధాకర్ రెడ్డి, సురేందర్, భాష్కర్, సైదులు, నట్టే జ్యోతి (ఎంఆర్వో), షప్పిడి రజిత, రాధిక మాధవి, బోల సత్యనారాయణ రెడ్డి, సరిత, కల్యాణి, పద్మజ, ధనలక్ష్మి, ఐమావతి తదితరులు, కుటుంబ సభ్యులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# తపస్ జిల్లా నూతన అధ్యక్షుడు నరసింహాకు ఘన సన్మానం



జిల్లా తపస్ అధ్యక్షులు నరసింహ ను సన్మానించిన ఉపాధ్యాయుల దృశ్యం

**అక్షర విజేత నారాయణపేట జిల్లా/ఊట్కూర్ :** మంగళవారం రోజు ఊట్కూర్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నారాయణపేట జిల్లా శాఖ నూతన అధ్యక్షులు నరసింహను ఉట్కూరు బాలురన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. సాంఘిక శాస్త్ర ఫోరం, బాలురు ఉన్నంత పాఠశాల ఉపాధ్యాయ బ ృందం ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మురళీధర్ మాట్లాడుతూ యువకుడికి జిల్లా అధ్యక్ష బాధ్యత రావడం సంతోషదాయకమని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం క ృషి చేస్తారని నమ్మకం ఉందని తెలిపారు. కార్యక్రమంలో సోషల్ పురం జిల్లా అధ్యక్షులు రవికుమార్ అనిల్ కుమార్ నారాయణ శ్రీనివాసులు మాణిక్ ప్రభు లక్ష్మారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి నర్సప్ప పద్మజా శాంత స్నేహలత, జయశ్రీ, నాగేందర్,విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు...

# సంస్కృతి స్కూల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

### గణితంలో రాణించి సమాజానికి దిక్సూచిగా నిలవాలి పాఠశాల డైరెక్టర్ శశిపాల్ రెడ్డి




**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపల్ పరిధి పామెన వార్డులోని సంస్క ృతి స్కూల్లో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల డైరెక్టర్ శశిపాల్ రెడ్డి మాట్లాడుతూ.నిత్యజీవితంలో గణిత శాస్త్రానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, విద్యార్థులు గణితంలో రాణించి సమాజానికి దిక్సూచిగా నిలవాలని సూచించారు. గణిత శాస్త్ర ప్రదర్శనతో పాటు క్విజ్, మ్యాథ్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షలు నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గణిత ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ రెహనా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో మెరుగైన పలితాలు సాధించాలని

### జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు

**అక్షర విజేత, సిద్దిపేట ప్రతినిధి:** మంగళవారం సమీకృత కార్యాలయ సముదాయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల ప్రిన్సిపల్ మరియు సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

**ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.**

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఆయా కళాశాల వారిగా గత ఏడాది మరియు ఈ ఏడాది ఇప్పటి వరకు జరిగిన పరీక్షల ఫలితాలపై సమీక్ష నిర్వహించి ఎదురైన సమస్యల గురించి ప్రిన్సిపల్ లతో ఆరా తీశారు. ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు విద్యార్థులు అన్ని సబ్జెక్ట్ పైన ఎక్కువ ఏకాగ్రత పెట్టాలని కఠిన సబ్జెక్ట్ మీద ఎక్కువ ఫోకస్ పెట్టీ చదివించాలని తెలిపారు. జనవరి, ఫిబ్రవరి నెలలో బోర్డ్ పరీక్షల వరకు 50 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చెయ్యాలని పిల్లలకు ప్రత్యేక తరగతులు పెట్టాలనీ ప్రతి ఒక్కరు ఉత్తీర్ణత కావాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థులనీ ప్రోత్సహించి చదువులో మంచి ఉత్తీర్ణత సాధిస్తే వచ్చే ఏడాదీ ఎక్కువ మొత్తంలో కళాశాలలో అడ్మిషన్లు



వస్తాయని ఆది దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆదేశించారు. ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు మీ యొక్క ధర్మం సక్రమంగా నిర్వహించాలి. విద్యార్థులకు మంచి చదువు క్రమశిక్షణ నేర్పించి వారు ఉన్నత శిఖరాలకు చేరుకునేలా తయారు చెయ్యాలని తెలిపారు. అలాగే జిల్లాలో పలు జూనియర్ కళాశాలలో మేజర్,




మైనర్ రిపేర్లు జనవరి 15 లోపు పూర్తి చెయ్యాలి. కళాశాల కావలసిన మౌలిక వసతుల కల్పించడం ప్రాధాన్యత ప్రకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీసులకు సైబర్ నేరాలు, డిజిటల్ చెల్లింపులపై ఆర్బీఐ అవగాహన సదస్సు

### ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**అక్షర విజేత, కరీంనగర్ ప్రతినిధి:** నకిలీ నోట్ల గుర్తింపు, డిజిటల్ అరెస్ట్ వంటి అంశాలపై పోలీసులకు శిక్షణ. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆర్బిఐ, ఆధ్వర్యంలో మంగళవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర హాలు నందు ఈ-బిఏటి ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అవేర్నెస్ మరియు ట్రైనింగ్, కార్యక్రమం నిర్వహించారు. డిజిటల్ చెల్లింపులు, సైబర్ మోసాలు మరియు నకిలీ నోట్ల గుర్తింపుపై పోలీసు అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నేరగాళ్లు అవలంబిస్తున్న కొత్త కొత్త పద్ధతుల పట్ల పోలీసు అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే బాధితులకు త్వరితగతిన న్యాయం చేయగలమని సూచించారు.ఈ సదస్సులో క్రింది అంశాలపై కూలంకషంగా వివరించారు.?సైబర్ మోసాలు: ఇటీవల సంచలనం సృష్టిస్తున్న డిజిటల్ అరెస్ట్, లాటరీ స్కామ్‌లు మరియు అనుమానాస్పద లింక్‌ల ద్వారా జరుగుతున్న నేరాలు.సురక్షిత లావాదేవీలు: యూపీఐ, ఎన్ఇఎఫ్ టి,ఆర్ టి జిఎస్ మరియు ఎల్ ఎంపిఎస్ వంటి సేవలను ఉపయోగిస్తున్నప్పుడు



తీసుకోవాల్సిన జాగ్రత్తలు. ముఖ్యంగా యూపీఐ పిన్ భద్రత గురించి వివరించారు.?నకిలీ నోట్ల గుర్తింపు: అసలు నోట్లకు, నకిలీ నోట్లకు ఫేక్ కరెన్సీ, మధ్య ఉండే తేడాలను ఎలా గుర్తించాలి మరియు నోట్ రీఫండ్ నియమాల గురించి అవగాహన కల్పించారు.?ఫిర్యాదుల విధానం: డిజిటల్ లావాదేవీల్లో పొరపాట్లు జరిగినప్పుడు లేదా మోసపోయినప్పుడు ఏ విధంగా ఫిర్యాదు చేయాలి, ఆర్బీఐ అంబుడ్స్‌మన్ సేవలను ఎలా పొందాలి అనే విషయాలను




వివరించారు.?నగదు రహిత లావాదేవీల వల్ల కలిగే ప్రయోజనాలు మరియు సైబర్ భద్రతా చిట్కాలను పోలీసు సిబ్బందికి ప్రాక్టికల్‌గా వివరించారు.?ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్, వెంకటరమణ, ఆర్బీఐ అధికారులు, ఆర్బీఐ ఇంటిగ్రేటెడ్ బ్యాంకింగ్ మేనేజర్ సత్యజిత్ ఘోష్, మేనేజర్ ఖాదర్ హుస్సేన్, వెంకటరమణ, కమీషనరేటుకు చెందిన ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు అండగా ఉంటూ గ్రామని అభివృద్ధి చేస్తా ఎన్ డి తండా సర్పంచ్



ఎన్ డి తండ గ్రామంలో సొంతంగా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తా

ఎన్ డి తండ గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన

ఎన్ డి తండా గ్రామ సర్పంచ్ అంగోత్ అరుణ గోపాల్ నాయక్



**అక్షర విజేత మహేశ్వరం :** గ్రామ ప్రజలకు అండగా ఉంటూ గ్రామ అభివ ృద్ధి చేయడమే లక్ష్యం అని ఎన్ డి తండా గ్రామ సర్పంచ్ అంగోత్ అరుణ గోపాల్ నాయక్ అన్నారు.ఎన్ డి తండా గ్రామ సర్పంచ్ గా అంగోత్ అరుణ గోపాల్ నాయక్ ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ గా రమావత్ సురేఖ సురేష్, వార్డు సభ్యులు గా రామావత్ రాణి భాస్కర్, రామావత్ చందర్, సామ్లా గోవింద్ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఎన్ డి తండా గ్రామ సర్పంచ్ అంగోత్ అరుణ గోపాల్ నాయక్ మాట్లాడుతూ స్థానిక ఇంచార్జి కె ఎల్ ఆర్ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. ఎన్నికల్లో నేను సొంతంగా ఇచ్చిన ఆరు గ్యారంటీ లా హామీలు గ్రామంలో క్రొత్తగా ఇంటి నిర్మాణం చేపడితే నా వంతు సహాయంగా రూ. 30,000




అందిస్తాను,ప్రతి ఆడ బిడ్డ పెళ్ళికి రూ. 25,000 కానుక అందిస్తాను,గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి రూ. 15,000 చేయూత అందిస్తాను, ఆడపిల్ల పుడితే రూ. 15,000 కానుక అందిస్తాను 2 సం,ల ఇంటి పన్ను నా స్వంత నిధులతో చెల్లిస్తాను, మన గ్రామపంచాయితి లోని రెండు తండాలకు బోనాల పండుగ సందర్భంగా ఓక్కోతండాకు రూ. 50,000 అందిస్తా అని అన్నారు. గ్రామంలో పేద ప్రజలకు సమస్య వచ్చిన అండగా ఉంటూ ఆదుకుంటానని అన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా చూసుకుంటానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున అధిక నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివ ృద్ధి చేస్తానని సర్పంచ్ అన్నారు. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి చేస్తానని అన్నారు.

# ఘనంగా జాతీయ రైతు దినోత్సవం (కిసాన్ దివస్)




**అక్షర విజేత, చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ కేంద్రం లోని శ్రీ సత్యసాయి గ్రామర్ హై స్కూల్ లో జాతీయ రైతు దినోత్సవాన్ని (కిసాన్ దివస్) ఘనంగా జరుపుకున్నారు. దేశానికి అన్న దాతల యొక్క క ృషిని వివరిస్తూ రైతుల వేష ధారణతో విద్యార్థులు అలరించారు. కార్యక్రమం లో భాగంగా ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ్ మోనీ మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక రైతు అని మరియు ప్రతి పౌరుడికి ఆహారాన్ని పండించే రైతు గొప్పదానాన్ని విద్యార్థులకు వివరించారు. అంతే కాకుండా రైతు హక్కుల పోరాట యోధుడు మరియు భారతదేశ ఐదవ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా జరుపుకునే ఈ కిసాన్ దివాస్ సందర్భంగా దేశాన్ని పోషించడానికి అవిశ్రాంతంగా క ృషి చేస్తున్న రైతులకు రుణ పడి ఉండాలి అని ఈ సందర్భంగా అరుణ్ మోని విద్యార్థులకు రైతు గొప్పదనం గురించి వివరించారు. విద్యార్థులకు సమాజంలో రైతు పాత్ర మరియు దేశవ్యాప్తంగా రైతులు చేసే అపారమైన క ృషి మరియు త్యాగాల గురించి వివరించారు.

# పి.వి. నరసింహారావుకు కి ఘన నివాళి అర్పించిన దేప భాస్కర్ రెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** భారత మాజీ ప్రధాన మంత్రి, బహుభాషా కోవిదులు, దివంగత శ్రీ పాములపర్తి వెంకట నరసింహారావు, వర్ధంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం, రామక ృష్ణా?పురం డివిజన్ పరిధిలోని అల్మాపూర్ ఎక్స్ రోడ్ వద్ద వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా అర్పించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, భారతదేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కించి, దేశ గతిని మార్చిన మహోన్నత వ్యక్తి పి.వి. నరసింహారావు అని కొనియాడారు. దక్షిణ భారతదేశం నుండి ప్రధానిగా ఎన్నికై, సంక్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని సమర్థవంతంగా నడిపిన ఆయన రాజకీయ చతురత మరువలేనిదని పేర్కొన్నారు.తెలంగాణ గడ్డపై పుట్టి దేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన పి.వి. ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, ఆయన వేసిన బాటలో నడవడం మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి , గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్, గట్ల రవీందర్,అల్మాపూర్ ని కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వంశీ, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనరాజ్ గౌడ్, తలాటి రమేష్ నేత, బొడ్డుపల్లి మహేందర్, ముప్పిడి లింగస్వామి గౌడ్ పగడాల ఎల్లయ్య, నబి, దినేష్ సింగ్, శ్రీనివాస్, చిలక రాజు సాయి జగదీష్, జంగారెడ్డి, హంస భాస్కర్, అశోక్, యూనుస్, పాండు, తదితరులు పాల్గొన్నారు.

# నడవలేని స్థితిలో అర్జిదారు

### "మానవత్వంతో స్పందించిన రాయికల్ తహసిల్దార్ నాగార్జున "



**అక్షరవిజేత, రాయికల్:** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన రొట్టె పద్మ మల్లాపూర్ మండలం దామరాజు పల్లి గ్రామానికి చెందిన కంటే చిన్న మల్లయ్య యొక్క రాయికల్ శివారులోని సొంత భూమిని కొనుగోలు చేసింది. అట్టి భూమిని రొట్టె పద్మకు రిజిస్ట్రేషన్ చేయుటకు కంటే చిన్న మల్లయ్య రాయికల్ (రిజిస్ట్రేషన్) తహసిల్దార్ కార్యాలయంలో అర్జీ పెట్టుకున్నాడు . మల్లయ్య కు పక్షవాతంతో నడవలేని స్థితి, మంచంలోనే నిస్సహంగా ఉన్నాడని



ఎమ్మార్వో నాగార్జునకు తెలిపారు. వెంటనే స్పందించి వివరాలు తెలుసుకొని, మానవత ద ృక్పథంతో రాయికల్ తహసిల్దార్ నాగార్జున ప్రత్యేక చొరవ తీసుకొని దాంరాజు పల్లి గ్రామానికి వెళ్లి వివరాలను సేకరించి కనుపాప లో గుర్తించే యంత్రం (ఐరిస్ )మరియు డిజిటల్ పద్ధతిలో ఆధార్ వాటితో ఆన్లైన్లో ద ృవీకరించి (ఈ కేవైసీ)ద్వారా మల్లయ్య సంతకాలు తీసుకొని భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసి మల్లయ్యకు పత్రాలను ఎమ్మార్వో నాగార్జున అందజేశారు. మానవత్వంతో స్పందించిన రాయికల్ తహసిల్దార్ నాగార్జున ను పలువురు అభినందించారు.

# చేపలు ఆరోగ్యానికి మంచిది కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

### చెరువులను కాలుష్యం కానివొద్దు మత్స్య సంపదను కాపాడుదాం.

### 'రావిర్యాల తటాకంలో చేప పిల్లలు వదిలిన కాంగ్రెస్ నేతలు



**అక్షర విజేత మహేశ్వరం :** గ్రామాలకు జీవనాధారమైన చెరువులను కాపాడుకుందామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు.రావిర్యాల పెద్ద చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... మాంసాహారంలో చేపలే ఎక్కువ ఆరోగ్యకరమని భోజన ప్రియులకు చెప్పారు. మత్స్య



సంపదపై ఆధారపడిన కుటుంబాలను ఆదుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి , తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం క ృషి చేస్తుందని కిచ్చెన్నగారు అన్నారు. చెరువులు, కుంటలు కలుషితం కాకుండా ప్రభుత్వంతో పాటు ప్రతీ పౌరుడు బాధ్యత తీసుకోవాలని లక్ష్మారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

### సర్పంచ్ సి హన్మంతు





**అక్షర విజేత దేవరకద్ర : -** గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ చెవిటి హనుమంతు తెలిపారు. దేవరకద్ర మండల పరిధిలోని చిన్న రాజమూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చెవిటి హనుమంతు, ఉప సర్పంచ్ భాగ్యమ్మ లను మంగళవారం గ్రామ మాజీ సర్పంచ్ భరత్ కుమార్, ప్రేమ్ కుమార్ లు శాలువాప్ప కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర రేగా సర్పంచ్ హనుమంతు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజా ప్రతినిధుల సహకారంతో గ్రామంలోని ప్రతి ఒక్కరి సహాయ సహకారాలను తీసుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని నూతన సర్పంచ్ హనుమంత్ అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరితో ప్రజలతో మమేకమై ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధికి పాటుపడతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్, నాయకులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇటిక్యాల పెద్దవాగు వద్ద అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

### 14 ట్రాక్టర్లు స్వాధీనం








**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామ శివారు పెద్దవాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 14 ట్రాక్టర్లను అధికారులు పట్టుకొని పోలీసుల అధీనంలో ఉంచారు. అక్రమ ఇసుక తవ్వకాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఈ దాడులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో రాయికల్ తహసీల్దార్ నాగార్జున, మైనింగ్ శాఖ అధికారులు, మండల రెవెన్యూ గిర్ధవార్లు ,పోలీస్ సిబ్బంది మరియు గ్రామపంచాయతీ అధికారులు సంయుక్త తనిఖీతో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్నారు. అనుమతి లేకుండా ఇసుక తవ్వకం మరియు రవాణా జరుపుతున్న ట్రాక్టర్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ప్రకృతి వనరుల సంరక్షణతో పాటు ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే అక్రమ ఇసుక రవాణాను ఏమాత్రం సహించబోమని అధికారులు స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతర నిఘా మరియు కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాలో పాల్గొనేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా ఇటువంటి అక్రమాలకు సహకరించకుండా సమాచారం అందించాలని అధికారులు కోరారు.

# మనసు.. కవిత్వం



కట్టుబాట్లను వదిలేసినప్పుడు సంతోషంగా ఉన్నా, తర్వాత సమాజం నుంచి వచ్చే విమర్శల వల్ల దుఃఖమూ కలుగుతుంది. మనసు ఒక్కోసారి ఆకాశంలో విహరిస్తున్నట్టుగా, ఒక్కోసారి దుఃఖపడుతూ, ఒక్కోసారి నిస్తేజంగానూ, నిరుత్సాహంగానూ ఉంటుంది. మన మనసు ఎలా ఉంటే, ఆ భావం ముఖంలో ప్రతిఫలిస్తూ ఉంటుంది. ఒక మనిషి చెడ్డవాడా, మంచివాడా అనే నిర్ణయం మనసును బట్టే ఉంటుంది. అందుకే, ఎందరో వాగ్గేయకారులు, గేయ రచయితలు ఎంతో అనుభవంతో, మనసును సంబోధిస్తూ రచనలు చేశారు. భారతీయ సంగీతంలో, వివిధ సాహిత్య రీతుల్లో మనసును సంబోధిస్తూ అనేక రచనలు చోటుచేసుకున్నాయి. మనసుకు ఒక రూపం అంటూ లేదు. కానీ, మన ఇంద్రియాలకు మాత్రం అధికారి మనస్సే. మనం ఏ పనిచేసినా, అది మనసుతో ముడిపడి ఉంటుంది. మనిషి పురోగతికి, తిరోగతికీ మనసే కారణం. అందుకే అది స్వేచ్ఛగా తిరగాలని, కట్టుబాట్లను వదిలేయాలని చూస్తుంది. మనసు, దాని స్వరూప స్వభావాలు, జీవితంలో ఎదురయ్యే వివిధ సందర్భాల్లో మనసు తీరుతెన్నులు ఎలా ఉంటాయో అనుభవపూర్వక రచనల సాహిత్యాలను పరిశీలించి తెలుసుకుం దాం. భారతీయ సంగీతంలో మనసును సంబోధిస్తూ వెలువడిన వివిధ రీతులైన శాస్త్రీయ, భక్తి, లలిత, జానపద, చలనచిత్ర సంగీతాలు ఎలా ఉన్నాయో, ఆయా రచనల భావం, ఆ రచనల్లో గల సాహిత్య విలువలను ఒకసారి సింహావలోకనం చేద్దాం.

### మొదటగా శాస్త్రీయ సంగీతం...

సామవేద జనితమైన శాస్త్రీయ సంగీతం హిందుస్తా నీ, కర్ణాటక సంగీత బాణీలుగా ఉన్నది. వీటిలో కర్ణాటక సంగీతం, మన దక్షిణ భారతానికి చెందిన ది. ఈ సంగీత రీతిలో మనసు మీద రచనలు ఎక్కువగా తెలుగులో తర్వాత సంస్కృతం, హిందీ, తమి ళం, కన్నడం వంటి ప్రాంతీయ భాషల్లో వచ్చాయి. 18వ శతాబ్దానికి చెందిన వాగ్గేయకారులైన త్యాగ య్య, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులు కర్ణాటక సం గీతానికి త్రిమూర్తులు. వీరికృతులు, కీర్తనలు, రచనలు, నేటి శాస్త్రీయ సంగీతం అనేంతగా సంగీత ప్రపంచాన్ని ప్రభావితం చేశాయి. ఈ ముగ్గురిలో త్యాగరాజ స్వామి రచనలు అప్పటి సామాజిక పరిస్థితులకు దగ్గరగా ఉం డటం వల్ల విశేష ఆదరణ పొందాయి. త్యాగరాజు రామభక్తుడు. వూంఛవృత్తి చేస్తూ జీవనం గడిపేవాడు. ఐహిక సుఖములను వదిలి రాముని పరబ్రహ్మగా భావించి నాదోపాసన ద్వారా తరించాడు. ఆయన కృతులలో మనసును సంబోధిస్తూ, మనసుకు వివిధ విషయాల గురించి బోధిస్తూ సాగే రచనలుఎక్కువగా ఉన్నాయి. 'మనసా ఎటులోర్తునే, నా మనవిని చేకొనవే/ దినకరకుల భూషణుని' అంటూ మనసును చెడు స్నేహాలు చేయకుండా, తరింపజేసే మార్గం తెలుపమంటూ వేడుకుంటున్నట్టుగా సాగుతుందీ పాట. 'అలాగే, ఉండేది రాముడొకడు/ ఊరక చెడిపోకే మనసా/ ధర్మాత్ముడు, సర్వసముడు క్షేమకరుడు త్యాగరాజ చిత్తహితుడు/ జగము నిండి' అనే ఈ కీర్తనలో సగుణ రూపుడైన రాముడికి, నిర్గుణమైన పరబ్రహ్మ తత్వాన్ని ఆపాదించి మనసుకు బోధించడం కనపడుతుంది. ఈ కీర్తన 28వ మేళకర్త హరి కాంభోజి రాగంలో ఉన్నది. ఈ రచనలు శాస్త్రీయ సంగీతంలో మచ్చు తునకలు.


### భక్తి సంగీతంలో..

మన భారతీయ జీవనశైలిలో దేవునిపై భక్తి చాలా ఉంటుంది. అయితే, మనిషి ఏ మార్గంలో నడవాలన్నా దానికి మనసు సహకరించాల్సిందే. చిన్నప్పటి నుంచి రామభక్తుడైన త్యాగయ్య 'మనసు స్వాధీనమైన/ ఆ ఘనునికి/ మరి మంత్రతంత్రములేల?' అన్నాడు. అంటే, మనసు సహకారం మనిషికి ఎంత ప్రధానమైనదో దీని ద్వారా తెలుస్తున్నది.

### రామదాసు కీర్తనల్లో!

తెలుగునాట భజనల్లో తప్పకుండా వినవచ్చేవి రామదాసు కీర్తనలు. కంచర్ల గోపన్న తన భక్తి రచనల ద్వారా భక్త రామదాసుగా పేరుగాంచారు. అయితే రామదాసు తన మనసుకు, కేవలం రామునిపై భక్తి, వైరాగ్యాలనే కాకుండా, సామాజిక బాధ్యతను కూడా బోధించాడు. 'శ్రీరాముల దివ్య నామ స్మరణ చేయుచున్న చాలు ఘోరమైన తపములను / కోరనేటికే మనసా భాగవతుల పాదజలము/ పైన చల్లుకొన్న చాలు భగీరథికి పోయ్యేననే భ్రాంతి ఏటికే ' అంటూ ఒక చరణంలో, మరో చరణంలో సామాజిక బాధ్యతగా 'పరుల హింస చేయకున్న /పరమ ధర్మమంతె చాలు/ పరుల రక్షింతునని/పల్క నేటికే దొరకాని పరుల ధనముల దోచక ఉండితె చాలు గురుతుగాను గోపురము, కట్టనేటికే మనసా' అంటూ ఘోరమైన తపస్సులు చేయవలసిన అవసరం లేదని,గంగానది వద్దకు వెళ్లనవసరం లేదనీ చాలా చక్కగా చెప్పారు.


# తెలుగు కవిత్వంలో ఓ వజ్రపు తునక




వాన వెలిశాక మట్టి వాసన, ఆరుద్ర పురుగుల సర్కస్ ఫీట్లు, పిచ్చుకల మట్టి స్నానాలు, వెన్నెల్లో ఆడిన ఆటలు, ఎండకాలం బావుల్లో ఈతలు ఈనాడేవి? మన చిన్నతనం మనకు చిన్నతనం కాదు. బాల్యం మళ్లీ రమ్మంటే వస్తుందా? 'అనుభూతులను పోగొట్టుకున్న గుండె ఎడారి. అనుభూతులను పదిలపరచుకున్న గుండె సతత హరితారణ్యం'. ఇటువంటి మధురమైన భావాల సుమమాల డాక్టర్ నలిమెల భాస్కర్ 'సుద్దముక్క'. ఈ పుస్తకంలో శ్రామిక జనజీవన చిత్రణం ఆర్ద్రంగా ఉంటుంది. శ్రామికుల రుణం తీర్చుకోవాలనిపించేలా చేస్తుంది. తమ బతుకులను బండలకేసి బాదుకుంటూ మన బట్టలను గట్టున ఆరేస్తారు రజకులు. మన బట్టలను పిండి వాళ్లు తోలు బొమ్మలవుతారు. వాళ్లుతికిన దుస్తులతో మనం మన లోపలి ముఖాన్నీ, మురికినీ చాటు చేసుకొని రోజూ నాగరికులమవుతాం. ఎవరి బట్టలను వారికి, తప్పిపోకుండా అందించే అమోఘమైన జ్ఞాపకశక్తి వారిది. 'సమాజ కల్మషాన్ని కడిగివేయడానికి/ కంకణధారులైన వ్యక్తులు సంస్కర్తలైనప్పుడు/ తరతరాలుగా మైలబట్టల్ని/ మల్లెపూలు ఉల్లిపొరలూ చేసేందుకు/ కటిబద్ధులైన వీళ్ళూ సంస్కర్తలే'. ఇలాంటివన్నీ ఒక ఎత్తు అయితే.. ఉపాధ్యాయుని గురించి, సుద్దముక్క గురించి రాసిన ఆరు కవితలు మరొకెత్తు. ఆ ఆరు కవితలలో ఉపాధ్యాయున్ని ప్రపంచాన అగ్రభాగాన నిలిపారు నలిమెల. అధ్యాపకునికి అక్షరాభిషేకం చేశారు. 'అతడు కాలుమోపడం తోటే అణువణువూ అక్షరమవుతుంది/ అతని మాటల రెక్కల మీద/ పిల్లలు అత్యంత సురక్షితంగా/ జ్ఞాన విహాయసంలో విహరించి వస్తారు' అని ఉపాధ్యాయుడి ఔన్నత్యాన్నీ, 'క్లాసులో ప్రవేశిస్తున్న ప్రతిసారీ/ అతని కుడిచేతికి ఆరో వేలు/ అదనంగా మొలుస్తుంది/ అది కచ్చితంగా జ్ఞానం ఘనీభవించిన తెల్లని సుద్దముక్కే' అని చాక్‌పీస్ ప్రాధాన్యాన్ని వెల్లడిస్తారు. సుద్దముక్క సూర్యగోళం నుంచి కోసుకొచ్చిన రశ్మి శకలం. చందమామ నుంచి తీసుకొచ్చిన వెన్నెలగడ్డ అన్నప్పుడు భాస్కర్ కవిత్వం తారస్థాయికి చేరుతుంది. సౌందర్యోపేతం అవుతుంది. చాక్‌పీస్ విద్యార్థులకు 'సమస్తమైన దిక్కులను నిర్దేశించగల చుక్కాని/ తరగతికి వెళ్లే ఉపాధ్యాయునికి ఊపిరి గుళిక/ ఉపన్యాసకులకు ఊతకర్ర'. భాస్కర్ దృష్టిలో ఈ భూమండలం మీద ఏకైక లోకైక దర్శనీయ స్థలం 'బడి'. 'సుద్దముక్క' తెలుగు కవిత్వంలో ఓ వజ్రపు తునక. ఇందులో అడుగడుగునా కవిత్వం, అణువణువునా నవత్వం, ప్రతివాక్యం ఆస్వాదయోగ్యం, అనుభవైకవేద్యం.

# ఏది తల్లీ గట్లుంటది నాటి సాహిత్యం

### ఏదీ ఎక్కడా కానరావేం మన దగ్గరనే కాదు



పొరుగునే అని కూడా కాదు, మొత్తం ప్రపంచవ్యాప్తంగా కూడా ఆ ఉధృతి తగ్గింది. వ్యక్తిగత వ్యవహారాలకే పరిమితమవుతున్న కవిత్వమే తప్ప సామాజిక పట్టింపు ఎక్కడా కానరాదేం. ముఖ్యంగా మహిళలు రాసే కవిత్వం ప్రేమ రాహిత్యం, వ్యక్తిగత వైఫల్యాలపై వస్తున్నాయే తప్ప సామాజిక, సామూహిక వైఫల్యాలపై ఎందుకు నిరసన కవిత్వం రావడం లేదు. ఆనాటి ఆవేశం నేడు ఎక్కడా కానరావడం లేదేం? ఆనాడు వచ్చిన ఫెమినిస్ట్ కవిత్వం నేడు ఎందుకు రావడం లేదు? ఆనాటి ఫెమినిస్టులు తమ తర్వాత తరానికి ఆ ఆయుధాలను ఇవ్వలేకపోవడమా లేక ఈనాటి కవయిత్రులు ఆ తరాన్ని అందుకోలేకపోవడమా అసలు కారణమేంటి? ఒకరిద్దరు మినహా మిగిలిన కవయిత్రులంతా తమ కవిత్వాన్ని వ్యక్తిగతానికే పరిమితం చేస్తున్నారు. ఆ రోజులతో పోలిస్తే నేడు కవిత్వ ప్రకటనలకు అనేకానేక వేదికలున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలో కవిత్వం ఏరులై పారుతున్నది. నిజానికి పత్రికలు కవిత్వానికి ఇస్తున్న స్పేస్ చాలా అంటే చాలా తగ్గిపోయింది. కొన్ని పత్రికలైతే అసలు సాహిత్యం ఓ ఆలంబన అనే విషయాన్నే వదిలేసి ఏండ్లు గడిచిపోయాయి. మిగిలిన సామాజిక మాధ్యమాల్లో కూడా సామాజిక అంశాలపై కవిత్వం రాస్తున్న వారు పెద్దగా కానరావడం లేదు. 80, 90వ దశకాల్లో మహిళలు రాసిన కవిత్వం చదివి చాలామంది ప్రేరణ పొందారు. ఆ కవిత్వాల ద్వారానే కొన్ని ఉద్యమాలు వచ్చాయంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా నీలిమేఘాలు కవిత్వ సంపుటి తీసుకొచ్చిన తుఫాను.. అలాంటి ఇలాంటి తుఫాను కాదు. అంతవరకూ వ్యక్తులుగా ఉన్న కవయిత్రులంతా ఆ నీలిమేఘాలు అనంతరం సామూహికం అయ్యారు. అందులో ఒక్కో కవితా ఒక్కో తూటాలా మహిళలను కదిలించింది. పురుషులైతే ఇలా ఉన్నామా ఇలా బతుకుతున్నామా? అని తమని తాము ప్రశ్నించుకునే పరిస్థితి వచ్చింది. అప్పటికింకా చదువు, సంధ్యల్లో గడుపుతున్న నాలాంటి వాళ్లకు నీలిమేఘాలు ఓ సంచలన, సంభ్రమాశ్చర్య కవిత్వ సంపుటి. ఆ సమయంలో ఓల్గా, విమల, జయప్రభ, ఘంటశాల నిర్మల, మందరపు హైమవతి, కొండేపూడి నిర్మల వంటి వారి కవిత్వం చదివి ఉప్పొంగిపోయిన సందర్భాలు ఎన్నో ఎన్నెన్నో. ఆ కవయిత్రుల్లో కొందరు పూర్తిగా కవిత్వానికి దూరమయ్యారు. మిగిలినవారు రాస్తున్నా ఆ నాటి వాడి, వేడి ఎందుకు తగ్గిందో? మహిళలందరూ.. 'ఎవరి బతుకులు వారివే. మనకెందుకు ఇదంతా' అనే ఓ నిర్లిప్త వాతావరణంలోకి వెళ్లిపోయారా? సామూహికంగా మారి ఓ ఉద్యమ స్థాయిలో కవిత్వాన్ని పండించినవారంతా ఇప్పుడు ఒక్కరుగానే మిగిలిపోతున్నారా? అప్పట్లో స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం లేదు. దానికి తోడు సమాజంలో ఓ చిన్నచూపు. కానీ, నేడు పరిస్థితులు కొంత మారాయి. ముఖ్యంగా దేశంలో గ్లోబలైజేషన్ కారణంగా వచ్చిన మార్పులు అన్నీ ఇన్నీ కావు. ఐటీ ప్రవేశంతో జీవితాలు మారిపోయాయి. స్త్రీలకు తాము చదివిన చదువులకు తగ్గట్టుగా ఉద్యోగాలు వచ్చాయి. ఆర్థిక స్వావలంబన పెరిగింది. పురుషుడితో సమానంగా తానూ ఎదిగాననే ఆత్మవిశ్వాసం వచ్చింది. లక్షల్లో జీతాలతో పాటు తన కోర్కెలను స్వేచ్ఛగా వెల్లడించే అవకాశాలు వచ్చాయి. దీని ప్రభావం సాహిత్యం మీద పడిందా? ఇవన్నీ ప్రశ్నలే. జీవితం సంతృప్త స్థాయికి చేరిందనుకోవాలా? అందుకే వ్యక్తిగత వ్యవహారాలకే నేటి కవయిత్రులు పరిమితమవుతున్నారని భావించాలా? ఇదంతా కావచ్చు కానీ నా మటుకు నాకు అనిపించింది ఏమిటంటే.. ఓ కేంద్రీకృత ఉద్యమం లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. అసలు ఉద్యమం అనేదే లేకుండాపోయింది. కథకుడు ఖదీర్‌బాబు చెప్పినట్టు 'కనీసం ఊళ్లు పట్టుకు ఊరేగడానికి ఉద్యమమూ లేదు' అన్నట్టుగా మారింది. అమ్మ నవలలో 'పావెల్ చేత మన ఆలోచనలన్నింటికీ కేంద్రం ఉద్యమమే కావాలి' అని మాక్సిం గోర్కీ చెప్పిస్తాడు. ఆ కేంద్ర స్థానాన్ని, ఆ ఉద్యమాన్ని ఇక్కడివారు పట్టించుకోకపోవడం వల్లనే ఇలా జరుగుతోందా? రాష్ట్రం విడిపోవడానికి ముందు తెలంగాణ సాధన కోసం అనేక మంది కవయిత్రులు ఉద్యమ కవిత్వాన్ని అద్భుతంగా రాశారు. దాని ప్రభావం కచ్చితంగా ఉద్యమంపై పడి అది మరింత బలపడింది. కవిత్వమో, పాటో, కథో, నవలో మొత్తానికి తెలంగాణ ఉద్యమానికి అనుకూలంగా, ప్రత్యేక రాష్ట్రం రావాల్సిన ఆవశ్యకతపై సాహిత్య సృజన జరిగింది. రాష్ట్రం సిద్ధించింది. చిరకాల కోరిక ఈడేరింది. ప్రాంతీయ ఉద్యమాలే ఆలంబనగా ఆ సాహిత్యం వచ్చింది. అయితే, ఆ తర్వాత అంతే ఉద్యమ, సామాజిక స్ఫూర్తిని ఇవ్వాల్సిన సాహిత్యం కూడా నిలిచిపోయిందా. ఇప్పుడూ కవయిత్రులు రాస్తున్నారు కదా అనే ప్రశ్న రావచ్చు. వస్తోంది. ఆ కాలంతో పోల్చుకుంటే చాలా తక్కువగానే రాస్తున్నారు. తాము స్పందించకపోతే ఎలా అనే కారణంగానే ఒకటి, రెండు రాస్తున్నారు. ఎక్కువగా మాత్రం కవయిత్రులు తమ వ్యక్తిగతానికే పరిమితం అవుతున్నారని అనిపిస్తున్నది. అంతకుముందు ఉమ్మడి ఏపీలో వచ్చిన అనేకానేక ఉద్యమాలకు స్ఫూర్తి ఆ నాటి సాహిత్యమే. ఆ తర్వాత వచ్చిన పరిణామాల ప్రభావం సాహిత్యంపై పడటమే ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. ఇప్పుడు రాస్తున్న కవయిత్రుల్లో చాలామంది అద్భుత కవిత్వాన్నే రాస్తున్నారు. కానీ, ఎక్కడో ఓ వెలితి వెంటాడుతోంది.

# రోజూ ఉదయం కడుపులో మంటగా ఉంటుందా అయితే ఈ చిట్కాలను పాటించండి



సాధారణంగా చాలా మంది అప్పుడప్పుడు అసిడిటీ సమస్యతో బాధపడుతుంటారు. ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కారం, మసాలాలు ఉన్న ఆహారాలను అధికంగా తినడం, వేళ తప్పించి భోజనం చేయడం, టీ, కాఫీలను అతిగా తాగడం, భోజనం ఎక్కువగా తీసుకోవడం వంటి అనేక కారణాల వల్ల అసిడిటీ వస్తుంది. దీంతో ఏం చేయాలో తోచదు. మెడికల్ షాపుకు వెళ్లి మందులను కొని తెచ్చి వేసుకుంటారు. అయితే దీర్ఘకాలంలో ఇలా చేయడం మంచిది కాదు. దీంతో పలు సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. ఇక కొందరికి రోజంతా అసిడిటీ ఉండదు. కానీ ఉదయం పూట మాత్రం అసిడిటీ ఉంటుంది. ఇలాంటి వారు కింద చెప్పిన పలు చిట్కాలను పాటించడం వల్ల అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. దీంతో ఎంతగానో రిలీఫ్ లభిస్తుంది.

### నిమ్మరసం..

అసిడిటీ సమస్యను తగ్గించడంలో నిమ్మరసం ఎంతగానో పనిచేస్తుంది. అయితే నిమ్మరసం కూడా యాసిడ్‌ను కలిగి ఉంటుంది కదా.. అని చాలా మంది అనుకుంటారు. కానీ నిజానికి నిమ్మరసాన్ని మనం తాగితే అది మన శరీరంలో చేరాక ఆమ్లత్వాన్ని కోల్పోతుంది. దీంతో మనకు మేలు జరుగుతుంది. కనుక అసిడిటీ సమస్య ఉన్నవారు నిరభ్యంతరంగా నిమ్మరసం తాగవచ్చు. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త నిమ్మరసం కలిపి తాగితే అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే అజీర్ణం కూడా తగ్గుతుంది. ఇక ఉదయాన్నే పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో కలబంద రసాన్ని సేవిస్తున్నా కూడా జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరచడంలో కలబంద ఎంతగానో పనిచేస్తుంది. కలబంద రసాన్ని సేవిస్తుంటే అసిడిటీ నుంచి తక్షణమే ఉపశమనం లభిస్తుంది. దీంతోపాటు గ్యాస్, కడుపు ఉబ్బరం కూడా తగ్గుతాయి.

### సోంపు గింజలు..

ఉదయం అసిడిటీ ఎక్కువగా ఉంటే దాన్ని తగ్గించేందుకు సోంపు గింజలు కూడా ఎంతగానో పనిచేస్తాయి. సోంపు గింజలను తీసుకుని నోట్లో వేసుకుని నమిలి తింటుంటే అసిడిటీ తగ్గుతుంది. లేదా సోంపు గింజలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుండవచ్చు. దీంతో కూడా జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇక జీర్ణ సమస్యలను తగ్గించడంలో అల్లం కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. రోజుకు రెండు సార్లు భోజనానికి ముందు అల్లం రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో సేవించాలి. అల్లం రసం కడుపులో మంటను తగ్గిస్తుంది. పొట్టను ప్రశాంతంగా ఉండేలా చూస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యాన్ని కూడా తగ్గిస్తుంది.

### చల్లని పాలు..

వేడి పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం పెరుగుతుంది. కానీ చల్లని పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం తగ్గుతుంది. దీంతో అసిడిటీ నుంచి బయట పడవచ్చు. కనుక కడుపులో మంటగా ఉన్నప్పుడు వేడి పాలను కాకుండా చల్లని పాలను తాగితే మేలు జరుగుతుంది. కడుపులో రోజంతా మంటగా ఉండేవారు కొబ్బరినీళ్లను తాగుతుండాలి. దీంతో చక్కని ఉపశమనం లభిస్తుంది. అలాగే తులసి ఆకులను నేరుగా అలాగే తింటున్నా కూడా కడుపులో మంట నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల కడుపులో మంటను తగ్గించుకోవచ్చు. జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది.

# కలబందను అసలు ఎలా తీసుకోవాలి



ఆయుర్వేద ప్రకారం కలబంద ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కలబందలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. కలబంద గుజ్జును తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. చాలా మంది ప్రస్తుతం కలబందను ఇండ్లలోనే పెంచుతున్నారు. దీంతో మనకు కలబంద ఎప్పుడు కావాలంటే అప్పుడు లభిస్తుంది. ఇక మార్కెట్‌లోనూ కలబంద జ్యూస్‌ను విక్రయిస్తున్నారు. దీన్ని కూడా మనం ఉపయోగించవచ్చు. అయితే కలబంద నిజంగా మనకు ఆరోగ్య ప్రదాయిని అనే చెప్పవచ్చు. కలబంద జ్యూస్‌ను తాగడం లేదా కలబంద గుజ్జును ఉపయోగించడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అందానికి, శిరోజాల సంరక్షణకు కూడా కలబంద ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే దీన్ని ఎలా తీసుకోవాలి అనే విషయం చాలా మందికి తెలియదు.

### ఇలా తీసుకోవాలి..

కలబంద గుజ్జు లేదా జ్యూస్‌ను నేరుగా అలాగే తీసుకోవచ్చు. అయితే కలబంద రుచి కొందరికి నచ్చకపోవచ్చు. ఇది కొందరికి చేదుగా, వగరుగా అనిపిస్తుంది. కనుక అలాంటి వారు తేనెను చేర్చి తీసుకోవచ్చు. అయితే కలబందను అలర్జీలు ఉన్నవారు తీసుకోకూడదు. కలబందను తింటే కొందరికి పడదు. దీంతో వారికి చర్మంపై దురదలు వస్తాయి. కొందరికి వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక ఈ సమస్యలు ఎదుర్కొనే వారు కలబందను తినకూడదు. కలబందలో మన శరీరానికి ఉపయోగపడే అనేక ఔషధ గుణాలతోపాటు విటమిన్లు, మినరల్స్ కూడా ఉంటాయి. అందువల్ల కలబందను రోజూ తింటే అనేక లాభాలను పొందవచ్చు.

### రోగ నిరోధక శక్తికి..

కలబందను రోజూ ఒక టీస్పూన్ మోతాదులో జెల్ తినవచ్చు. అదే జ్యూస్ అయితే రోజూ 30 ఎంఎల్ మోతాదులో తాగవచ్చు. కలబందలో విటమిన్లు ఎ, సి, ఇ, పలు రకాల బి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. కలబందలో ఉండే విటమిన్ ఎ మన శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే కంటి చూపును మెరుగు పరుస్తుంది. కలబందను రోజూ తీసుకోవడం వల్ల కంటి చూపు పెరిగి కళ్లద్దాలను తీసి పడేస్తారు. ఇక కలబందలో ఉండే విటమిన్ సి మన శరీర ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. తీవ్రమైన వ్యాధులు రాకుండా ఉంటాయి.

### శిరోజాలు, ముఖానికి..


కలబంద మన జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. కలబందను రోజూ తింటుంటే జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం తగ్గుతాయి. జీర్ణవ్యవస్థలో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. కలబంద శిరోజాలు, ముఖానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. దీంతో తయారు చేసే ఫేస్ ప్యాక్ లేదా హెయిర్ ప్యాక్‌లను ఉపయోగించడం వల్ల ముఖం కాంతివంతంగా మారడమే కాదు, శిరోజాలు ఆరోగ్యంగా కూడా ఉంటాయి. శిరోజాలు ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. కలబందలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది. ఇలా కలబంద వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## ఐఫోన్ లవర్స్‌కు గుడ్‌న్యూస్ త్వరలోనే
# ఆపిల్ నుంచి మడతబెట్టేఫోన్ వచ్చేస్తోంది



మార్కెట్‌లో ఆపిల్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉన్నది. ముఖ్యంగా ఐఫోన్లకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో మొబైల్ కంపెనీలు ఫోల్డబుల్ ఫోన్లపై దృష్టి సారిస్తున్నాయి. ఇప్పటి వరకు శామ్‌సంగ్, వన్‌ప్లస్ తదితర కంపెనీలు ఫోల్డబుల్ మొబైల్స్‌ని పరిచయం చేశాయి. ఆపిల్ మాత్రం ఫోల్డబుల్‌పై దృష్టి మాత్రం సారించలేదు. ప్రస్తుతం కంపెనీ ఫోల్డబుల్ మోడల్‌పై దృష్టి సారించినట్లు సమాచారం. అయితే, కంపెనీ అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ.. ఆపిల్ తొలి ఫోల్డబుల్ ఐఫోన్‌ని 2026 నాటికి లాంచ్ చేయనున్నదని ఓ నివేదిక తెలిపింది. ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్స్ గత కొద్దిరోజులుగా స్థిరమైన వృద్ధిని సాధించింది. ఈ రంగంలో శాంసంగ్, హువావే, మోటరోలా తదితర ప్రధాన కంపెనీలు ముందున్నాయి. శామ్‌సంగ్ జెడ్-సిరీస్‌తో మార్కెట్‌లో ముందంజలో ఉన్నది. ప్రతి కొత్త వెర్షన్‌తో డిజైన్‌తో పాటు క్వాలిటీని సైతం మెరుగుపరుస్తూ వస్తున్నది. ఆపిల్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేస్తుందన్న వార్త వినియోగదారుల్లో ఉత్సాహాన్ని పెంచింది. ఆపిల్ ఫోల్డబుల్ ఐఫోన్ మార్కెట్లో కొత్త అవకాశాలను తెరిచి, యూజర్లకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్‌ను అందించనుందని నివేదిక పేర్కొంది. ఇటీవల డీఎస్‌సీసీ (డిస్‌ప్లే సప్లై చైన్ కన్సల్టెంట్స్) నివేదిక 2019 నుంచి 2023 వరకు ప్రతి సంవత్సరం 40 వృద్ధి చెందుతున్న తర్వాత.. 2024లో మార్కెట్ కేవలం 5శాతం పెరుగుతుందని అంచనా వేస్తూ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ సవాళ్లను హైలైట్ చేసింది. 2024లో థర్డ్ క్వార్టర్‌లో ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ డిస్‌ప్లేల డిమాండ్ సంవత్సరానికి 38శాతానికి తగ్గింది. ఫ్లెక్సిబుల్ ఓఎల్‌ఈడీ డిస్‌ప్లే మిలియన్ల సార్లు ఫోల్డ్ చేసినా ఎలాంటి నష్టం లేకుండా పని చేస్తుంది. ఆపిల్ కొత్త డిజైన్.. ప్రస్తుత ఐఫోన్ పీచర్స్, కొత్త ఫోల్డింగ్ మెకానిజానికి జోడించడం ద్వారా ఓ ప్రత్యేకమైన ఎక్స్‌పీరియన్స్ అందించనున్నది. ఆపిల్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్స్ అందుబాటులోకి వస్తే మార్కెట్‌పై భారీ ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే ఇప్పటికే ఆపిల్ ఉత్పత్తులు మార్కెట్లకు భారీగా డిమాండ్ ఉన్న విషయం తెలిసిందే.

## కింగ్‌ఫిషర్ టవర్స్‌లో కోట్లు ఖరీదైన
## ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన ఇన్ఫీ నారాయణమూర్తి



ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి లగ్జరీ అపార్ట్‌మెంట్ ను కొనుగోలు చేసినట్లు తెలిసింది. బెంగళూరు లోని ప్రఖ్యాత కింగ్‌ఫిషర్ టవర్స్ లో రూ.50 కోట్లు వెచ్చించి విలాసవంతమైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసినట్లు సమాచారం. నివేదికల ప్రకారం.. నాలుగు బెడ్‌రూమ్‌ల ఈ ఫ్లాట్ 8,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో 16వ అంతస్తులో ఉంది. మొత్తం ఐదు విలాసవంతమైన కార్లను పార్క్ చేసుకోవచ్చు. ముంబైకి చెందిన ఓ వ్యాపారవేత్త నుంచి ఈ ఫ్లాట్‌ను మూర్తి కొనుగోలు చేశారు. కాగా, నాలుగేళ్ల క్రితం నారాయణమూర్తి భార్య సుధామూర్తి అదే కాంప్లెక్స్‌లోని 23వ అంతస్తులో రూ.29 కోట్లతో ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. కింగ్‌ఫిషర్ టవర్స్ బెంగళూరు నడిబొడ్డున యూబీ సిటీలో ఉంది. ఇది కింగ్ ఫిషర్ అధినేత విజయ్ మాల్యా పూర్వీకుల ఇళ్లు ఉన్న స్థలం. దాదాపు 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలాన్ని విజయ్ మాల్యా- ప్రెస్టీజ్ గ్రూప్ రెండు కలిసి అభివృద్ధి చేశాయి. 34 అంతస్తుల కింగ్‌ఫిషర్ టవర్స్‌లో మూడు బ్లాక్‌లు ఉన్నాయి. వీటిలో 81 అల్ట్రా-లగ్జరీ అపార్ట్‌మెంట్‌లు ఒక్కొక్కటి 8,000 చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ స్థలంలో ఉన్నాయి. 2010లో ప్రాజెక్ట్ మొదటిసారి ప్రారంభించబడినప్పుడు, ఫ్లాట్‌లు చదరపు అడుగులకు రూ.22,000 చొప్పున అమ్ముడయ్యాయి. ప్రస్తుతం మూర్తి చదరపు అడుగు రూ.59,500తో కొనుగోలు చేసినట్లు తెలిసింది.

## మిత్రమా డిసెంబర్ 31 వరకు
## చివరి అవకాశం లేకుంటే రూ.10 వేల పెనాల్టీ!




ఆదాయపు పన్ను దాఖలు సంబంధించి ఎప్పటికప్పుడు అప్‌డేట్స్‌ను తెలుసకోవడం చాలా ముఖ్యం. చిన్నపాటి పొరపాట్లు చేసినా పన్ను చెల్లింపుదారులు ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. జూలై 31, 2024 ఆదాయపు పన్ను దాఖలుకు చివరి తేదీ ఉండేది. ఈ తేదీని మిస్ అయిన వ్యక్తులు తప్పనిసరిగా డిసెంబర్ 31, 2024లోపు ఆలస్యమైన రిటర్న్‌ను ఫైల్ చేయాలి. దీని కోసం (2024-25 పన్ను దాఖలు) ఆలస్యంగా పన్ను దాఖలు రుసుము రూ.5,000 చెల్లించాలి. అన్నింటిలో మొదటిది. వాపసు ఆలస్యం ఏమిటి? దీనికి పెనాల్టీ ఎంత? మీరు పన్నులు వేయకపోతే ఏమి జరుగుతుందో చూద్దాం. ముందుగా వాయిదా వేసిన ఆదాయపు పన్ను అంటే ఏమిటి? పెనాల్టీ మొత్తం గురించి చూద్దాం.

### ఆలస్యమైన ఆదాయపు పన్ను...

ఆలస్యమైన ఆదాయపు పన్ను ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 139(1) కింద వర్తిస్తుంది. ఇది గడువు తేదీకి లేదా అంతకు ముందు చెల్లింపులు చేయని ఆదాయాన్ని సూచిస్తుంది. ఇది సెక్షన్ 139(4) కింద ఆలస్యమైన ఆదాయంగా పరిగణించబడుతుంది. జూలై 31, 2024 2023-2024 సంవత్సరానికి ఆదాయపు పన్ను ఆలస్యంగా దాఖలు చేయడానికి చివరి తేదీ. పన్ను చెల్లింపుదారులు ఈ సమయానికి వారి వ్యక్తిగత లేదా కార్పొరేట్ ఆదాయపు పన్ను రిటర్న్‌లను అంచనా వేసి దాఖలు చేసి ఉండాలి.

### చివరి తేదీ ఏమిటి?

ఆలస్యంగా పన్ను దాఖలు చేయడానికి డిసెంబర్ 31చివరి తేదీ. మీరు ఈ తేదీలోపు మీ పన్ను రిటర్న్‌ను ఫైల్ చేయాలి. లేకుంటే పన్ను దాఖలు చేసిన వారికి రూ.10 వేలకు పైగా జరిమానా విధిస్తారు. అంటే మీ ఆదాయం రూ.5 లక్షలు దాటితే పన్ను చెల్లించకుంటే ఈ జరిమానా విధిస్తారు. అలాగే, పన్ను చెల్లింపు ఆలస్యంగా రూ.5 లక్షల వరకు జరిమానా విధిస్తారు. ఆలస్యమైన ఆదాయపు పన్నును ఎలా ఫైల్ చేయాలి? ఆదాయపు పన్ను శాఖ పన్ను ఇ-ఫైలింగ్ వెబ్‌సైట్‌కి వెళ్లండి. మీ పాన్ నంబర్‌తో లాగిన్ కావాలి. ఐటీఆర్ ఫారమ్‌పై క్లిక్ చేయండి. తగిన ఫారమ్‌ను ఎంచుకుని, ఆదాయ సమాచారాన్ని అందించండి. మూల్యాంకన సంవత్సరాన్ని ఎంచుకోండి. ఆదాయం, ఖర్చులు, బాధ్యతలతో సహా సమాచారాన్ని అందించండి. ఆదాయపు పన్ను చెల్లించండి. బకాయి ఉన్న ఆదాయపు పన్నుపై పెనాల్టీ, వడ్డీ విధించబడుతుంది. రిటర్న్‌ని సమర్పించుపై క్లిక్ చేయండి. ఆధార్ వెరిఫికేషన్ కూడా జరుగుతుంది. అలాగే, ఆన్‌లైన్‌లో ఆదాయపు పన్ను చెల్లించేటప్పుడు నెట్ బ్యాంకింగ్ ధృవీకరణ జరుగుతుంది.

# మార్కెట్లోకి హోండా థర్డ్ జనరేషన్
# అమేజ్ రూ.7.99 లక్షల నుంచి ప్రారంభం



ప్రముఖ కార్ల తయారీ సంస్థ హోండా ఇండియా తన థర్డ్ జనరేషన్ సబ్ కంపాక్ట్ అమేజ్ కారు దేశీయ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.7.99 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమై రూ.10.89 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలుకుతుంది. ఇవీ ఇంట్రడ్యూసరీ ధరలు అని, 45 రోజుల వరకూ బుకింగ్ చేసుకునే వారికి ఈ ధరలు వర్తిస్తాయి. వీ, వీఎక్స్, జడ్ఎక్స్ వేరియంట్లలో న్యూ అమేజ్ లభిస్తుంది. న్యూ మారుతి సుజుకి డిజైర్, హ్యుండాయ్ ఔరా, టాటా టైగోర్ వంటి పాపులర్ కంపాక్ట్ సెడాన్‌లతో పోటీ పడుతుంది. సెకండ్ లెవల్ అడాస్ షూట్ తో వస్తున్న హోండా అమేజ్ అత్యంత పాపులర్ కారు. కొల్లిషన్ మిటిగేషన్ బ్రేకింగ్, ఆటో హై బీం, అడ్వాన్స్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ కీపింగ్ అసిస్ట్, రోడ్ డిపార్చర్ మిటిగేషన్ తదితర ఫీచర్లు ఉన్నాయి. ఆసక్తి గల కస్టమర్లు ఆన్‌లైన్‌లో గానీ, సమీప డీలర్ల వద్ద గానీ బుక్ చేసుకోవచ్చు. 2025 జనవరి నుంచి డెలివరీలు ప్రారంభిస్తారు. హోండా న్యూ అమేజ్ కారు 1.2 లీటర్ల, ఫోర్ సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ తదితర ఫీచర్లు ఉంటాయి. హోండా లేన్ వాచ్ కెమెరా ఉంటుంది. ఇది బ్లైండ్ స్పాట్ మానిటర్ మాదిరిగా పని చేస్తుంది.

### హోండా అమేజ్ వీ వేరియంట్ ఇలా

హోండా అమేజ్ వీ వేరియంట్ ఎంట్రీ లెవెల్ కారు. పవర్ అడ్జస్టబుల్, బాడీ కలర్డ్ ఓఆర్వీఎంస్ విత్ ఎల్ఈడీ టర్న్ ఇండికేటర్స్, 8-అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ విత్ వైర్ లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే, సెమీ డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, 7- అంగుళాల ఎంఐడీ ఉంటాయి. వాయిస్ కమాండ్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్, స్టీరింగ్ మౌంటెడ్ కంట్రోల్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, టిల్ట్ స్టీరింగ్ అడ్జస్ట్, 14 అంగుళాల స్టీల్ వీల్స్ విత్ కవర్స్, ఎల్ఈడీ ప్రాజెక్టర్ హెడ్ లైట్స్ విత్ ఎల్ఈడీ డీఆర్ఎల్స్, ఎల్ఈడీ టెయిల్ లైట్స్, షార్క్ ఫిన్ యాంటినా ఉంటాయి. హోండా అమేజ్ వీ వేరియంట్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ రూ.8 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ రూ.9.20 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది.

ఫ్యాబ్రిక్ అప్ హోల్‌స్టరీ, రేర్ ఆర్మ్ రెస్ట్ విత్ కప్ హోల్డర్స్, పెడల్ షిఫ్టర్స్ (సీవీటీ), కీ లెస్ ఎంట్రీ, ఎలక్ట్రికల్ ట్రంక్ లాక్ విత్ కీలెస్ రిలీజ్, ఆల్ ఫోర్ పవర్ విండోస్, 6 ఎయిర్ బ్యాగ్స్, ఏబీఎస్ విత్ ఈబీడీ, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ (ఈఎస్సీ), ట్రాక్షన్ కంట్రోల్, డే / నైట్ ఇన్ సైడ్ రేర్ వ్యూ మిర్రర్, 3- పాయింట్ సీట్ బెల్ట్స్, హెడ్ రీస్ట్రైంట్స్ ఫర్ ఆల్ సీట్స్, హిల్ స్టార్ట్ అసిస్ట్, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్ మౌంట్స్, రేర్ పార్కింగ్ సెన్సర్లు అండ్ కెమెరాలు ఉంటాయి.

### హోండా అమేజ్ వీఎక్స్ ఇలా

హోండా అమేజ్ మిడ్ స్పెషిఫికేసన్ వీఎక్స్ ట్రిమ్ కారు మాన్యువల్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.9.10 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.10 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. అదనంగా ఎల్ఈడీ ప్రాజెక్టర్ ఫాగ్ లాంప్స్, 15-అంగుళాల అల్లాయ్ వీల్స్, పవర్ ఫోల్డింగ్ వింగ్ మిర్రర్స్ తోపాటు సాటిన్ మెటాలిక్ గార్నిష్ ఆన్ డాష్ బోర్డ్, పుష్ స్టార్ట్ అండ్ స్టాప్ బటన్, ఆటో హెడ్ ల్యాంప్స్, వైపర్స్, రేర్ డీఫాగర్, రిమోట్ ఇంజిన్ స్టార్ట్ (సీవీటీ), ఆటో క్లైమేట్ కంట్రోల్ విత్ మ్యాక్స్ కూల్ మోడ్, రేర్ ఏసీ వెంట్స్, వైర్ లెస్ చార్జర్, కనెక్టెడ్ కార్ టెక్ విత్ అలెక్సా కంపాటిబిలిటీ, టూ అడిషనల్ ట్వీటర్లు, రేర్ వ్యూ కెమెరా, లేన్ వాచ్ కెమెరా ఉంటాయి.

### రూ.9.70 లక్షల నుంచి అమేజ్ జడ్ఎక్స్

టాప్ స్పెక్ జడ్ఎక్స్ ట్రిమ్ కారు డ్యుయల్ టోన్ 15-అంగుళాల వీల్స్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ వంటి హోండా సెన్స్ అడాస్ ఫీచర్లు, ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్ సిస్టమ్, లేన్ కీపింగ్ అసిస్ట్, ఆటో హై బీం తదితర ఫీచర్లు ఉంటాయి. రేడియంట్ రెడ్ మెటాలిక్, ఒబ్సిడియాన్ బ్లూ పెరల్, గోల్డెన్ బ్రౌన్ మెటాలిక్, మీటరాయిడ్ గ్రే మెటాలిక్, లునార్ సిల్వర్ మెటాలిక్, ప్లాటినం వైట్ పెరల్ రంగుల్లో అమేజ్ కారు లభిస్తుంది. 1.2 లీటర్ల 4-సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ విత్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్లలో లభిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 90 హెచ్పీ విద్యుత్ %-% 110 ఎన్ఎం టార్చ్ వెలువరిస్తుంది. సీవీటీ మోడల్ కారు లీటర్ పెట్రోల్ పై 19.46 కి.మీ, 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్ 18.65 కి.మీ మైలేజీ ఇస్తుంది. మూడేండ్లు స్టాండర్డ్ వారంటీతోపాటు దాన్ని అపరిమిత దూరంతోపాటు ఏడేండ్ల వరకూ పొడిగించుకునే అవకాశం ఉంటుంది. అప్ రైట్ గ్రిల్లె, ట్విన్ పాడ్ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్, సింపుల్ అండ్ నీట్ బంపర్ డిజైన్ విత్ ప్రొజెక్టర్ ఫాగ్ ల్యాంప్స్ తదితర ఫీచర్లు ఉంటాయి.

## సరికొత్త మ్యూచువల్
# ఫండ్ ఇన్వెస్ట్ చేస్తే లాభాల పంటే



ఇది ఒక ఈక్విటి ఫండ్ లాంటిది. ఇందులో కొన్ని ఫండ్స్ సమ్మేళాలను కలిగి ఉంటుంది. అందులో ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ లాభాలు పొందవచ్చు. యాక్టివ్ మమూమెంట్ ఫండ్ ప్రణాళిక. యూనియన్ మ్యూచువల్ ఫండ్ తన కొత్త ఫండ్ ఆఫర్ %-% యూనియన్ యాక్టివ్ మొమెంటం ఫండ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఊపందుకుంటున్న స్టాక్‌లలో పెట్టుబడి వ్యూహాన్ని అనుసరించి, ఫ్యాక్టర్-బేస్డ్ ఇన్వెస్టింగ్‌లోకి ప్రవేశించడాన్ని ఇది సూచిస్తుంది. మొమెంటం ఫండ్ నవంబర్ 28, 2024 నుండి సభ్యత్వాల కోసం ఓపెన్ చేయగా, ఇప్పుడు ముగియనున్నట్లు ప్రకటించింది. ఫండ్ (న్యూ ఫండ్ ఆఫర్ ) నవంబర్ 28న సబ్‌స్క్రిప్షన్‌ల కోసం ప్రారంభించగా, డిసెంబర్ 12, 2024న క్లోజ్ కానుంది. అయితే సబ్‌స్క్రిప్షన్‌లు కేటాయింపు నుండి 5 పని దినాలలోపు తిరిగి తెరవనున్నారు. యూనియన్ యాక్టివ్ మొమెంటమ్ ఫండ్ ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్. మొమెంటం థీమ్‌ను అనుసరించే స్కీమ్. ఇది మొమెంటం చూపించే స్టాక్‌లలో పెట్టుబడి పెడుతుంది. యూనియన్ యాక్టివ్ మొమెంటం ఫండ్, యాజమాన్య పరిమాణాత్మక నమూనాను అనుసరిస్తుంది. ఈ ఫండ్ పెట్టుబడిదారులకు స్టాక్‌లలో పెట్టుబడి పెట్టడానికి నియమ నిబంధనలతో అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. మొమెంటంకు సంబంధించిన వివరాలను అందిస్తుంది. అయితే ఈ పెట్టుబడులు పూర్తిగా నియమ నిబంధనలపై ఆధారపడి ఉంటాయి. ఇందులో ఇన్వెస్ట్ చేయడం, పెట్టుబడిదారులకు లాభాలు అందించడం, వారి సమస్యలను సులభతరం చేస్తుంది. అంతేకాదు పెట్టుబడులపై నిరంతరం పర్యవేక్షిస్తుందని కో-ఫండ్ మేనేజర్ గౌరవ్ చోప్రా తెలిపారు. ఇది ఒక ఈక్విటి ఫండ్ లాంటిది. ఇందులో కొన్ని ఫండ్స్ సమ్మేళాలను కలిగి ఉంటుంది. అందులో ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ లాభాలు పొందవచ్చు. యాక్టివ్ మమూమెంట్ ఫండ్ ప్రణాళిక 15 ఏళ్లుగా పలు రకాల ఫండ్స్ ఫాలో అవుతూ యూనియన్ యాక్టివ్ ఫండ్‌ను అందుబాటులోకి తీసుకువస్తోంది. ధర పెరుగుదల, స్థిరమైన లాభాలు, ఈక్విటీ మొదలైన వాటితో ట్రస్ట్ ముందుకు సాగుతోంది. అంతేకాకుండా ఈ ట్రస్ట్‌పై పెట్టుబడిదారుల నమ్మకాన్ని చేకూరుస్తోంది. ఈ ఫండ్ పెట్టుబడిదారులకు సరైన స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేయడానికి మంచి వ్యూహాలను అందిస్తుంది. అలాగే ఈ ఫండ్‌లో పెట్టుబడులపై పూర్తిగా నియమ నిబంధనలతో ఉంటాయి. సంజయ్ బెంబాల్కర్, హెడ్ ఈక్విటీ జోడించారు, "మొమెంటం పెట్టుబడిదారులు ఎలా వ్యవహరిస్తారు అనే దాని గురించి ఈక్విటీ హెడ్ సంజయ్ బెంబాల్కర్ మాట్లాడారు. ఇన్వెస్టర్లకు సరైన సమాచారం అందించడం, స్టాక్ ధరలను పెంచడం, పెట్టుబడిదారులు లాభాలు అర్జించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌లకు లోబడి ఉంటాయి. అన్ని స్కీమ్ సంబంధిత వివరాలు పూర్తిగా తెలుసుకొని ఇన్వెస్ట్ చేయడం మంచిది.

## వికారాబాద్ కుర్రోడి సత్తా రూ.2 కోట్ల
# ప్యాకేజీతో అమెజాన్‌లో కొలువు

తెలంగాణ కుర్రోడు దిగ్గజ వ్యాపార సంస్థ అమెజాన్ లో భారీ ప్యాకేజీతో కొలువు దక్కించుకున్నాడు. ఎక్కడో మారుమూల గ్రామంలో చదువుకుని అంతర్జాతీయ ప్రఖ్యాతిగాంచిన అమెజాన్ లో ఉన్నత కొలువు దక్కడంటై గ్రామస్థులతో పాటు, తల్లిదండ్రులు సైగం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. తెలంగాణ రాష్ట్రంలో మారుమూల ప్రాంతానికి చెందిన ఓ యువకుడు ఏకంగా గ్లోబల్ ఈ కామర్స్ దిగ్గజం అమెజాన్‌లో ఏడాదికి రూ.2 కోట్ల వార్షిక ప్యాకేజీతో కొలువు దక్కించుకుని అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఇప్పటికే ఆఫర్ లెటర్ కూడా అందుకున్నాడు. ఈ క్రమంలో సోమవారం నుంచి ఉద్యోగంలో చేరేందుకు సిద్ధమయ్యాడు. అతనెవరో.. ఏం చదువుకున్నాడో.. ఆ వివరాలు మీకోసం.. వికారాబాద్ జిల్లాలోని బొంరాస్‌పేట మండలం తుంకిమెట్ల గ్రామానికి చెందిన అర్బాజ్ ఖురేషీ గురించే మనం చర్చిస్తుంది. అర్బాజ్ ఖురేషీకి చిన్నప్పటి నుంచే చదువుపై మక్కువ ఎక్కువ. ఐఐటీ పట్నాలో బీటెక్‌లో సీటు దక్కించుకున్న అర్బాజ్ ఖురేషీ 2019లో ఖురేషీ కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ డిగ్రీ పూర్తి చేశాడు. బీటెక్ మూడో ఏడాదిలో ఉండగానే.. ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ మెషిన్ లెర్నింగ్ ఎక్స్‌పర్ట్ గేల్ డయాస్ వద్ద 3




నెలలు ఇంటర్న్‌షిప్ కూడా పూర్తి చేశాడు. ఆ తర్వాత బెంగళూరులోని మైక్రోసాఫ్ట్ రీసెర్చ్‌లో ఉద్యోగం రావడంతో.. అక్కడ రెండేళ్ల పాటు జాబ్ చేశాడు. అనంతరం అమెరికాకు వెళ్లి, అక్కడ యూనివర్సిటీ ఆఫ్ మసాచుసెట్స్ నుంచి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%), మెషిన్ లెర్నింగ్‌లో ఎంఎస్ పూర్తి చేశాడు. తాజాగా ప్రఖ్యాత వ్యాపార దిగ్గజం అమెజాన్ ఐటీ సంస్థలో కొలువు దక్కించుకున్నాడు. ఏకంగా రూ.2 కోట్ల వార్షిక వేతనంతో సోమవారం నుంచి విధుల్లో చేరనున్నాడు. ఖురేషీ తండ్రి యాసిన్ ఖురేషీ కూడా తెలంగాణలో ఎక్సైజ్ జాయింట్ కమిషనర్‌గా ప్రస్తుతం పని చేస్తున్నారు. అర్బాజ్ ఖురేషీకి దక్కిన అరుదైన అవకాశం పట్ల తల్లిదండ్రులతో పాటు, గ్రామస్తులు అభినందనలు తెలుపుతున్నారు.

## త్వరలో ఐపీఓకు ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా




దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ ఎల్‌జీ అనుబంధ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా త్వరలో ఐపీఓకు రానున్నది. ఇందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ'కి ముసాయిదా పత్రాలు సమర్పించింది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపంలో ఈ ఐపీఓ జరుగబోతున్నది. రూ.15,237 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళుతోంది. ఈ ఐపీఓలో ఎల్‌జీ ప్రమోటర్ సంస్థ 'ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఐఎన్సీ 10.18 కోట్ల షేర్లు విక్రయిస్తుంది. మోర్గాన్ స్టాన్లీ, యాక్సిస్ క్యాపిటల్, బోఫా సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ బుక్, జేపీ మోర్గాన్ సంస్థలు ఐపీఓ మేనేజర్లుగా వ్యవహరిస్తాయి. దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా ఐపీఓ ద్వారా రూ.27 వేల కోట్ల నిధులు సేకరించిన కొన్ని రోజులకే ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళ్లడం ఆసక్తికర పరిణామం. దేశంలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా.. వాషింగ్ మిషన్లు, టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు విక్రయిస్తున్నది.


## 25 ఏళ్లు.. రూ.85 లక్షల కోట్లు

### ఎఫ్‌డీఐలకు అడ్డాగా భారత్.. డీపీఐఐటీ




సరళీకృత ఆర్థిక విధానాలతో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ)కు భారత్ కేంద్రంగా మారుతోంది. 2000 సంవత్సరం సెప్టెంబరు నుంచి 2024 సెప్టెంబరు మధ్య కాలంలో మన దేశం 1,03,340 కోట్ల డాలర్ల (సుమారు రూ.84.5 లక్షల కోట్లు) ఎఫ్‌డీఐని ఆకర్షించింది. పారిశ్రామిక, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ (డీపీఐఐటీ) ఆదివారం ఇందుకు సంబంధించిన గణాంకాలు విడుదల చేసింది. ఈక్విటీ పెట్టుబడులు, ఆ పెట్టుబడులపై వచ్చిన ఆదాయాన్ని తిరిగి పెట్టుబడిగా పెట్టడం, ఇతర మూలధన పెట్టుబడులన్నీ ఎఫ్‌డీఐ కోవలోకి వస్తాయి. ఈ పాతికేళ్లలో మన దేశానికి వచ్చిన మొత్తం ఎఫ్‌డీఐలో 25 శాతం ఒక్క మారిషస్ నుంచే రావడం విశేషం. సింగపూర్ (24 శాతం), అమెరికా (10 శాతం), నెదర్లాండ్ (7 శాతం), జపాన్ (6 శాతం), యూకే (5 శాతం), యూఏఈ (3 శాతం) వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

# క్విక్ కామర్స్ మేలా? కీడా?





'సరుకులు కావాలి మార్కెట్‌కి ఎప్పుడు వెళ్తారు' గోపాలం భార్య పదోసారి అడిగింది. గోపాలం మాత్రం మూడు రోజుల నుంచీ 'ఇదిగో తెస్తా, అదిగో వెళ్తా' అంటూ మాట దాటేస్తున్నాడు. ఇంట్లో ఒక్కొక్కటిగా అయిపోతున్న కందిపప్పు, చక్కెర కోసం గోపాలం కొడుకు గ్లాసు పట్టుకుని పక్కింటికీ ఎదురింటికీ తిరుగుతున్నాడు. ఇలాంటి సందర్భాలన్నీ ఇప్పుడు కథల్లో చదువుకోవాల్సిందే! ఇప్పటి పరిస్థితులు వేరు. ఇంట్లో ఏం నిండుకున్నా సరే పది నిమిషాల్లోనే వాటిని అందించే సేవలు అందుబాటులోకి వచ్చేశాయి. అవి కూడా అత్యుత్తమ నాణ్యతతో, తక్కువ ధరలో! క్విక్ కామర్స్ పేరుతో విస్తరిస్తున్న ఈ సేవలు ఓ దశాబ్ద కాలం నుంచే అందుబాటులోకి వచ్చాయి. కానీ, వాటిని ప్రజలు అంతగా ఆదరించలేదు. నిరంతరం గిరాకీ లేకపోతే కానీ గిట్టుబాటు ఉండని ఆ రంగంలో చాలా కంపెనీలు తీవ్ర నష్టాలను చవిచూశాయి. కానీ, కొవిడ్ రాకతో బండ్లు ఓడలయ్యాయి. ఇంటి నుంచి కదల్లేని పరిస్థితిలో అందరూ ఆన్‌లైన్ సేవలను ఉపయోగించుకున్నారు. నట్టింట్లో సినిమాల నుంచి వంటింటి భోజనం వరకూ ఇంటి బాధ్యతలన్నీ ఆన్‌లైన్ కంపెనీలు తీసుకున్నాయి. అది కాస్తా ఇప్పుడు అలవాటుగా మారింది. కానీ, ఇది నాణేనికి ఒకవైపు మాత్రమే. ఈ క్విక్ కామర్స్ వల్ల మన జీవనశైలి ఎలా మారబోతున్నది. వీటితో అవసరమైన వస్తువులు అందుబాటులోకి రావడంసరే ఆర్థిక రంగం నుంచి సామాజిక బంధాల వరకూ వీటి ప్రభావం ఎలా ఉండబోతున్నది? వీటి దెబ్బకు కిరాణా షాపులు మూతబడిపోతాయా? ఆర్డర్ చేసిన గంట లోపలే డెలివరీ. రోజువారీ అవసరాలకు కావాల్సిన సరుకులు ఏవైనా తెప్పించుకునే సౌలభ్యం. ఇంట్లోంచి తెప్పించుకున్నా ఎక్కువ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేకపోవడం ఇదే క్విక్ కామర్స్! దీన్ని కొనుగోలు రంగంలో మూడో తరంగా భావిస్తున్నారు. మొదటి తరంలో ఎవరికి కావాల్సిన వస్తువులు వారే తెచ్చుకునేవారు. ఇంట్లో కావాల్సిన వస్తువులన్నీ దొరికేలా ఏదన్నా సూపర్ మార్కెట్‌కి వెళ్లడం%ూ% అక్కడ నచ్చినవి, కావల్సినవి తీసుకోవడం ఇది తొలి తరం కొనుగోలు. ఇక రెండో తరంలో, ఏదన్నా కంపెనీ వినియోగదారుడి దగ్గర ఆర్డర్ తీసుకుని ఒక రెండుమూడు రోజులలో తను కోరిన సరుకులను అందించేవాళ్లు. మొదటి రెండు తరాల్లోనూ వినియోగదారులను ఆకర్షించేందుకు డిస్కౌంట్లు బాగా ఉపయోగపడ్డాయి. డీమార్ట్ దగ్గర నుంచి ఫ్లిప్‌కార్ట్ వరకూ విజయవంతం అయ్యింది ఇక్కడే. ఇక మూడో తరానికి వచ్చేసరికి వేగానిదే ప్రాధాన్యం. ఇందులో దొరికే వస్తువులు, రాయితీలు తక్కువగానే ఉంటాయి కానీ ఎంత త్వరగా వస్తుందనేదే ఎంపికను ప్రభావితం చేస్తుంది. అందుకే ఈ క్విక్ కామర్స్ సంస్థలు వచ్చిన మొదట్లో వస్తువును అందించేందుకు 90 నిమిషాలు పడితే దాన్ని రానురానూ పది నిమిషాలకు తగ్గించాల్సి వచ్చింది. ఇంతకీ వీటి ప్రభావం ఏమిటి? పనిలో తీరుతెన్నులెలా ఉన్నాయి? లాభనష్టాల సంగతేంటి? చూద్దాం రండి!

### కిరాణాలకు రణమే!

'అప్పిచ్చువాడు వైద్యుడు' అన్న పదబంధం సామెతగా బలపడిపోయింది కానీ, అప్పిచ్చువాడు, వైద్యుడు, పారే నది లేని ఊరికి వెళ్లొద్దు అని సుమతీ శతకం. ఇందులో అప్పిచ్చు షావుకారు మరెవరో కాదు.. ఆ ఊరి కిరాణ కొట్టు యజమానే! కొన్ని వందల ఏళ్లుగా ఊళ్లోని కిరాణా దుకాణాలే, ఇంటి అవసరాలను ఆదుకుంటూ వస్తున్నాయి. ఊహ తెలిసినప్పటి నుంచీ అలవాటయ్యే కిరాణా, కేవలం కొట్టు మాత్రమే కాదు. తర్వాత నెలలో బిల్లు చెల్లించే క్రెడిట్ కార్డు, అవసరంలో అప్పిచ్చి ఆదుకునే ఆప్తమిత్రుడు, ఇంటిల్లిపాదీ మంచిచెడులను పరామర్శించే శ్రేయోభిలాషి. కొవిడ్ సమయంలో పెద్దపెద్ద సూపర్ మార్కెట్లు మూతపడితే ఆదుకున్నది ఆ కిరాణాలే. కానీ, అవే ఇప్పుడు అంపశయ్య మీద ఉన్నాయి. %ూ×ఙూణఖీ% సంస్థ ప్రకారం గడిచిన సంవత్సరంలో రెండు లక్షల కిరాణా దుకాణాలు మూతపడ్డాయి. వీటిలో దాదాపు సగం పెద్ద నగరాలకు చెందినవే. క్విక్ కామర్స్ అందుబాటులోకి రావడమే ఈ పరిణామానికి కారణం. వినియోగదారులు కిరాణా దుకాణాలకు వెళ్లడాన్ని సగానికి సగం తగ్గించేశారని మరో నివేదిక చెబుతోంది. సాధారణంగా దీపావళికి కొట్లన్నీ కిటకిటలాడిపోతాయి. కానీ ఈసారి మాత్రం చీకట్లు రాజ్యమేలాయి. అదే సమయంలో క్విక్ కామర్స్ సేవలు గతంతో పోలిస్తే ఏకంగా 250 శాతం ఎక్కువ అమ్మకాలను నమోదు చేశాయి.

### ఎదుగుదలకు సాక్ష్యాలు!


మన దేశంలో వచ్చిన తొలి క్విక్ కామర్స్ సంస్థలలో ఒకటిగా గ్రోఫర్స్‌ని గుర్తిస్తారు. ముందు ఆన్‌లైన్‌లో సరుకులను అందించిన గ్రోఫర్స్, తర్వాత క్విక్ కామర్స్‌గా మారింది. ముందు 90 నిమిషాల్లో డెలివరీ అనే ప్రయోగాన్ని మొదలుపెట్టారు. అదేమంత లాభసాటి కాకపోవడంతో క్రమంగా పది నిమిషాలకు సమయాన్ని తగ్గించారు. అయినా కూడా నష్టాలు తప్పలేదు. ఏటికేడు వస్తున్న నష్టాలు భరించలేక చాలామంది ఉద్యోగులను సైతం తొలగించారు. ఎన్నో ఒడుదొడుకుల మధ్య 'బ్లింకిట్' అంటూ పేరు మార్చి జొమాటోకి అమ్మారు. ఇప్పుడా సంస్థ వేగం పుంజుకుంది. ఫుడ్ డెలివరీ యాప్‌గా స్విగ్గీ గురించి పరిచయం అవసరం లేదు. 2020లో ఇన్‌స్టామార్ట్ పేరుతో క్విక్ కామర్స్ మొదలుపెట్టింది సంస్థ. కేవలం రెండు నగరాల్లో మొదలైన ఇన్‌స్టామార్ట్ సేవలు ఇప్పుడు 40కి పైగా నగరాలకు విస్తరించాయి. సరుకుల నుంచి గృహోపకరణాల వరకూ దాదాపు 20 వేల రకాల సామగ్రి అందిస్తున్నది ఇన్‌స్టామార్ట్. వస్తువులను అందించే సమయాన్ని రోజురోజుకూ మెరుగుపరుచుకుంటూ ప్రస్తుతానికి సగటు డెలివరీ సమయాన్ని 13 నిమిషాలకు తగ్గించుకుంది. కొవిడ్ సమయంలో ఇంటి దగ్గరికే సేవలను అందించాల్సిన సందర్భం బలపడింది. దీన్ని ఉపయోగించుకుని 2021లో మొదలైన జెప్టో అనూహ్యమైన వృద్ధిని సొంతం చేసుకుంటున్నది. ఈ ఆగస్టు నాటికి ఈ కంపెనీ విలువ నాలుగు వేల కోట్లకు చేరుకుంది.

### నిరుద్యోగులకు వరమా శాపమా!

పది నిమిషాల్లో వస్తువును అందించడం వినియోగదారులకు వరమే కావచ్చు. కానీ, దాన్ని అందించేవారి మీద ఎలాంటి ఒత్తిడి ఉంటుందో ఊహించుకోవచ్చు? పట్టణాల్లో రద్దీ చాలా ఎక్కువ దాన్ని తట్టుకుని పది నిమిషాల్లో డెలివరీ చేయడం అంటే ప్రతీసారీ పోరాటమే. పోనీ అందుకు అందే పారితోషికం నగరంలోని జీవనవ్యయానికి సరిపోతుందా అంటే పెట్రోలు ఖర్చులు, బండి మీద పెట్టుబడి పోను మిగిలేది అరకొరే! అందుకే క్విక్ కామర్స్ సేవలను కొంతమంది 'టెన్ మినిట్ మర్డర్'గా విమర్శిస్తారు. అటు వినియోగదారుడూ, ఇటు పెట్టుబడిదారుడూ సంతృప్తి పడుతున్న ఈ రంగంలో నష్టపోతున్నది కార్మికులే అన్నది మరికొందరి భావన. 'మన జీవితంలో చాలా వస్తువుల కోసం రెండు నుంచి ఆరు గంటల వరకూ ఎదురుచూడటంలో తప్పులేదు. వాటిని కేవలం పది నిమిషాల్లో అందించే సేవల వల్ల శ్రామికుల మీద తీవ్ర ఒత్తిడి పడుతుంది' అనే ట్వీట్ ఆమధ్య సంచలనంగా మారింది. ఆ అభిప్రాయాన్ని ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్ర సైతం బలపరిచారు. ఇలాంటి పరిస్థితులున్నాయని తెలిసినా కూడా నిరుద్యోగలకు ఇదే అవకాశం మిగులుతున్నది. చదువుకు తగిన ఉద్యోగం దొరకక, చాలారోజులు నిరుద్యోగంతో విసిగి వేసారేవారికి ఇదే ఆఖరి ఆశగా మారుతున్నది. ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గిపోవడం, చాలా ఉద్యోగాలను కృత్రిమ మేధ కబళించడం కూడా ఈ రంగం వైపు అడుగులు వేయిస్తున్నది. ఇలా ప్రత్యేకమైన పనివేళలు, వేతనం, సౌకర్యాలు లేకుండా పనిచేసే ఇలాంటి రంగాలలో ఉద్యోగులను 'గిగ్ వర్కర్స్' అంటారు. క్విక్ కామర్స్‌లో ఉండే గిగ్ వర్కర్స్‌కి మరిన్ని సమస్యలు ఉంటాయి. డెలివరీ సమయం ఎక్కువ ఉంటే వారి రేటింగ్ తగ్గుతుంది, ఒత్తిడి పెరుగుతుంది. పైగా కాలుష్యంలో తిరుగుతూ అనారోగ్యాల మధ్య ఎదురీదుతూ కూడా సంస్థల నుంచి ఎలాంటి సహకారం లభించదు. డెలివరీ చేస్తూ ప్రమాదానికి గురైనా, సమస్యలతో సెలవలు పెట్టినా సానుభూతి లభించదు సరికదా డ్యూటీ సరిగా చేయడం లేదనే చివాట్లు తప్పకపోవచ్చు. ఇక జీతానిది మరో ముఖ్యమైన సమస్య. నలభై వేల వరకూ, యాభై వేల వరకూ సంపాదించవచ్చని ఊరిస్తూ ఉద్యోగాలిచ్చే కంపెనీల్లో అందులో సగం రావడం కూడ గగనంగా మారుతున్నది. న్యూయార్క్ టైమ్స్ లాంటి పత్రికలు సైతం భారతీయ క్విక్ కామర్స్ రంగంలోని కార్మికుల కష్టాల గురించి కథనాలు రాశాయి. కానీ, వాటికి పరిష్కారాలు మాత్రం లభించే పరిస్థితులు లేవు. గిగ్ వర్కర్స్ అసంఘటిత కార్మిక రంగంలోకి వస్తారు కాబట్టి%ూ% వారికంటూ సంఘాలు కానీ, సమాజం నుంచి మద్దతు కానీ శూన్యమే.

### లెక్కలేని లాభాలు!

మనకు ఇష్టమైన సరుకు, ఇష్టమైన బ్రాండ్‌లో దొరకాలి అంటే షాపుల వెంట తిరగాలి. కానీ, క్విక్ కామర్స్‌లో కొన్ని వేల వస్తువులను మన మొబైల్ స్క్రీన్ మీదే ఎంపిక చేసుకోవచ్చు. కొవిడ్ తర్వాత వినియోగదారుల తీరు మారింది. డెలాయిట్ ఇన్‌సైట్స్ ప్రచురించిన ఓ నివేదికలో 50 శాతం మంది వినియోగదారులు ఓ రూపాయి ఎక్కువ పెట్టయినా సరే, తమ ఇళ్ల దగ్గరకే వస్తువులు తెప్పించుకోవడాన్ని ఇష్టపడుతున్నారని తేలింది. అకస్మాత్తుగా ఏదన్నా తినాలనిపిస్తుంది, లేదా ఇంటికి వచ్చిన స్నేహితుడికి బహుమతి ఇవ్వాలనిపిస్తుంది%ూ% ఒకప్పుడు ఇలాంటి వాంఛలన్నీ ఆదిలోనే అణిగిపోయేవి. క్విక్ కామర్స్ వీటిని నిజం చేస్తున్నది. రోజంతా ఉరుకుల పరుగుల మధ్య ఇప్పుడు సమయం బంగారం అయిపోయింది. ఒక్క పది నిమిషాలు దొరికితే కుటుంబ సభ్యులతోనో, సినిమా చూస్తూనో గడపాలి అనిపిస్తున్నది. వెచ్చాల కోసం సమయం వెచ్చించాల్సిన అవసరం లేకుండా పోయింది. చాలా క్విక్ కామర్స్ సేవలు తెల్లవారి నుంచి మొదలై అర్ధరాత్రి వరకూ సాగుతాయి. బయటికి వెళ్లినా దొరకని వస్తువులు కూడా ఇవి అందిస్తున్నాయి. శ్రామిక దోపిడీ గురించి ఎన్ని ఆరోపణలు ఉన్నా కాస్తోకూస్తో ఉపాధిని అందిస్తున్నాయనే వాస్తవాన్ని ఒప్పుకోవాల్సిందే. నీతి ఆయోగ్ ప్రకారం ఇలాంటి రంగాల మీద ఆధారపడుతున్న శ్రామికుల సంఖ్య నానాటికీ పెరుగుతున్నది. 2020-21లో ఆ సంఖ్య 77 లక్షలు ఉంటే, 2029-30 నాటికి రెండు కోట్లు దాటేయబోతున్నదని అంచనా! మనం ఏం ఆర్డర్ చేశాం, వాటిని ఎంత సేపటిలో తీసుకువస్తున్నారు, ఎంతవరకూ వచ్చాయి%ూ% ఇలా అనుక్షణం ట్రాకింగ్ చేసే సౌలభ్యం ఉంటుంది.




### సమస్యలకీ తొందరే!

క్విక్ కామర్స్ సేవల వల్ల కేవలం కిరాణా కొట్లు మాత్రమే కాదు%ూ% టోకు వ్యాపారస్తుల నుంచి సూపర్ మార్కెట్ల వరకూ అన్నిటికీ నష్టమే! వాటి వ్యాపారంలో గణనీయమైన నష్టాలు నమోదవుతున్నాయి. డీమార్ట్ లాంటి సంస్థలు కూడా నష్టాల బాట పట్టడం వెనుక ఈ సేవల ప్రభావమే కారణం. ఈ సంస్థలు నిలదొక్కుకోవాలంటే చాలా ఖర్చవుతుంది. పైగా పోటీ కూడా చాలా ఎక్కువగా ఉంది. ఆ నష్టాలను భరించేందుకు ఒక్కసారిగా కార్మికులను తొలగించడం, ప్రీమియం సేవల పేరుతో వినియోగదారుల మీద అదనపు భారం మోపడం, జీతభత్యాలలో కోత లాంటి పద్ధతులను పాటిస్తూ ఉంటాయి. ఒకోసారి అవి కూడా వికటించి దివాళా తీస్తాయి. లాంటి ఎన్నో సంస్థల వైఫల్యాలే ఇందుకు ఉదాహరణ. ఓ అంచనా ప్రకారం వచ్చే మూడేళ్లలో మన దేశంలో క్విక్ కామర్స్ సేవలను వినియోగించుకునేవారి సంఖ్య అయిదు కోట్లను దాటేస్తుంది. వీళ్లందరికీ వస్తువులను అందించడం అంటే కొన్ని కోట్లసార్లు డెలివరీ చేయడమే. దాని వల్ల కాలుష్యం పెరుగుతుంది. రోడ్డు ప్రమాదాలు కూడా ఎక్కువ కావచ్చు. గిగ్ వర్కర్స్ విషయానికి వస్తే సమయం సందర్భం లేకుండా ప్రతీ నిమిషం సేవకు అందుబాటులో ఉండాలి. పండుగలకు సెలవులు కాదు కదా మరింతగా సేవ చేయాలి. ఇది యజమానులకు లాభసాటే కావచ్చు! కానీ, ఆ సంస్థలోని ప్రతి అంచెలో పనిచేసేవారికి మాత్రం కష్టమే! ఇప్పటికే నేటి తరంలో ఓపిక పట్టే గుణం తగ్గిపోతున్నదనీ, దాని వల్ల అసహనం పెరిగిపోతున్నదనీ మనస్తత్వ పరిశోధనలు నిరూపిస్తున్నాయి. పెరుగుతున్న నెట్ స్పీడ్ నుంచి క్విక్ కామర్స్ వరకూ ఈ మనస్తత్వాన్ని పెంచి పోషించేవే! ఓ వస్తువు కొనాలి అనుకున్న వెంటనే అది అందుబాటులో లేకపోతే క్రమంగా దాని పట్ల ఆసక్తి తగ్గుతుంది. ఖర్చు ఆగుతుంది. అలా కాకుండా కోరుకున్న వెంటనే కొనుక్కోగలిగితే జేబుకు చిల్లు ఖాయం. ఆన్‌లైన్ షాపింగ్ మొదలైనప్పటి నుంచీ ఇది అనుభవంలో ఉన్నదే! క్విక్ కామర్స్ వల్ల ఆ నష్టం మరింతగా పెరుగుతుంది.

లాభమో, నష్టమో క్విక్ కామర్స్ సేవలు లేని జీవితాలను ఇక మీదట ఊహించలేం. కానీ, దాని పరిణామం మన జీవనశైలి మీద, సమాజం మీద ఎలా ఉంటుందన్నది మన చేతిలోనే ఉంది. అవసరానికి మాత్రమే వాటిని వాడుకోగలిగితే మన జేబు మాత్రమే కాదు, మన మీద ఆధారపడిన చిన్న దుకాణాలను కూడా కాపాడుకోగలుగుతాం. అందులో మనం ఎంతవరకు విజయం సాధించగలం అన్నది కాలమే చెబుతుంది.

### ఆసక్తికరమైన గణాంకాలు...

1 క్రిసియం అనే సంస్థ నివేదిక ప్రకారం గత రెండేళ్లలోనే క్విక్ కామర్స్ అమ్మకాలలో 280 శాతం వృద్ధి కనిపించింది. 2029 నాటికి క్విక్ కామర్స్ వ్యాపారం ఏకంగా రూ.80 వేల కోట్లకు చేరుకుంటుందని ఈ నివేదిక అంచనా.

2 స్టాటిస్టికా అనే గణాంక సంస్థ క్విక్ కామర్స్ సంస్థలు ఏటా 50 శాతం వృద్ధిని నమోదు చేస్తాయని చెబుతున్నది. ప్రస్తుతం దేశ జనాభాలో 1 శాతం కూడా ఈ సేవలను వినియోగించడం లేదనీ, రాబోయే కాలంలో 3.5 శాతం భారతీయులు వీటిని ఉపయోగించుకుంటారని లెక్కకట్టింది.

3 అనే సంస్థ సేకరించిన అభిప్రాయాలలో 80 శాతం మంది వినియోగదారులు తాము కొనుగోలులో సౌలభ్యానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. ఆ ఆశ ఫలితమే క్విక్ కామర్స్ పెరుగుదల.

4సాధారణంగా ఇలాంటి ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవడం పట్ల పెద్దలు అయిష్టత చూపిస్తారు. కానీ, ఆశ్చర్యం ఏమిటంటే క్విక్ కామర్స్‌ను వినియోగిస్తున్నవారిలో 19 శాతం మంది 60 ఏళ్లకు పైబడినవారేనట.

### డార్క్ స్టోర్స్!

ఒక ఉత్పత్తిని ఆర్డర్ చేసిన తర్వాత అంత త్వరగా దాన్ని ఎలా అందించగలుగుతున్నారు? అన్న ప్రశ్న సహజం. ఇందుకు జవాబు- డార్క్ స్టోర్స్! చిన్నపాటి రూం నుంచి సూపర్ మార్కెట్ అంత వైశాల్యం వరకూ%ూ% క్విక్ కామర్స్ అందించే సంస్థలు ఎక్కడికక్కడ సరుకును సిద్ధంగా ఉంచుకుంటాయి. షాపులను తలపించే ఈ డార్క్ స్టోర్స్‌లో వినియోగదారులకు ప్రవేశం ఉండదు. ఆన్‌లైన్‌లో సరుకుల్ని అందించడమే వీటి లక్ష్యం. మనం ఓ వస్తువును ఆర్డర్ చేయగానే ఆ సమాచారం మన సమీపంలోని డార్క్ స్టోర్‌కి చేరుతుంది. ఆ వస్తువును ఎంపిక చేయడం నుంచి ప్యాక్ చేయడం వరకూ అన్నీ సెకన్ల వ్యవధిలోనే జరిగిపోతాయి. ఆ స్టోర్ బయట వేచి ఉండే డెలివరీ బాయ్, దాన్ని తీసుకుని బయల్దేరతాడు. జెప్టో వ్యవస్థాపకుడు ఆదిత్ మాటల్లో చెప్పాలంటే 'మా సరుకుల్ని అందించేందుకు సగటు దూరం కేవలం 1.8 కిలోమీటర్లు మాత్రమే. కాబట్టి పదినిమిషాల్లో గమ్యాన్ని చేరుకోవడం కష్టమేమీ కాదు. ఈ డార్క్ స్టోర్స్ వల్ల వాటిని అద్దెకు ఇచ్చే ఇళ్ల యజమానులకు కూడా లాభమే' అంటారాయన!



### అన్ని సంస్థలదీ అదేబాట!

వినియోగదారులకు నేరుగా ఇంటికే సరుకులు అందించేందుకు ఇప్పుడు అన్ని సంస్థలూ సన్నద్ధంగా ఉండాల్సిన పరిస్థితి. మోర్, డీమార్ట్ లాంటి సూపర్ మార్కెట్లు సైతం ఇప్పుడు హోం డెలివరీ సేవలకు ప్రాముఖ్యాన్ని ఇస్తున్నాయి. బిగ్ బాస్కెట్, బ్లింకిట్, జెప్టో, ఇన్ స్టా మార్ట్ లాంటి కంపెనీల సంగతి తెలిసిందే. కానీ అసలు ఆట ఇప్పుడే మొదలుకానుంది. జియో మార్ట్ తన క్విక్ డెలివరీ సేవలను విస్తరిస్తున్నది. ఫ్లిప్ కార్ట్ కూడా ఈ రంగంలో వస్తున్నది. ఇక ఆన్‌లైన్ షాపింగ్‌లో విప్లవం తెచ్చిన అమెజాన్ 'తేజ్' పేరుతో వచ్చే ఏడాది త్వరితి సేవలను అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. వీటన్నిటి ఫలితం వినియోగదారుల మీదా, స్థానిక దుకాణాల మీదా, కార్మికుల మీదా ఎలా ఉండబోతుందన్నది ఆందోళన కలిగించే విషయం.

### అంత తేలిక కాదు...

తలపండిన సంస్థలు కూడా క్విక్ కామర్స్‌లో అడుగుపెట్టడానికి తటపటాయిస్తున్నాయి. దానికి కారణాలు లేకపోలేదు.

1 సత్వరమే వస్తువులను అందించడానికి తగినన్ని గోదాములను ఏర్పాటు చేసుకోవాలి.

2 వినియోగదారులు, డెలివరీ బాయ్స్ ఇద్దరూ తృప్తిపడేలా చేస్తూనే లాభాలను ఆర్జించగలగాలి.

3 ఏ ప్రాంతంలో ఎలాంటి సరుకులకు ఎక్కువ గిరాకీ ఉందో గమనించుకోవాలి.

4 ప్రారంభంగా వచ్చే నష్టాలను ఎలా తట్టుకోవాలి. పెట్టుబడులను ఎలా సేకరించాలి లాంటి విషయాల మీద ముందే ప్రణాళికలు ఉండాలి.

5 ఏ సరుకు ఎక్కడ ఉంది, ఎంత ఉంది, దానికెంత గిరాకీ ఉంది%ూ% లాంటి సవాలక్ష విషయాలను ఠక్కున అందించేలా సమర్థవంతమైన సాఫ్ట్‌వేర్ అందుబాటులో ఉండాలి.

# బిలియనీర్స్ ఏ భారత్



### 185 మందితో ప్రపంచ జాబితాలో మూడో స్థానం

### 2024లో 905 బిలియన్ డాలర్లకు సంపద

శ్రీమంతులు అడ్డాగా భారత్ మారిపోతున్నది. ప్రతియేటా దేశవ్యాప్తంగా బిలియనీర్లు గణనీయంగా పెరుగుతున్నారు. ప్రస్తుత సంవత్సరానికిగాను భారత్‌లో 185 మంది ఆగర్భ శ్రీమంతులు ఉన్నట్లు యూబీఎస్ తన నివేదికలో వెల్లడించింది. అంతక్రితం ఏడాదితో పోలిస్తే సంపన్నవర్గాలు 21 శాతం మంది పెరిగారని, వీరి మొత్తం సంపద 905.6 బిలియన్ డాలర్లు లేదా రూ.75.19 లక్షల కోట్ల స్థాయిలో ఉన్నదని పేర్కొంది. నికరంగా వీరి సంపద 42 శాతం ఎగబాకిందని తెలిపింది. ప్రపంచ దేశాల శ్రీమంతుల జాబితాలో భారత్ మూడో స్థానంలో ఉన్నదని వెల్లడించింది. 835 మందితో అమెరికా తొలిస్థానంలో నిలువగా, ఆ తర్వాతి స్థానంలో చైనా 427 మంది ఉన్నట్లు యూబీఎస్ తన తాజా బిలియనీర్ల నివేదికలో తెలిపింది. ప్రస్తుత సంవత్సరంలో కొత్తగా 32 మంది బిలియనీర్ల జాబితాలోకి చేరారని తెలిపింది. 2015 నుంచి శ్రీమంతుల సంఖ్య 123 శాతం చొప్పున పెరగడం విశేషం. కుటుంబ వ్యాపారాలు వారీ సంపద పెరగడానికి కీలక పాత్ర పోషించిందని, ముఖ్యంగా భారత్‌లో ఇంచుమించు అన్ని వ్యాపారాల్లో కుటుంబ బిజినెస్‌లు అధికంగా ఉన్నాయని వెల్లడించింది.

### చైనాలో తగ్గుముఖం

అగ్రగామి దేశాలైన అమెరికా, భారత్‌లో బిలియనీర్లు పెరుగుతుండగా, అదే చైనాలో మాత్రం తగ్గుముఖం పడుతున్నారు. చైనాలో కుబేరుల సంఖ్య 93 మంది తగ్గారని నివేదిక పేర్కొంది. మొత్తం సంపద 1.8 ట్రిలియన్ డాలర్ల నుంచి 1.4 ట్రిలియన్ డాలర్లకు పడిపోయింది. కానీ, అమెరికాలో బిలియనీర్ల సంపద 4.6 ట్రిలియన్ డాలర్ల నుంచి 5.8 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. మరోవైపు, 2015లో అంతర్జాతీయంగా 1,757 మంది బిలియనీర్లు ఉండగా, ప్రస్తుతం వీరి సంఖ్య 2,682కి చేరుకున్నారు. మొత్తంగా వీరి సంపద 6.3 ట్రిలియన్ డాలర్ల నుంచి 14 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. 2015 నుంచి 2020 వరకు బిలియనీర్ల సంపద 10 శాతం పెరగగా, 2020 నుంచి ఒక్క శాతానికి పరిమితమైందని తెలిపింది. గడిచిన పదేండ్లలో టెక్ బిలియనీర్లు భారీగా సంపదను సృష్టించారని, 2015లో 788.9 బిలియన్ డాలర్లుగా ఉన్న వీరి సంపద, 2024 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు, ఫిన్‌టెక్, 3డీ ప్రింటింగ్, రోబోటిక్స్ వంటి విభాగాలు దూసుకుపోవడం వీరికి కలిసొచ్చింది. అలాగే పారిశ్రామికవేత్తల సంపద కూడా 480.4 బిలియన్ డాలర్ల నుంచి 1.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకోగా, రియల్ ఎస్టేట్‌కు చెందిన కుబేరుల సంపద కూడా 534 బిలియన్ డాలర్ల నుంచి 692.3 బిలియన్ డాలర్లకు చేరింది.

### ఆర్థిక అసమానతలతో ఎఫ్ఎంసీజీకి దెబ్బ

పట్టణాల్లో ఆర్థిక అసమానతల మధ్య అంతరం అంతకంతకు పెరుగుతున్నది. ఒకవైపు మధ్యతరగతి కుటుంబాలు తగ్గిపోతుండగా, మరోవైపు సంపన్న వర్గాలు అంతకంతకు పెరుగుతున్నారని నివేదిక వెల్లడించింది. 2019తో పోలిస్తే 2024లో సంపన్న వర్గాలు 86 శాతం మంది పెరగగా, ఇదే సమయంలో దిగువ, దిగువ మధ్యతరగతి కుటుంబాలు 25 శాతం తగ్గుముఖం పట్టారు. ఈ ప్రభావంతో ఎఫ్ఎంసీజీ రంగంపై తీవ్ర స్థాయిలోప్రభావం చూపుతున్నదని కాంతార ఇండియా విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. లగ్జరీ, మధ్యతరగతి కుటుంబాల మధ్య పెరుగుతున్న అంతరంతో ఎఫ్ఎంసీజీ అమ్మకాలు భారీగా పడిపోయాయని తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారి ఆదాయం తగ్గుముఖం పడుతుండటంతో వినియోగదారులు విశ్వాసం సన్నగిల్లుతున్నదని, దీంతో పట్టణ ప్రాంతాల్లో అమ్మకాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో సేల్స్ గణనీయంగా పడిపోయాయని ఇన్‌సైట్స్, దక్షిణాసియా ఎండీ సౌమ్య మోహంతీ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణాల్లోనే అమ్మకాలు గణనీయంగా తగ్గాయని దేశీయ ఎఫ్ఎంసీజీ దిగ్గజాలైన హెచ్‌యూఎల్, బ్రిటానియా, టాటా కన్స్యూమర్ వర్గాలు ఆందోళన వ్యక్తంచేశాయి. పట్టణాల్లో సంపన్న వర్గాలు పెరిగినప్పటికీ కొనుగోళ్లు అంతంత మాత్రంగానే ఉంటున్నాయని, అదే గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయం తగ్గుముఖం పట్టినప్పటికీ గత త్రైమాసికంలో ఇక్కడ అమ్మకాలు పెరిగాయని పేర్కొన్నారు.

# సువెన్ ఫార్మా చేతికి అమెరికా సంస్థ!



రాష్ర్టానికి చెందిన సువెన్ ఫార్మాస్యూటికల్..అమెరికా కేంద్రస్థానంగా కార్యకలాపాలు అందిస్తున్న ఎన్‌జే బియో ఇండస్ట్రీలో మెజార్టీ వాటాను కొనుగోలు చేయబోతున్నది. 64.4 మిలియన్ డాలర్లతో(రూ.500 కోట్లకు పైమాటే) ప్రింజెక్షన్, ఎన్‌జే బియోలో 56 శాతం వాటాను కొనుగోలు చేస్తున్నట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. ఈ లావాదేవీ ఏడీసీ వంటి అభివృద్ధి చెందుతున్న పద్ధతుల్లో ఎండ్-టు-ఎండ్ సొల్యూషన్‌లను అందించే టెక్నాలజీకి అనుగుణంగా ఉన్నదని సువెన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ వివేక్ శర్మ తెలిపారు. ఈ ఒప్పందం ఈ నెల చివరినాటికి పూర్తికాగలదన్న విశ్వాసాన్ని వ్యక్తంచేశారు.

## మీ కష్టార్జితాన్ని వెండిలో పెట్టుబడి పెడుతున్నారా? ముందు ఈ విషయాలు తెలుసుకోండి!



ఈ ఏడాది వెండి అద్భుతమైన రాబడిని ఇచ్చి, పెట్టుబడిదారులను ఆకర్షించింది. వెండిలో పెట్టుబడి పెట్టేవారు దాని గత పనితీరును, భవిష్యత్ అవకాశాలను అర్థం చేసుకోవడం ముఖ్యం. డిజిటల్ వెండి, సిల్వర్ ETFల ద్వారా ఎలా పెట్టుబడి పెట్టాలో తెలుసుకోండి. బంగారం, వెండి మన సంప్రదాయంలోనూ, పెట్టుబడికి మంచి మార్గాలుగానూ ఉన్నాయి.

**మీ కష్టార్జితాన్ని వెండిలో పెట్టుబడి పెడుతున్నారా? ముందు ఈ విషయాలు తెలుసుకోండి!**

మీరు వెండిలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తుంటే ముందుగా ఈ విషయాలు తెలుసుకోవాలి. ఈ సంవత్సరం వెండి తన పెట్టుబడిదారులకు చాలా మంచి, ఆకర్షణీయమైన రాబడిని ఇచ్చింది. అటువంటి పరిస్థితిలో ప్రజలు ఇప్పుడు వెండిలో పెద్ద మొత్తంలో పెట్టుబడి పెడుతున్నారు. మన దేశంలో ప్రజలు బంగారం, వెండి రెండింటినీ కొనడం శుభప్రదంగా భావిస్తారు, ప్రతి పండుగ లేదా పెళ్లి సమయంలో బంగారం, వెండిని కొనుగోలు చేస్తారు. అలాగే డబ్బును పెట్టుబడి పెట్టడానికి బంగారం, వెండిని మంచి మార్గంగా భావిస్తారు.ముఖ్యంగా వెండి గురించి మాట్లాడుకుంటే.. ఈ సంవత్సరం వెండి పెట్టుబడిదారులకు చాలా మంచి రాబడిని ఇచ్చింది. అటువంటి పరిస్థితిలో ప్రజలు ఇప్పుడు వెండిలో పెద్ద ఎత్తున పెట్టుబడి పెడుతున్నారు. గత 9 నెలల్లో వెండి ఎలా అయితే అద్భుతమైన రాబడి ఇచ్చిందో.. అదే కంటిన్యూ అవుతుందా లేదా అనేది తెలుసుకోవడం ముఖ్యం. 2011లో వెండి ధర కిలోకు రూ. 50,000 ఉండేది. ఈ ధర రెట్టింపు కావడానికి దాదాపు 14 సంవత్సరాలు పట్టింది, అంటే మార్చి 2025లో వెండి ధర కిలోకు దాదాపు రూ. 1 లక్షకు చేరుకుంది. అలాంటి పరిస్థితిలో వెండి ధర మొదటిసారి రెట్టింపు కావడానికి 14 సంవత్సరాలు పట్టింది. మార్చి 2025లో వెండి ధర కిలోకు దాదాపు రూ. 1 లక్ష ఉండేది. డిసెంబర్ 2025లో వెండి ధర కిలోకు దాదాపు రూ. 2 లక్షలు పెరిగింది, అంటే వెండి ధర దాదాపు 9 నెలల్లో రెట్టింపు అయింది. మీరు 9 నెలల క్రితం వెండిలో రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే, మీ డబ్బు ఈరోజు రూ. 2 లక్షలు అయ్యేది.మీరు వెండిలో పెట్టుబడి పెట్టాలనుకుంటే, మీరు డిజిటల్ వెండి, వెండి %జుఖీ%ల ద్వారా వెండిలో పెట్టుబడి పెట్టవచ్చు. సిల్వర్ %జుఖీ% అనేది స్వచ్ఛమైన వెండిలో అంటే 99.9 శాతం స్వచ్ఛత లేదా వెండి సంబంధిత సాధనాలలో పెట్టుబడి పెట్టే ఒక రకమైన మ్యూచువల్ ఫండ్. అటువంటి పరిస్థితిలో, మీరు ఇక్కడ వెండిలో పెట్టుబడి పెట్టవచ్చు. అదే సమయంలో డిజిటల్ వెండిలో, మీరు డిజిటల్‌గా వెండిని కొనుగోలు చేసి, మీ అవసరాలకు అనుగుణంగా అమ్మవచ్చు. మీరు ఫిన్‌టెక్ యాప్‌ని ఉపయోగించి డిజిటల్ వెండిని సులభంగా కొనుగోలు చేయవచ్చు, అమ్మవచ్చు

## రూ.1 లక్ష పెట్టుబడితో రూ. 3 లక్షల సంపాదన.. ఎప్పటికీ డిమాండ్ తగ్గని వ్యాపారం!



వ్యవసాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. 100 మంది రైతులు ఈ నమూనాకు అనుసంధానించబడి, వారి వద్ద ఉన్న ఆవు పేడ నుండి వర్మీకంపోస్ట్ తయారు చేస్తే, ఈ యూనిట్‌ను సుమారు లక్ష రూపాయల ప్రారంభ పెట్టుబడితో ప్రారంభించవచ్చు. నలుగురు..

**రూ. 1 లక్ష పెట్టుబడితో రూ. 3 లక్షల సంపాదన.. ఎప్పటికీ డిమాండ్ తగ్గని వ్యాపారం!**

వ్యవసాయం, పశుపోషణలో నిమగ్నమైన రైతులు సాధారణంగా పాల ఉత్పత్తిని తమ ప్రధాన ఆదాయ వనరుగా భావిస్తారు. అయితే పాల ఉత్పత్తి వాతావరణం, జంతువు ఆరోగ్యం, దాని వయస్సుపై ఆధారపడి ఉంటుంది. కొన్నిసార్లు, పాల ఉత్పత్తి తగ్గుతుంది లేదా పూర్తిగా ఆగిపోతుంది. దీనివల్ల రైతులు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటారు. కానీ తరచుగా పనికిరానిదిగా పరిగణించే ఆవు పేడ రైతులకు లక్షలాది ఆదాయాన్ని ఆర్జిస్తుందని మీకు తెలుసా? ఈ వ్యాపారం గురించి తెలుసుకుందాం.జంతు శాస్త్రవేత్త డాక్టర్ రాంపాల్ మాట్లాడుతూ, ఆవు పేడ లభ్యత ఏడాది పొడవునా దాదాపు ఒకే విధంగా ఉంటుందని అన్నారు. ఆవు పేడను పొలాలకు నేరుగా వేయడం వల్ల నేలకు హాని కలుగుతుంది. అయితే మార్కెట్లో సేంద్రియ ఎరువుల ధర నిరంతరం పెరుగుతోంది. అటువంటి పరిస్థితిలో రైతులు ఆవు పేడ నుండి వర్మీకంపోస్ట్ తయారు చేయడం ద్వారా రెట్టింపు ప్రయోజనాలను పొందవచ్చు. దానిని వారి స్వంత వ్యవసాయానికి ఉపయోగించడం, మార్కెట్లో అమ్మడం

**వ్యాపార ఆలోచనను అర్థం చేసుకోండి:**

వ్యవసాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. 100 మంది రైతులు ఈ నమూనాకు అనుసంధానించబడి, వారి వద్ద ఉన్న ఆవు పేడ నుండి వర్మీకంపోస్ట్ తయారు చేస్తే, ఈ యూనిట్‌ను సుమారు లక్ష రూపాయల ప్రారంభ పెట్టుబడితో ప్రారంభించవచ్చు. నలుగురు నుండి ఐదుగురు కార్మికులను నియమించడం ద్వారా మొత్తం వ్యవస్థను సులభంగా నిర్వహించవచ్చు. అలాగే ఒక కార్మికుడికి 10,000 రూపాయల చొప్పున నలుగురికి 40,000 రూపాయలు శ్రమకు ఖర్చు చేయవచ్చు. 100 ఆవుల నుండి ఉత్పత్తి చేయబడిన వర్మీకంపోస్ట్ వార్షికంగా సుమారు 3 లక్షల రూపాయల టర్నోవర్‌ను ఉత్పత్తి చేస్తుంది.ఈ వ్యాపార ఆలోచన గురించి నేర్చుకుంటున్న డాక్టర్ వికాస్ కుమార్, ఎవరైనా రైతుల సమూహాన్ని ఏర్పాటు చేస్తే లేదా మోడల్ కింద పనిచేస్తే, నెలకు 250,000 నుండి 300,000 రూపాయల వరకు సంపాదించడం సాధ్యమవుతుందని వివరిస్తున్నారు. వర్మీకంపోస్ట్‌కు డిమాండ్ చాలా ఎక్కువగా ఉంది, మార్కెట్ సరఫరా దానిని తీర్చలేకపోతుంది. సేంద్రీయ వ్యవసాయం పెరుగుతున్న కొద్దీ, భవిష్యత్తులో దీనికి డిమాండ్ పెరుగుతుంది.

## పాత స్ప్లెండర్‌ను ఎలక్ట్రిక్‌గా మార్చుకోండి.. కిట్ కేవలం రూ.35,000కే.. రేంజ్ ఎంతో తెలుసా?



పాత హీరో స్ప్లెండర్ బైక్ యజమానులకు శుభవార్త! కిట్ కేవలం రూ. 35,000కే మీ బైక్‌ను ఎలక్ట్రిక్‌గా మార్చుకోవచ్చు. గోగో ఏ1 సంస్థ ఆర్టీవో ఆమోదిత కన్వర్షన్ కిట్‌ను రూపొందించింది. ఇది ఒకసారి ఛార్జ్ చేస్తే 151 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. పెట్రోల్ ఖర్చుల నుండి ఉపశమనం పొందడానికి ఇది ఆర్థికంగా, పర్యావరణపరంగా మంచి ఎంపిక. భారతదేశంలో దశాబ్దాలుగా అనేక కుటుంబాలకు హీరో స్ప్లెండర్ బైక్ నమ్మకమైన వాహనంగా ఉంది. ఇప్పుడు ఆర్టీవో ఇచ్చిన కొత్త అనుమతితో, పాత స్ప్లెండర్ బైకులను ఎలక్ట్రిక్‌గా మార్చుకునే అవకాశం వచ్చింది. గోగో ఏ1 అనే సంస్థ స్ప్లెండర్ మోడల్స్ కోసం ప్రత్యేకంగా ఎలక్ట్రిక్ కన్వర్షన్ కిట్‌ను అభివృద్ధి చేసింది. ఈ ఆర్టీవో ఆమోదిత కిట్ సహాయంతో మీ పెట్రోల్ బైక్‌ను కిట్ ధర కేవలం రూ. 35,000కే పూర్తిస్థాయి ఎలక్ట్రిక్ వాహనంగా మార్చుకోవచ్చు. అయితే మీ పాత బైక్ లో ఈ కిట్ ను అమర్చిన తర్వాత బైక్ ధర ఇంకా ఎక్కువగా ఉంటుందని గుర్తించుకోండి. ఈ ధర కేవలం కిట్ ధర మాత్రమే. ఈ కిట్ ఒక్కసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే 151 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదు. ఇది రోజువారీ ప్రయాణాలకు, ఎక్కువ దూరాలకు కూడా అనుకూలంగా ఉంటుంది కొత్త ఎలక్ట్రిక్ బైక్ కొనడానికి లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సిన అవసరం లేకుండా, తక్కువ ఖర్చుతో మీ పాత బైక్‌ను అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. ఈ మార్పిడి పెట్రోల్ ఖర్చులను తగ్గించడమే కాకుండా, పర్యావరణ కాలుష్యాన్ని కూడా తగ్గిస్తుంది. గోగో ఏ1 దేశవ్యాప్తంగా 50కి పైగా ఫ్రాంచైజీలను ఏర్పాటు చేసి ఇన్‌స్టాలేషన్, సర్వీసింగ్ వంటి సేవలను అందిస్తోంది. అయితే భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన ద్విచక్ర వాహనాల్లో హీరో స్ప్లెండర్, స్ప్లెండర్ ప్లస్ బైకులు అగ్రస్థానంలో నిలుస్తాయి. దశాబ్దాలుగా లక్షలాది కుటుంబాలకు ఇవి నమ్మకమైన ప్రయాణ సాధనాలుగా ఉన్నాయి, వాటి మన్నిక, మైలేజ్ కారణంగా ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నాయి. అయితే పెరుగుతున్న పెట్రోల్ ధరలు, ఈ పాత బైక్ యజమానులకు ఒక శుభవార్త అందింది.

## డిసెంబర్ 31 లాస్ట్ డేట్.. ఆలోపు ఈ ఒక్క పని చేయకపోతే మీరు డబ్బులు పోగొట్టుకునే ఛాన్స్..



డిసెంబర్ 31 లాస్ట్ డేట్.. ఆలోపు ఈ ఒక్క పని చేయకపోతే మీరు డబ్బులు పోగొట్టుకునే ఛాన్స్..కొత్త సంవత్సరం కొద్ది రోజుల్లో వచ్చేస్తోంది. దీంతో ఈ సంవత్సరంలో ఆర్థికంగా పూర్తి చేయాల్సిన పెండింగ్ పనులు చాలానే ఉన్నాయి. అందులో ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైలింగ్ ఒకటి. డిసెంబర్ 31లోపు మీరు దాఖలు చేయకపోతే భారీగా నష్టపోవాల్సి ఉంటుంది. పూర్తి వివరాలు..

**డిసెంబర్ 31 లాస్ట్ డేట్.. ఆలోపు ఈ ఒక్క పని చేయకపోతే మీరు డబ్బులు పోగొట్టుకునే ఛాన్స్..**

డిసెంబర్ 31 వచ్చేస్తోంది. ఇంకో వారం రోజుల్లో ఈ ఏడాది ముగియనుంది. ఏడాది ముగిసేలోపు మన ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కొన్నింటికి గడువు ముగుస్తోంది. ఈ లోపు మీరు ఆ పనులు చేయకపోతే చాలా నష్టపోవాల్సి ఉంటుంది. మీకు రావాల్సిన డబ్బులను మీరు చేతులారా పోగొట్టుకున్నవారు అవుతారు. ఈ ఏడాది ముగియడానికి ఇంకా 8 రోజులు మాత్రమే మిగిలి ఉంది. మీరు ఉద్యోగులు లేదా వ్యాపారులు అయితే ఈ ఒక్క పని తప్పనిసరిగా చేయాల్సిందే. లేకపోతే కేంద్ర ప్రభుత్వం నుంచి మీకు రావాల్సిన డబ్బులు ఎప్పటికీ రావు. అదేంటంటే.. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్.

**డిసెంబర్ 31తో గడువు ముగింపు**

ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ ఫైల్ చేయడానికి డిసెంబర్ 31 వరకు మాత్రమే గడువు ఉంది. ఆలస్య రుసుం చెల్లించి మీరు ఆ గడువులోగా ఫైల్ చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఆ తర్వాత మీరు ఫైల్ చేసినా కేంద్ర ప్రభుత్వం నుంచి వాపసు పొందలేరు. మీకు రావాల్సిన డబ్బులు ప్రభుత్వానికే వెళ్తాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రిటర్న్స్ ఇంకా ఫైల్ చేయకపోతే వెంటనే ఆ పని చేయండి. దీని వల్ల మీరు కట్టిన ట్యాక్స్ మనీ తిరిగి పొందుతారు. లేకపోతే మీకు నష్టమే.

**సెప్టెంబర్‌తో ముగిసిన గడువు**

ఎలాంటి ఛార్జీలు లేకుండా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్(%ు=%) దాఖలు చేయడానికి సెప్టెంబర్ 16 వరకు కేంద్ర ప్రభుత్వం గడువు ఇచ్చింది. ఆ తర్వాత డిసెంబర్ 31 వరకు లేట్ ఛార్జీలు చెల్లించి ఐటీఆర్ దాఖలు చేసుకోవచ్చు. ఈ గడువు తర్వాత మీరు ఇక ట్యాక్స్ అమౌంట్‌ను క్లెయిమ్ చేసుకోరు. రూ. 5 లక్షల కంటే తక్కువ ఆదాయం ఉన్నవారు రూ. వెయ్యి ఆలస్య రుసుం చెల్లించి దాఖలు చేయాలి. ఇక అంతకంటే ఎక్కువ ఇన్‌కమ్ ఉన్నవారు రూ. 5 వేలు లేట్ ఫీజు చెల్లించాలి.

**వీటిని రెడీ చేసుకోండి**

ఐటీఆర్ దాఖలు చేయడానికి ముందుగా ఫారం 16, 26%AS ఫారంలను సిద్ధం చేసుకోవాలి. ఇక బ్యాంక్ స్టేట్మెంట్స్, ఎల్ఐసీ, పీపీఎఫ్ లాంటి పెట్టుబడి ఆధారాలు, ఇంటి రెంట్, లోన్ రసీదులు, బ్యాంక్ వడ్డీ సర్టిఫికేట్స్ వంటివి రెడీగా ఉంచుకోవాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ వెబ్‌సైట్ incometax.govకి వెళ్లి ఈఫైలింగ్‌పై క్లి చేసి పాన్ వివరాలు ఇవ్వాలి. మీ ఆదాయానికి తగ్గట్లు అప్లికేషన్ ఫారంను పూర్తి చేసి సబ్మిట్ చేయాలి. రిటర్న్స్ దాఖలు చేసి 30 రోజుల్లోపే ఆధార్ ఓటీపీ, నెట్ బ్యాంకింగ్, డీ అకౌంట్ల వాటిని వెరిఫికేషన్ చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తి చేస్తేనే మీరు రిటర్న్స్ పొందగలిగే అవకాశం ఉంటుంది.

## షాకింగ్ న్యూస్.. ఒకేసారి రూ.2 వేలకుపైగా పెరిగిన బంగారం ధర.. ఇక కొనడం కష్టమే







బంగారం, వెండి ధరలు మంగళవారం భారీగా పెరిగాయి. తులం బంగారం లక్షా 40 వేల మార్క్‌కు చేరుకుంది. ఇక వెండి ధర రికార్డు స్థాయిలో పెరుగుతోంది. సోమవారం నుంచి బంగారం ధరలకు బ్రేకులు పడటం లేదు. భారీ స్థాయిలో పెరుగుతూ షాక్ ఇస్తున్నాయి.బంగారం ధరలు సోమవారం నుంచి భారీగా పెరుగుతున్నాయి. ఎవరూ ఊహించని స్థాయిలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఏకంగా వేలకు వేలు పెరుగుతూ కొనుగోలు చేసేవారికి షాక్ ఇస్తున్నాయి. సోమవారం రూ. వెయ్యి వరకు పెరిగిన గోల్డ్ రేటు.. మంగళవారం ఏకంగా రూ. 2400 పెరిగింది. తులం బంగారం రూ. లక్షా 40 వేల మార్క్‌కు చేరుకుంది.

తెలుగు రాష్ట్రాల్లో మంగళవారం గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో చూద్దాం.బంగారం ధరలు సోమవారం నుంచి భారీగా పెరుగుతున్నాయి. ఎవరూ ఊహించని స్థాయిలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఏకంగా వేలకు వేలు పెరుగుతూ కొనుగోలు చేసేవారికి షాక్ ఇస్తున్నాయి. సోమవారం రూ. వెయ్యి వరకు పెరిగిన గోల్డ్ రేటు.. మంగళవారం ఏకంగా రూ. 2400 పెరిగింది. తులం బంగారం రూ. లక్షా 40 వేల మార్క్‌కు చేరుకుంది. తెలుగు రాష్ట్రాల్లో మంగళవారం గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో చూద్దాం.

హైదరాబాద్‌లో ఇవాళ 10 గ్రాముల 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ రూ. 1,38,550గా ఉంది. నిన్న ఈ ధర రూ. 1,36,150గా ఉంది. నిన్నటితో పోలిస్తే ఏకంగా రూ. 2400 పెరిగింది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రూ. 1,27,000గా వద్ద కొనసాగుతోంది. నిన్న ఈ ధర రూ. 1,24,800గా ఉంది. నిన్నటితో పోలిస్తే ఏకంగా రూ. 2200 పెరిగింది.విజయవాడలో 24 క్యారెట్ల తులం బంగారం రూ. 1,38,550గా ఉంది. సోమవారం రూ. 1,36,150 వద్ద ఉండగా.. నిన్నటితో పోలిస్తే రూ. 2,400 పెరిగింది. 22 క్యారెట్ల గోల్డ్ రూ. 1,27,000 వద్ద కొనసాగుతోంది. ఇక విశాఖపట్నంలో కూడా ఈ ధరలే కొనసాగుతున్నాయి.

## డిసెంబర్ 31 వరకే డెడ్‌లైన్.. ఇది చేయకపోతే కొత్త ఏడాదిలో బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయలేరు..




2025వ సంవత్సరం ముగుస్తుండటంతో అందరీ నోట ఒకేమాట. కొత్త ఏడాదిని ఎలా సెలబ్రేట్ చేసుకోవాలి? అనే మాటలే వినిపిస్తున్నాయి. కానీ ప్రభుత్వాలు విధించిన డెడ్ లైన్ ప్రకారం మీరు కొన్ని పనులు చేయకపోతే కొత్త ఏడాదిలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి ఉంటుంది. అదేంటో ఇప్పుడు చూద్దాం.

**డిసెంబర్ 31 వరకే డెడ్‌లైన్.. ఇది చేయకపోతే కొత్త ఏడాదిలో బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయలేరు..**

**ఒకసారి చెక్ చేస్కోండి**

ఇండియాలో ఏ ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించాలన్నా పాన్ కార్డు అనేది అవసరం. ఇది లేకుండా మనం ఎలాంటి ఆర్థిక లావాదేవీలు చేయలేము. అంతేకాకుండా అలాంటి సేవలు కూడా పొందలేము. దేశంలో ఆర్థిక వ్యవహారాలకు పాన్ కార్డు అనేది తప్పనిసరి. బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయడం దగ్గర నుంచి జీతం అందుకునే వరకు ఇలా పాన్ కార్డు అనేది ప్రతీదానికి ఉపయోగపడుతుంది. చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు అందరికీ పాన్ కార్డు అవసరమే. ఆర్థిక విషయాలకే కూడా ఇది ప్రభుత్వ పథకాలు, ఇతర సేవలు పొందేందుకు ఓ గుర్తింపు పత్రంగా కూడా ఉపయోగపడుతుంది.పాన్ కార్డులను దుర్వినియోగం చేయకుండా ఉండేందుకు ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవడాన్ని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఇందుకోసం డిసెంబర్ 31 వరకు డెడ్ లైన్ విధించింది. ఆలోపు ఆధార్‌తో పాన్‌ను లింక్ చేసుకోనివారు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకు ఇందుకు కేంద్రం అనేకసార్లు గడువు పొడిగించింది. ఈ సారి డెడ్ లైన్ పొడిగించే అవకాశం లేదని వార్తలు వినిపిస్తున్నాయి. అప్పటికీ చేసుకోవారిపై కఠిన చర్యలకు ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్స్ రెడీ అవుతోంది. పాన్ కార్డును రద్దు చేయడం లేదా ఇనాక్టివ్ చేయడం లాంటివి చేయనుందని తెలుస్తోంది.

**బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయలేరు**

ఒకవేళ మీరు ఆధార్‌తో లింక్ చేయకపోతే పాన్ కార్డు రద్దవుతుంది. దీని వల్ల మీరు బ్యాంకింగ్ సేవలు ఉపయోగించుకోలేరు. కొత్త బ్యాంక్ అకౌంట్ తీసుకోవాలన్నా మీకు కుదరదు. డెబిట్, క్రెడిట్ కార్డులు, డీ మ్యాట్ అకౌంట్, లోన్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయడం, బీమా ప్రీమియం చెల్లింపులు వంటి సేవలు పొందలేరు,. అలాగే మీరు ఏదైనా కంపెనీలో ఉద్యోగం చేస్తుంటే జీతం పొందటంలో ఇబ్బందులు ఎదురుకావొచ్చు. ఇదే కాకుండా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ దాఖలు చేయలేరు. ఒకవేళ ముందే మీరు ఐటీఆర్ దాఖలు చేసి ఉన్నా.. ఇప్పుడు ఆ డబ్బులు పొందలేరు. రూ. 50 వేల కంటే ఎక్కువ నగదు ట్రాన్సక్షన్లు చేయలేరు. ఇక స్టాక్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టలేరు. అలాగే విదేశీ పర్యటన సమయంలో హోటళ్లు, రెస్టారెంట్లలో బిల్లు చెల్లింపులు చేయలేరు. మీ పాన్ కార్డు రద్దయితే ఒకరకంగా మీరు ఆర్థికంగా ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించలేరు.

## బంగారం ధర రూ.3 లక్షల మార్కును దాటుతుందా? అమెరికన్ ఆర్థికవేత్త షాకింగ్ కామెంట్స్!




అమెరికన్ స్టాక్ మార్కెట్‌లో ప్రముఖ సూచిక అయిన ఎస్అండ్‌పి 500 ఇండెక్స్ కూడా ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం న్యూయార్క్‌లోని కామెక్స్‌లో అంతర్జాతీయ మార్కెట్ బంగారం ధర ఔన్సుకు 4400గా ఉంది. డిసెంబర్..అమెరికన్ ఆర్థికవేత్త, అనుభవజ్ఞుడైన మార్కెట్ వ్యూహకర్త ఎడ్ యార్దేని బంగారం ధరల గురించి పెద్ద ప్రకటన చేశారు. ఈ దశాబ్దం చివరి నాటికి బంగారం ధరలు గణనీయంగా పెరుగుతాయని యార్దేని అంచనా వేశారు. సీఎన్‌బీసీ టీవీ నివేదిక ప్రకారం.. 2029 నాటికి అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు ఔన్సుకు 10,000కి చేరుకోవచ్చని యార్దేని రీసెర్చ్ అధ్యక్షుడు ఎడ్ యార్దేని అన్నారు. అమెరికన్ స్టాక్ మార్కెట్‌లో ప్రముఖ సూచిక అయిన ఎస్అండ్‌పి 500 ఇండెక్స్ కూడా ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం న్యూయార్క్‌లోని కామెక్స్‌లో అంతర్జాతీయ మార్కెట్ బంగారం ధర ఔన్సుకు 4400గా ఉంది. డిసెంబర్ 22న బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అదే 23న భారీగా పెరిగింది. ఈ పెరుగుదలకు కారణం యూఎస్ ఫెడరల్ రిజర్వ్ సమీప భవిష్యత్తులో వడ్డీ రేటును తగ్గిస్తుందనే అంచనా. బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడి ఎంపికగా పరిగణిస్తారు. డాలర్ బలహీనపడటం కూడా బంగారం ధరలు పెరగడానికి ఒక కారణమని భావిస్తారు. 2025లో బంగారం ధరలు 67 శాతం పెరిగాయి.

**బంగారం రూ.3 లక్షలకు చేరుతుందా?**

అంతర్జాతీయంగా బంగారం ధర ఔన్సుకు %వి%4410. ఈ దశాబ్దం చివరి నాటికి బంగారం ధర ఔన్సుకు 10,000కి చేరుకుంటే, బంగారం ధర 127 శాతం పెరగవచ్చు. అంటే బంగారం ధర రెండున్నర రెట్లు పెరగవచ్చు. భారత మార్కెట్‌ను పరిగణనలోకి తీసుకుంటే, %వీజఃశ%లో బంగారం రేటు రూ. 135890. 2029 నాటికి ఇది 127 శాతం పెరిగితే, రేటు రూ. 3.08 లక్షలు అవుతుంది. యార్దేని ప్రకారం.. బంగారంలో పెట్టుబడి పెట్టడం చాలా ముఖ్యం. ఎందుకంటే బంగారం ధరలు పెరిగినప్పుడల్లా బంగారం పెట్టుబడిదారులకు ఆశించిన దానికంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. యార్దేనికి స్టాక్ మార్కెట్‌కు కూడా సానుకూల అంచనా ఉంది. ఎస్అండ్‌పి 500 ఇండెక్స్ 7700కి చేరుకోవచ్చని ఆయన అంచనా వేశారు.

ఈరోజు బంగారం ధరలు:

బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. మంగళవారం వెండిపై ఏకంగా రూ. 4000 పెరిగి ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 2,23,000 వద్ద కొనసాగుతోంది. ఇక బంగారం ధర రూ. 2400 పెరిగి తులం ధర రూ. 1,38,550 వద్దకు చేరుకుంది.

# టాక్సిక్ పై అంచనాలను పెంచేసిన రుక్మిణి



**ఇదిలా ఉంటే ఈ సినిమాలో కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ఓ కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. టాక్సిక్ కోసం రుక్మిణి ఇప్పటికే పలు షెడ్యూల్స్ షూటింగ్ ను కూడా పూర్తి చేశారు.**



కన్నడ రాక్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న టాక్సిక్ మూవీ భారీ స్థాయిలో రూపొందుతున్న విషయం తెలిసిందే. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ వచ్చే ఏడాది మార్చి 19న రిలీజ్ కానుందని మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. కానీ రీసెంట్ గా ఈ సినిమా వాయిదా పడుతుందని సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షించాయి. వాయిదా వార్తలపై క్లారిటీ ఇచ్చిన టాక్సిక్ టీమ్ అయితే ఈ వార్తలను ఖండిస్తూ తమ సినిమా కచ్చితంగా మార్చి 19నే రిలీజ్ కానుందని మేకర్స్ చెప్పడంతో టాక్సిక్ రిలీజ్ విషయంలో అందరికీ క్లారిటీ వచ్చింది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ఓ కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. టాక్సిక్ కోసం రుక్మిణి ఇప్పటికే పలు షెడ్యూల్స్ షూటింగ్ ను కూడా పూర్తి చేశారు. ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజన్ లో పెట్టిన ఎన్టీఆర్..? మునుపెన్నడూ ఇండియన్ సినిమాలో చూడని రీతిలో.. టాక్సిక్ లో రుక్మిణి వసంత్ నటిస్తున్న విషయాన్ని చిత్ర యూనిట్ ఇంకా అధికారికంగా వెల్లడించనప్పటికీ రీసెంట్ గా ఈ విషయమై రుక్మిణి ఓ హింట్ ఇచ్చారు. తాజాగా ఇన్‌స్టాలో ఫ్యాన్స్ తో ఇంటరాక్ట్ అయిన రుక్మిణి టాక్సిక్ మూవీ వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ను షేర్ చేసుకోవడంతో పాటూ ఆ సినిమాను తెగ పొగిడేశారు. ఇప్పటివరకు కన్నడ, ఇండియన్ సినిమాలో చూడని విధంగా టాక్సిక్ రూపొందుతుందని, గీతూ ఈ మూవీని చాలా పకడ్బందీగా తెరకెక్కిస్తున్నారని చెప్పుకొచ్చారు. అప్పుడే క్లైమాక్స్ షూట్ ఏంటి జక్కన్న..? సినిమాలో నటించే ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేసినప్పుడు సహజంగానే సగటు చిత్రంపై అంచనాలు పెరుగుతాయి. అందులోనూ రుక్మిణి లాంటి టాలెంటెడ్ నటి ఈ విషయాన్ని చెప్పడంతో టాక్సిక్ లో ఆడియన్స్ ను అంతగా ఎట్రాక్ట్ చేసే విషయమేంటో చూడ్డానికి ఆడియన్స్ చాలా ఎగ్జైటింగ్ గా ఉన్నారు. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో నయనతార, హుమా ఖురేసి, తారా సుతారియా కీలకపాత్రల్లో నటిస్తుండగా, కెవిఎన్ ప్రొడక్షన్స్ టాక్సిక్ ను భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది.




# పెద్ది వీడియో సాంగ్: చికిరి చికిరి.. చరణ్ స్టెప్పుల కోసం మళ్ళీ మళ్ళీ చూసేలా..

**తాజాగా ఈ సినిమా నుంచి "చికిరి చికిరి" అంటూ సాగే మొదటి లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. మరి ఈ పాట ఆ అంచనాలను అందుకుందా లేదా అనే వివరాల్లోకి వెళితే..**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'పెద్ది'. ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఈ సినిమా ఆల్బమ్‌పై మొదటి నుంచి గ్రై రేంజ్ లో అంచనాలున్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి "చికిరి చికిరి" అంటూ సాగే మొదటి లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. మరి ఈ పాట ఆ అంచనాలను అందుకుందా లేదా అనే వివరాల్లోకి వెళితే.. ఈ పాటను మేకర్స్ రూరల్ బీట్స్, పాన్ వరల్డ్ వైబ్.. అంటూ ఆసక్తికరంగా ప్రమోట్ చేశారు. అంటే, పక్కా పల్లెటూరి సంగీతానికి, అంతర్జాతీయ స్థాయి ఫీల్‌ను జోడించారన్నమాట. ఈ పాట ద్వారా 'పెద్ది' ప్రపంచం ఎంత పచ్చిగా, వాస్తవికంగా ఉండబోతుందో బుచ్చిబాబు ఒక చిన్న జలక్ ఇచ్చారు. పాట వినగానే ఇది రెగ్యులర్ కమర్షియల్ బీట్ కాదని అర్థమవుతుంది. ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజన్ లో పెట్టిన ఎన్టీఆర్..? "ఆ చంద్రుల్లో ముక్క.. జారిందే దీనక్క.. నా ఒళ్ళంతా ఆడిందే తైతక్కా" అంటూ బాలాజీ రాసిన సాహిత్యం చాలా రూటెడ్‌గా, కాస్త వింతగా అనిపిస్తుంది. ఇలాంటి పక్కా జానపద స్టైల్ పాటకు మోహిత్ చౌహాన్ లాంటి సాఫ్ట్, మెలోడీ వాయిస్ ఉన్న సింగర్‌ను ఎంచుకోవడం ఏ.ఆర్. రెహమాన్ చేసిన పెద్ద ప్రయోగం. ఈ పాట వినగా వినగా నచ్చే 'స్లో పాయిజన్' తరహా ట్యూన్‌లా ఉందని మరికొందరు అంటున్నారు. ముఖ్యంగా విజువల్స్ మాత్రం ఫ్యాన్స్‌కు అసలైన ట్రీట్. రామ్ చరణ్ పూర్తి మేకోవర్‌తో, గడ్డం, పొడవాటి జుట్టుతో చాలా రఫ్ అండ్ రస్టిక్ లుక్‌లో కనిపించారు. ముఖ్యంగా జానీ మాస్టర్ కొరియోగ్రఫీకి చరణ్ వేసిన ఎనర్జిటిక్ స్టెప్స్, ఆయన బాడీ లాంగ్వేజ్ పాటను విజువల్‌గా మరో స్థాయికి తీసుకెళ్లాయి. చరణ్ డ్యాన్స్ కోసమే ఈ పాటను మళ్లీ మళ్లీ చూసేలా ఉంది. అప్పుడే క్లైమాక్స్ షూట్ ఏంటి జక్కన్న..? హీరోయిన్ జాన్వీ కపూర్ కూడా పల్లెటూరి గెటప్‌లో, లంగావోణీలో అందంగా కనిపించింది. రత్నవేలు సినిమాటోగ్రఫీ ఆ పల్లెటూరి వాతావరణాన్ని, కొండల నడుమ లొకేషన్లను అద్భుతంగా బంధించింది. రెహమాన్, మోహిత్ చౌహాన్‌లను పియానోతో చూపించిన షాట్స్ పాన్ వరల్డ్ వైబ్‌ను సూచిస్తున్నాయి. ఫైనల్ గా, 'చికిరి చికిరి' పాట.. ఆడియో పరంగా ఒక ప్రయోగం అయితే, విజువల్స్ పరంగా ముఖ్యంగా చరణ్ డ్యాన్స్ ప్రేక్షకులను వెంటనే ఆకట్టుకునేలా ఉంది. ఇక ఈ చిత్రం 2026 మార్చి 27న విడుదల కానుంది.

# ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజన్ లో పెట్టిన ఎన్టీఆర్..?



ప్రశాంత్ నీల్ తో డ్రాగన్ సినిమా చేస్తున్న ఎన్టీఆర్ ఆ సినిమా విషయంలో పర్ఫెక్ట్ ప్లానింగ్ తో వస్తున్నాడని తెలుస్తుంది. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. సినిమాకు డ్రాగన్ అనే టైటిల్ దాదాపు కన్ఫర్మ్ అయినట్టే అయితే మేకర్స్ నుంచి అఫీషియల్ అప్డేట్ రావాలి. ఇక ఈ సినిమాలో రుక్మిణి వసంత్ నటించడం సినిమాకు మరో హైలెట్ అయ్యేలా ఉంది. ఈమధ్య సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా సరే రుక్మిణి హడావిడి కనిపిస్తుంది. కాంతారా చాప్టర్ 1 లో ఆమె లుక్స్ అదిరిపోయాయి. అందుకే డ్రాగన్ కి అమ్మడు కలిసి వచ్చే అంశం అయ్యేలా ఉంది. అప్పుడే క్లైమాక్స్ షూట్ ఏంటి జక్కన్న..? ఎన్టీఆర్ ఈ రెండు పార్ట్ లను ఒకేసారి.. ఇక డ్రాగన్ సినిమాను రెండు భాగాలుగా చేస్తారనే టాక్ ఉంది. ఎన్టీఆర్ ఈ రెండు పార్ట్ లను ఒకేసారి ఫినిష్ చేసే ప్లానింగ్ లో ఉన్నారట. ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ ఈ ఇద్దరు చాలా పెద్ద స్కెచ్ తోనే వస్తున్నారట. డ్రాగన్ రెండు భాగాలు చాలా తక్కువ టైంలోనే రిలీజ్ చేసేలా చూస్తున్నారట. ఐతే డ్రాగన్ 2 కోసం తొందరపడుతున్న తారక్ దేవర 2 ని మర్చిపోయాడా ఏంటంటూ సోషల్ మీడియాలో చర్చిస్తున్నారు. కొరటాల శివ డైరెక్షన్ లో దేవర 1 అనుకున్న రేంజ్ సక్సెస్ కాకపోయినా ఓకే అనిపించుకుంది. ఐతే ఇప్పుడు డ్రాగన్ 2 అంటున్నారు.. మరి దేవర 2 పరిస్థితి ఏంటంటూ ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్నారు. ఐతే డ్రాగన్ మొదటి రెండు పార్ట్ లకు సంబందించి ఒకేసారి పని పూర్తి చేస్తున్నాడట ఎన్టీఆర్. కేవలం పార్ట్ 1 రిలీజై సూపర్ హిట్ అయితే అదే వేడి మీద ఏమాత్రం లేట్ చేయకుండా డ్రాగన్ 2 వదులుతారట. ఎస్ఎస్ఎంబి 29 నుండీ పృథ్వీరాజ్ ఫస్ట్ లుక్ రిలీజ్! డ్రాగన్ 2 తర్వాతే దేవర 2.. ఐతే దేవర 2 ని డ్రాగన్ 2 తర్వాతే చేసేలా తారక్ ప్లానింగ్ ఉందట. ఈలోగా కొరటాల శివ సినిమాకు సంబందించిన అన్ని పనులను పూర్తి చేసేలా చూస్తున్నారట. దేవర 2 తో ఎలాగైనా ఈసారి ఫ్యాన్స్ అంచనాలకు తగినట్టుగా చేయాలని కొరటాల శివ ఫోకస్ చేస్తున్నారట. డ్రాగన్ 2 వచ్చిన తర్వాత వెంటనే దేవర 2 కూడా సెట్స్ మీదకు తీసుకెళ్లి అది కూడా త్వరగా పూర్తి చేసి రిలీజ్ చేయాలని అనుకుంటున్నారట.

దేవర 2, డ్రాగన్ 2 ఈ రెండు సినిమాలు కూడా ఎన్టీఆర్ ఫ్యాన్స్ కి ఒక స్పెషల్ ట్రీట్ అందిస్తాయని అంటున్నారు. మరి ఈ ప్లానింగ్ లో ఏది ఎప్పుడు ఎలాంటి టర్న్ తీసుకుంటుందో చూడాలి. ప్రశాంత్ నీల్ డ్రాగన్ మాత్రం సలార్ 1 ని మించి ఉండేలా చూస్తున్నారట. ఎన్టీఆర్ కి ఉన్న మాస్ ఛరిష్మాని పర్ఫెక్ట్ గా వాడుకునేలా డైరెక్టర్ ప్లానింగ్ ఉందట. ఈ సినిమాతో కచ్చితంగా బాక్సాఫీస్ లు షేక్ అవుతాయని ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు.

# 8 ఏళ్ల నుంచి హిట్టు లేదు.. రష్మిక సినిమా అయినా గట్టెక్కిస్తుందా?



ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే అందం, అభినయం మాత్రమే సరిపోవు, కొంచెం అదృష్టం కూడా కావాలి. ఈ మాట బహుశా నటి అను ఇమ్మాన్యుయేల్‌కు సరిగ్గా సరిపోతుందేమో. చూడగానే ఆకట్టుకునే రూపం, నటనకు అవకాశం ఉన్న పాత్రలు దొరికినా.. ఆమె కెరీర్ ఎందుకో గాడిలో పడలేకపోతోంది. 2016 లో న్యాచురల్ స్టార్ నాని సరసన 'మజ్ను' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది ఈ మలయాళీ బ్యూటీ. ఆ సినిమాలో కిరణ్మయి పాత్రలో చక్కగా నటించి, మొదటి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది. ఈమెకు ఇండస్ట్రీలో మంచి భవిష్యత్తు ఉంటుందని అందరూ అనుకున్నారు. ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజన్ లో పెట్టిన ఎన్టీఆర్..? కానీ, 'మజ్ను' తర్వాత ఆమె వేసిన అడుగులు సరైన ఫలితాన్ని ఇవ్వలేదు. 'కిట్టు ఉన్నాడు జాగ్రత్త', 'ఆక్సిజన్' వంటి సినిమాలు నిరాశపరిచాయి. ఆ తర్వాత ఏకంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తో 'అజ్ఞాతవాసి', స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్‌తో 'నా పేరు సూర్య' లాంటి భారీ అవకాశాలు వచ్చాయి. దురదృష్టవశాత్తూ, ఆ రెండు భారీ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద దారుణంగా ఫ్లాప్ అయ్యాయి. ఆ దెబ్బకు ఆమె కెరీర్ ఒక్కసారిగా వెనకపడింది. ఆ తర్వాత 'శైలజారెడ్డి అల్లుడు' ఫరవాలేదనిపించినా, 'మహా సముద్రం', 'రావణాసుర' వంటి సినిమాలు కూడా ఆమెకు ఏమాత్రం కలిసిరాలేదు. దీంతో ఆమెకు మెయిన్ హీరోయిన్‌గా అవకాశాలు పూర్తిగా తగ్గిపోయాయి. అప్పుడే క్లైమాక్స్ షూట్ ఏంటి జక్కన్న..? ఇలాంటి క్లిష్ట సమయంలో, ఆమె ఇప్పుడు 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో రష్మిక మందన్న టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో, అను ఇమ్మాన్యుయేల్ కీలక పాత్రలో నటించింది. అయితే, ఇది మెయిన్ లీడ్ కాదు, సినిమాలో రెండో ముఖ్యమైన మహిళా పాత్ర అని స్పష్టంగా తెలుస్తోంది. కెరీర్ ఆరంభంలో అగ్ర హీరోల సరసన నటించినా దక్కని విజయం, ఇప్పుడు ఇలా సెకండ్ లీడ్‌గా చేస్తున్న పాత్రతో అయినా వస్తుందో లేదో చూడాలి. ఒక్కోసారి మెయిన్ లీడ్ కంటే.. ఇలాంటి కీలక పాత్రలే నటీనటులకు ఎక్కువ పేరు తెచ్చిపెడతాయి. మరి, 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా అను ఇమ్మాన్యుయేల్ కెరీర్‌కు ఆశించిన 'సక్సెస్' ఇస్తుందో లేదో తెలియాలంటే మరికొన్ని గంటలు ఆగాల్సిందే.





# మూడు ఐటెం సాంగ్స్.. మార్కెటింగ్ కోసమా? ఫ్లో దెబ్బతీయడానికా?




ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో తెరకెక్కిన థామ సినిమా రీసెంట్ గా ప్రేక్షకుల ముందుకొచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లను అందుకుంటోంది. థామాకు మంచి వసూళ్లు దక్కుతున్నప్పటికీ ఆడియన్స్ ఈ సినిమాలోని ఓ విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. థామాలో ఏకంగా మూడు ఐటెం సాంగ్స్ ఉండటంతో ఈ విషయంలో ఒక్కొక్కరు ఒక్కోలా రియాక్ట్ అవుతున్నారు. థామాలో మూడు ఐటెం సాంగ్స్ ఈ సాంగ్స్ మూవీనీ నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లేలా కథకు బూస్టప్ ను ఇచ్చాయా లేదా సినిమాలోని అసలు విషయాన్ని పక్కదోవ పట్టించాయా అనే దిశగా ఇప్పుడు డిస్కషన్స్ జరుగుతున్నాయి. అయితే థామాలో మూడు సాంగ్స్ ను పెట్టిన తన నిర్ణయాన్ని సమర్థించుకుంటూ డైరెక్టర్ ఆదిత్య సర్పోత్దార్, ఆ సాంగ్స్ ను కథను ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగపడే మార్కెటింగ్ ఆస్తులుగా పరిగణించారు. ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజన్ లో పెట్టిన ఎన్టీఆర్..? ఫ్లో ను దెబ్బ తీసేలా పాటలు కానీ ఈ విషయంలో ఎవరూ డైరెక్టర్ తో ఏకీభవించడం లేదు. ఈ పాటల వల్ల సినిమాలోని హార్రర్ కామెడీ రిథమ్ మిస్ అవడంతో పాటూ ఎక్కువగా మ్యూజిక్ వైపే ఫోకస్ వెళ్లిందని ఆడియన్స్ భావిస్తున్నారు. ముంజ్య, స్త్రీ సినిమాల్లో మ్యూజిక్ కూడా కథతో కలిసిపోతుంది కానీ థామాలో సాంగ్స్ అలా కాదని, ఈ పాటలు సినిమా ఫ్లో ను దెబ్బతీశాయని, డైరెక్టర్ తీయాలనుకున్న సూపర్ నేచురల్ కథను ఈ మ్యూజిక్ బలహీనపరిచిందని ఆడియన్స్ అంటున్నారు. థామా మూవీలో బలమైన క్యాస్టింగ్ తో పాటూ మడోక్ హార్రర్ కామెడీ యూనివర్స్ లాంటి వాటితో సంబంధాలున్నప్పటికీ ఈ సినిమా వాటి ముందు వచ్చిన సినిమాల్లాగా ఎలాంటి సంచలనాలు సృష్టించలేకపోయింది. సినిమా మార్కెటింగ్ కోసం సాంగ్స్ ను ఉపయోగించాలనుకోవడంపై డైరెక్టర్ కు ఓ స్పష్టమైన అభిప్రాయమున్నప్పటికీ ఆ సాంగ్స్ మరీ మోతాదుని మించి ఉన్నాయన థామా నిరూపించింది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com